ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

**శుక్రవారము, జూలై 9, 2010**

**13 వ శా. స. V సమావేశము, వాల్యూం -- VI నంబరు -- 3**

**శక సంవత్సరము – 1932, ఆషాఢం – 18**

**FRISDAY, THE 9th JULY, 2010**

13 L.A. V SESSION, VOL—VI No. - 3

***18 - Ashadh, 1932 - S.E.***

#

*శాసనసభ సచివాలయము*

*పబ్లిక్ గార్డెన్స్*

హైదరాబాదు – **500 004.**


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీ పి. రవీందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎస్.టి.పి. శ్రీనివాసన్ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎల్. తిరుమలరావు |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**

**(5వ సమావేశము : మూడవ రోజు)**

**శుక్రవారము, జూలై 9, 2010**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి నిరాకరణ గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. సభా సమక్షంలో ఉంచిన పత్రము

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

5. ప్రభుత్వ బిల్లు

2010, ఆంధ్రప్రదేశ్ అపరాధుల సామాజిక సేవా బిల్లు (ప్రవేశపెట్టబడినది)

6. ప్రకటన

12.7.2010న సాయంకాలపు సమావేశంలో తీసుకోబోయే బిల్లుల గురించి

7. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

8. సంతాప ప్రతిపాదనలు

9. లఘుచర్చ (కొనసాగింపు)

రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బ తీసే విధంగా ఇతర రాష్ట్రాలలో కృష్ణా, గోదావరి నదులపై జరుగుతున్న అక్రమ నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణపై లఘుచర్చ

10. ప్రకటన

8.7.2010న జీరో అవర్‌లో సభాపతిపై శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు చేసిన వ్యాఖ్యలను రికార్డునుండి తొలగించడం గురించి

&&&&&&&&

***ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY***
***DATED FRIDAY, THE 9TH JULY, 2010***

(The House met at 9.00 A.M of the Clock of the House)
(The Hon'ble Deputy Speaker was in the Chair.)

## సభాకార్యక్రమము

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

MR. DEPUTY SPEAKER: The Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others regarding the need to release funds for reimbursement of fees for students, payment of pensions and other welfare schemes is disallowed.

The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the hardships of people due to rise in prices of essential commodities, petrol, diesel and increased tax burden is disallowed.

The Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding problems being faced by SCs, STs, BCs, Minorities, Women, Disabled Persons and Artisans due to non-release of funds for welfare schemes is disallowed.

All the three adjournment motions are disallowed. We now move to Question-Hour. Q. No. 21(2503).

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### రాజంపేటలో ఉద్యానవన కళాశాల

ప్రశ్న నెం.21 (2503)

శ్రీ ఎ. అమర్‌నాథ్ రెడ్డి (రాజంపేట) – గౌరవనీయులైన వ్యవసాయం, ఉద్యానవన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాజంపేట డివిజనులో ఉన్న రాజంపేట, కోడూరు ప్రాంతాలలో అనేక పండ్లతోటలు ఉన్న విషయం వాస్తవమేనా; అయితే, వాటి విస్తీర్ణం ఎంత;

ఆ) కోల్డ్ స్టోరేజిని ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి;

ఇ) రాజంపేటలో ఒక ఉద్యానవన కళాశాలను స్థాపించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

**వ్యవసాయం, ఉద్యానవన శాఖ మంత్రి (శ్రీ ఎస్. రఘువీరా రెడ్డి ) : అధ్యక్షా,**

అ) అవునండీ, మామిడి, అరటి, బొప్పాయి వంటి భారీ పండ్లతోటల పంటల మొత్తం విస్తీర్ణం 45,3922 ఎకరాలు.

ఆ) రాష్ట్ర ఉద్యానవన మిషన్ క్రింద కోల్డ్ స్టోరేజిని నెలకొల్పడం కోసం రూ. 1.20 కోట్లకు మించకుండా అంచనా వ్యయంలో 40 శాతం మేరకు వీటిలో ఏది తక్కువ అయితే ఆ మొత్తాన్ని సహాయంగా సమకూర్చడమవుతున్నది. రాజంపేటతో పాటు రాష్ట్రంలోని సామర్థ్యం గల ప్రాంతాలలో కోల్డ్‌స్టోరేజిలను ఏర్పాటు చేయడానికి విస్తృత ప్రచారాన్ని ఇవ్వడమవుతున్నది.

ఇ) రాజంపేట నుండి 35 కిలో మీటర్ల దూరంలో ఉన్న కోడూరులో ఇప్పటికే ఉద్యానవన కళాశాల పనిచేస్తున్నది.

శ్రీ ఎ. అమర్‌నాథ్ రెడ్డిః అధ్యక్షా, రాజంపేట నియోజక వర్గంలో వ్యవసాయపరంగా అక్కడ అరటి బొప్పాయి, మామిడి, చినీ తోటలు పెంచడం జరుగుతున్నది. ఆ ప్రాంతంలో హార్టీకల్చర్ అభివృద్ధి అయ్యేందుకు అక్కడ ఒక హార్టీకల్చర్ తరపున రీసెర్చ్ స్టేషన్ అయితేనేమి, ఒక హార్టీకల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ గానీ అక్కడ స్థాపిస్తే హార్టీకల్చర్ ఇంకా అభివృద్ధి కావడానికి అవకాశం ఉంది. రాజం పేటకు 35 కిలో మీటర్ల దూరంలో ఉన్న కోడూరులో హార్టీకల్చర్ కాలేజీ పెట్టడం జరిగిందని మంత్రి గారు చెప్పారు. ముఖ్యంగా రాజం పేట చివరి ప్రాంతం నుంచి చూస్తే కోడూరు 30 కిలో మీటర్ల దూరంలోనే ఉంది. దాదాపు రాజంపేట నియోజక వర్గంలోని వీరం పల్లి, సుండి పల్లి మండలాలకు 100 కిలో మీటర్ల దూరం అవుతుంది. ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఒక హార్టీకల్చర్ రీసెర్చ్ స్టేషన్ గాని, ఒక హార్టీకల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ గానీ అక్కడ స్థాపిస్తే ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఇంకా పండ్ల తోటలను ఎక్కువ పెంచడానికి రైతులను ప్రోత్సహించ వచ్చు. కావున అక్కడ ఒక హార్టీకల్చర్ రిసెర్చ్ స్టేషన్ గాని, ఒక హార్టీకల్చర్ పాలిటెక్నిక్ కాలేజీని పెట్టాలని కోరుతున్నాను. వారు అక్కడ పండించిన ఆ పండ్లను నిలువ చేసుకునేందుకు ఒక కోల్డ్ స్టోరేజి కూడా స్థాపించాలని నేను మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నల్లమిల్లి శేషారెడ్డి(అనపర్తి)ః అధ్యక్షా, ఈస్ట్ గోదావరి జిల్లాలో మెట్ట ప్రాంతంలో కర్రపెండ్లం సాగు అని అంటాము, ఆ దుంప ప్రధానమైన పంట.

MR. DEPUTY SPEAKER: This question relates to Rajampet area. If you want you can ask for supplementary.

శ్రీ నల్లమిల్లి శేషారెడ్డిః అధ్యక్షా, ఇది అగ్రికల్చర్‌కు, హార్టీకల్చర్‌కు రెండింటికి సంబంధించిన ఇష్యూ. కాబట్టి మంత్రి గారిని అడుగుతున్నాను, ఈ కర్రపెండ్లం సాగు అనే దానిని ఎవరూ పట్టించుకోవడం లేదు. అగ్రికల్చర్ డిపార్టుమెంట్ వారిని అడుగుతుంటే హార్టీకల్చర్ డిపార్టుమెంట్‌కు సంబంధించినదని అంటున్నారు. హార్టీకల్చర్ డిపార్టుమెంట్ వారిని అడుగుతుంటే అగ్రికల్చర్ డిపార్టుమెంట్‌కు సంబంధించినదని అంటున్నారు. ఈ ప్రాంతంలో ఈ పంట వేయడం వల్ల రైతులకు చాలా ఆదాయం వస్తుంది. కాని, దానికి విత్తనం విషయంలో గాని, నీటి విషయంలో గాని సరైన సదుపాయం లేక చాలా మంది రైతులు అక్కడ సాగునీరు లేక నష్టపోతున్నారు. కాబట్టి నేను మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను, కర్రపెండ్లం పంటకు సరైనటువంటి వసతులు కల్పించి, రీసెర్చ్ స్టేషన్ కూడా స్థాపిస్తే తప్పనిసరిగా ఆ ప్రాంత ప్రజలకు అది ఉపయోగపడుతుందని నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి(వనపర్తి)ః అధ్యక్షా, హార్టీకల్చర్ కాలేజిలకు సంబంధించి మా నియోజక వర్గంలో కూడా ఒక institution వచ్చింది. ప్రయివేట్ భవనాలలో నడుస్తున్నాయి. అయితే ఈ భవనాల నిర్మాణానికి కావల్సిన డబ్బు కేటాయింపులో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? నిర్మాణాలు ఎప్పటికి పూర్తి చేస్తారు? టైమ్‌ఫ్రేమ్ ఏమైనా ఉందా? అక్కడ వసతులు లేని కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమా? ఈ భవన నిర్మాణానికి డబ్బు కొరత ఉందని ఇప్పటికే ఆ institute run చేసే వాళ్లు మాకు ఉత్తరాలు కూడా వ్రాశారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? ప్రభుత్వం దృష్టికి వచ్చి ఉంటే ఈ

సంవత్సరం బడ్జెట్‌లో దాన్ని మీరు సర్దుబాటు చేసి, ఎప్పటి లోపల నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తారు? పెద్దమందడి మండలం, మోజర్ల అనే గ్రామం నేషనల్ హైవే ప్రక్కనే ఉంది. ఆ భవన నిర్మాణానికి సంబంధించి తగు చర్య తీసుకుంటున్నారా? తగు చర్య తీసుకుంటే ఎప్పటిలోగా పూర్తి అవుతుందనేది నా సూటి ప్రశ్న.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్(పొన్నూరు)ః అధ్యక్షా, నేను మంత్రి గారిని కోరేది గుంటూరు జిల్లాలో ముఖ్యంగా కూరగాయలు పండించే ప్రాంతాలు ఉన్నాయి. ఇప్పుడు నా నియోజక వర్గ పరిధిలో నారకోడూరు కావచ్చు, వేజెండ్లా, గుండారం మొదలైనవి గుంటూరుకు 8 కిలోమీటర్ల దూరంలో ఉండి కూరగాయలు పండించిన రైతులకు సరైన వసతులు, సౌకర్యాలు లేక రోడ్ల మీదే అమ్మకాలు కొనసాగిస్తున్నారు. వాటిని నిల్వ చేసుకునే సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. నేను మంత్రి గారిని కోరేదేమిటంటే రాష్ట్రంలో మీరు ఇటువంటి కూరగాయలు కానివ్వండీ లేదా పండ్లకు సంబంధించినవి కానివ్వండీ ఏవైనా ప్రాంతాలు గుర్తించారా? మీరు కోల్డ్‌స్టోరేజిలు ఏర్పాటు చేయుటం కావచ్చు లేదా మార్కెటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయుటం కావచ్చు అలాగే నేను మంత్రి గారిని కోరేదేమిటంటే మనం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీస్ ఎట్లా అయితే ఏర్పాటు చేస్తున్నామో ఈ కూరగాయల పంటలను రైతులు తెచ్చి అమ్ముకునే విధంగా ముఖ్యంగా ఎక్కడైతే ఈ పంటలు పండిస్తున్నారో అక్కడ ఈ కూరగాయలకు కాని, హార్టీకల్చర్‌కు కాని ప్రత్యేకమైన మార్కెట్లు ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వం ఏమైనా చేస్తుందా? చేస్తే, నేను మంత్రి గారిని కోరేదేమిటంటే గుంటూరుకు దగ్గరగా ఉన్న మా నారాకోడూరు ప్రాంతం ఉంది ఆ ప్రాంతంలో మీరు మార్కెట్ ఏర్పాటు చేస్తే ప్రభుత్వ స్థలాలు కూడా అందుబాటులో ఉన్నాయి. కాబట్టి రైతులకు మేలైన సౌకర్యాలు అందించే అవకాశం ఉంటుంది. కాబట్టి, ప్రభుత్వం దీనిని పరిశీలించాలని నేను విజ్ఞప్తి చేస్తుకుంటున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి(మిర్యాలగూడ)ః అధ్యక్షా, మా నల్గొండ జిల్లాలో 3 లక్షల ఎకరాలలో బత్తాయి తోటలు ఉన్నాయి. బత్తాయి తోటల రైతులు కూడా బాగా నష్టపోతున్నారు. వారికి మార్కెట్ సౌకర్యం లేదు. కోల్డ్ స్టోరేజి సౌకర్యం లేదు. మా మిర్యాల గూడ దగ్గరలో 200 ఎకరాల ప్రభుత్వ స్థలం సీడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉంది. ఆ 200 ఎకరాల నిర్వహణ కొరకు అవుట్‌సోర్సింగ్ ద్వారా ఒక ఎంప్లాయ్‌ని పెట్టారు.

ఉ.9.10

ఎవరూ పని చేయడం లేదు. వృధాగా వుంది ఆ విలువైన భూమి. అటువంటి స్థలంలో గోదాములు ఏర్పాటు చేసి, రైతులు ధాన్యం గాని, కూరగాయలు గాని, బత్తాయిలు వంటివి గాని స్టోర్ చేసుకోడానికి కావల సిన ఏర్పాటు చేస్తే రైతులకు ఉపయోగకరంగా వుంటుంది. ఆ విషయం మంత్రి గారికి ఇంతకు ముందే చెప్పాము. దానిని కూడా పరిశీలించి అక్కడ గోదాములు కట్టడానికి ముందుకు వస్తారా చెప్పాలి.

MR. DEPUTY SPEAKER : You are diverting too much.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్(పిఠాపురం) : డైవర్టింగ్ అనకండి అధ్యక్షా. ఎందుకంటే ఈ ప్రశ్న నేను నాలుగైదు సార్లు వేశాను. ధన్యవాదాలు. మా జిల్లాలో కూడా సోదరులు శేషారెడ్డి గారు చెప్పినట్లు కర్రపెండలం ఉత్పత్తిదారులకు చాలా ఇబ్బందులున్నాయి. అలాగే అరటి, జామ, కూరగాయలు, ఇతర ఉద్యానవన పంటలు

కూడా చాలా ఎక్కువగా మా జిల్లాలో పండుతూ వుంటాయి. నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతు న్నాను, ఈ పంటలకు మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడం ఒకటి, స్టోరేజి సమస్య ఒకటి, మరొక పెద్ద సమస్య కోతుల బెడద. ఈ కోతులు పంటలను నాశనం చేయడం ద్వారా రైతులు చాలా నష్టపోతున్నారు. దీనికి తగు చర్యలు తీసుకోమంటే ఏ డిపార్టుమెంటు వారూ మాకు సంబంధం లేదనే పరిస్థితి. ఈ కోతుల వల్ల అరటి, జామ, కర్ర పెండలం పెంపకందారులు చాలా ఇబ్బందులు పడుతున్నందున వారిని ఆదుకోవడానికి మంత్రి గారు తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు (మైలవరం): అధ్యక్షా, స్టేట్ హార్టీకల్చర్ మిషన్ కింద ఏఏ ప్రాధాన్యత లిచ్చి కోల్డ్ స్టోరేజ్ ఏరియాస్ గుర్తించారు? కృష్ణా జిల్లాలో రూ.14 కోట్లు ఖర్చు పెట్టి రీసెర్చి సెంటర్ పెట్టారు. ఈ సంవత్సరం ఎక్స్‌పోర్టేషనులో గాని ఒక్క రూపాయి కూడా రైతుకి లాభం కలగలేదు. దాని మీద ఏం చర్యలు తీసుకుంటున్నారు? ముఖ్యమంత్రి గారు కూడా దయచేసి గమనించాలి. ఈ అగ్రికల్చర్, హార్టీకల్చర్, మార్కె టింగ్ డిపార్టుమెంట్సు మధ్య కోఆర్డినేషన్ లేకపోవడం వల్ల ప్రతి 10–12 మండలాలకు ఒక హార్టీకల్చర్ ఆఫీసర్ ఉంటున్నారు. చాలా పంటలు మామిడి గాని, బత్తాయి గాని, కూరగాయలు గాని వీటి మార్కెటింగ్, గిట్టుబాటు ధర విషయంలో ఫెయిల్ అవుతున్నాం అలాగే విత్తనాలు, కోఆపరేషన్ విషయంలో రైతుకు న్యాయం జరగడం లేదు. ఈ 3 డిపార్టుమెంట్సుకు సమన్వయం లేదు. కనీసం ఆ ఆలోచన లేదు. కాబట్టి ముఖ్యమంత్రి గారు దీని మీద దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, మెయిన్, అమరనాథరెడ్డి గారు వాళ్ల ఏరియాలో కోడూరు – రాజంపేట ప్రాంతం పండ్ల తోటలకు చాలా ప్రసిద్ధి అన్నారు. అది వాస్తవం అధ్యక్షా. ఇప్పటికే చెప్పాను, కోడూరు వద్ద ఒక రీసెర్చి స్టేషను ఉంది అనంతరాజు పేటలో. హార్టీకల్చర్ కాలేజీ కూడా ఉంది. వీళ్ల నియోజకవర్గంలో వెటర్నరీకి సంబంధించిన భూమి ఉంది. అక్కడేదైనా యాక్టివిటీ చేపడితే బాగుంటుందని అంటున్నారు. హార్టీక ల్చర్ డిపార్టుమెంటు, ఆర్‌కెవిపై యూనివర్సిటీ వాళ్లతో కలిసి ఒక మంచి నర్సరీకి సంబంధించిన యాక్టివిటీ టేకప్ చేయడానికి పాసిబిలిటీ ఉంటే తప్పకుండా పరిశీలిస్తాము అధ్యక్షా.

కోల్డ్ స్టోరేజి గురించి అడిగేరు. ప్రభుత్వం తరపున కోల్డ్ స్టోరేజి పెట్టే అవకాశం ఉండదు. ఇప్పటికే కడ పలో 2 కోల్డు స్టోరేజెస్ శాంక్షను చేసి ఉన్నాం. ఒకటి పూర్తి అయింది ఇంకొకటి నిర్మాణంలో ఉంది. చెరో 5 వేల మెట్రిక్ టన్నులతో, ఆసక్తి ఉన్న వాళ్లు వస్తే రూ.1 కోటి 20 లక్షలు లేక 40 శాతం whichever is less సబ్సిడీ కూడా ఇవ్వడం జరుగుతుంది. ఆ ఫెసిలిటీని ఎవైల్ చేసుకోమని అమరనాథరెడ్డి గారిని కోరుతున్నాను.

తర్వాత, శేషారెడ్డి గారు, వంగా గీత గారు కర్ర పెండలం గురించి చెప్పేరు. అది హార్టీకల్చర్ క్రాప్. లాస్ట్ టైం పంట నష్టపోయినపుడు వారికి నష్ట పరిహారం కూడా ప్రభుత్వం ద్వారా ఇచ్చిన విషయం వారికి మనవి చేస్తున్నాను. ఇంకా ఏమైనా సూచనలు చేస్తే మా అధికారులతో సంప్రదించి కర్ర పెండలం అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటాం.

చంద్రశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ మోచర్లలో హార్టీకల్చర్ కళాశాల 3 సంవత్సరాల క్రితం ప్రారంభించినా ఇంకా భవనాల నిర్మాణం పూర్తి కాలేదని అన్నారు. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు హార్టీ కల్చర్ యూనివర్సిటీ తీసుకురావడం, 4 కొత్త హార్టీ కల్చర్ కళాశాలలను తీసుకురావడం జరి

గిందని వారికి గుర్తు చేస్తున్నాను. భారతదేశంలో హిమాచల్ ప్రదేశ్ తర్వాత హార్టీకల్చర్ యూనివర్సిటీ మన రాష్ట్రంలోనే ఉంది. ఆ భవనాలు ఈ డిసెంబరు నెలకల్లా పూర్తి చేయడానికి కావలసిన నిధులను రిలీజ్ చేస్తు న్నాము.

నరేందర్ గారు వెజిట బుల్స్ పండుతున్న ప్రాంతాలలో కోల్డ్ స్టోరేజిలు గాని, మార్కెటింగ్ సదుపా యాలు గాని లేవని అన్నారు. తప్పకుండా అన్ని డిపార్టుమెంట్సుతో చర్చించి, మార్కెటింగ్, రైతు బజార్లను సమన్వయం చేసి మరింత స్ట్రెంగ్దెన్ చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అలాగే కోతుల బెడద గురించి వంగా గీత గారు చెప్పారు. It is a serious concern. I know that. కోతులు గాని, ఎలుగుబంట్లు గాని, అడవి పందులు గాని ఎక్కడైతే అటవీ ప్రాంతం ఉంటుందో అక్కడ వీటి ప్రాబ్లెం వుంది. ఫారెస్టు మినిస్టరు గారితో మాట్లాడి వీలైనంత వరకూ రైతులకు నష్టం తగ్గించడానికి ఏ అవకా శాలు ఉన్నాయో పరిశీలిస్తాము. గతంలో కూడా పెద్దలు విజయరామరాజు గారు ఉన్నపుడు we had a meeting. ఏ విధంగా చేయగలుగుతామో అనేది మరొకసారి చూస్తాము. వాటిని ఏం చెయ్యలేము గాని, how to protect the crops అనేది తప్పకుండా చూస్తాము.

ఉమామహేశ్వర రావు గారు మాట్లాడుతూ డిపార్టుమెంట్సు మధ్య సమన్వయం లేదన్నారు. వారి సూచనను తీసుకుని మరింత సమన్వయంతో డిపార్టుమెంట్సు పని చేసే విధంగా చర్యలు తీసుకుంటాము.

రంగారెడ్డి గారు మొన్న ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారు. 200 ఎకరాల భూమి నిరుపయోగంగా ఉందని, సీడ్ కార్పొరేషన్ వారి గోడౌన్‌ను కట్టాలంటే రిటెన్‌గా రిప్రజెంటేషన్ ఇవ్వమని చెప్పాను. ఇస్తే మా అధికారులతో మాట్లాడి ఏ విధంగా బెస్ట్ యుటిలైజేషన్ చేయవచ్చో పరిశీలిస్తాము.

ప్రశ్న నెం.22(2316)

MR. DEPUTY SPEAKER: Qn.No.22(2316) is postponed at the request of the Member.

## భూసేకరణ కొరకు నష్టపరిహారం

ప్రశ్న నెం. 23 (412 )

శ్రీ బండారు సత్యానందరావు (కొత్తపేట)– గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. తూర్పు గోదావరి జిల్లాలో ఇందిరమ్మ గృహాల కోసం సేకరించిన భూమికి నష్ట పరిహారాన్ని రైతులకు ఇవ్వలేదన్న విషయం వాస్తవమేనా;

ఆ. అయితే, తూర్పు గోదావరి జిల్లాలో సేకరించిన భూమి విస్తీర్ణం ఎంత; వాటి వివరాలేమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్) :**

అ. లేదండీ. (నష్ట పరిహారం చెల్లించిన తర్వాత మాత్రమే ప్రభుత్వం భూములను స్వాధీనపరచు కుంది.)

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బండారు సత్యానందరావు: అధ్యక్షా, ఎన్నికల ముందు ఇళ్ల స్థలాల పంపిణీ కొరకు భూసేకరణ ప్రతిపాదనలు హెచ్చుగా జరిగేయి. చాలా మంది ఆశతో ఆ ఇళ్ల స్థలాల పంపిణీ కొరకు ఎదురు చూస్తున్నారు. నష్ట పరిహారం రైతులకు ఇవ్వలేదన్నది వాస్తవమేనా అని అడిగితే మంత్రి గారు లేదండీ అన్నారు. కాని ఇందిరమ్మ లో 1,2,3 ఫేజులలో డి అండ్ డి పబ్లిష్ చేసి, అవార్డు పాస్ చేసి నిధులు విడుదల కాక, రైతుల నుంచి బిడ్డింగ్ తీసుకుని ప్రతిపాదనలు పెండింగులో ఉన్న మాట వాస్తవమా కాదా?

రెండవది, జిల్లాలలో ఇళ్లస్థలాల లబ్ధిదారుల జాబితాలు సిద్ధం చేసి, వివిధ దశలలో భూసేకరణ ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్న భూముల విస్తీర్ణం మొత్తం ఎంత?

మూడవది, గత సంవత్సర కాలంగా ఈ ఇళ్ల స్థలాల పంపిణీకి నిధులు విడుదల కాలేదన్న విషయం వాస్తవమేనా?

నాల్గవది, డెల్టా ఏరియాలో భూములు దొరకని పరిస్థితి. దొరికిన భూములలో భూసేకరణ జరగడం లేదు. దీనికేమైనా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు డెల్టా ఏరియాలో ప్రభుత్వం చేస్తుందా?

మరొక విషయం, పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశాక ఇంకా ఎంతమంది పేదలు పెండింగులో ఉన్నారు? ఆ వివరాలేమైనా ప్రభుత్వం వద్ద ఉన్నాయా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను అధ్యక్షా.

ఉ.9.20

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోసు : అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో ఇందిరమ్మ ఫేజ్ 1, ఫేజ్ 2 మరియు ఫేజ్3 లో 1045.75 ఎకరాలు అక్వైర్ చేయడం జరిగింది. అలాగే 46727 మంది లబ్దిదారులకు పట్టాలు ఇవ్వడం జరిగింది. ఇంకా 83,020 మంది లబ్దిదారులను కవర్ చేయడానికి 2161.72 సెంట్ల భూమిని అక్వైర్ చేయాల్సి ఉంది. ఈ భూ సేకరణ అన్నది వివిధ దశలలో ఉంది. జిల్లాలో ఇందిరమ్మ ఫేజ్ 1, ఫేజ్ 2 మరియు ఫేజ్3 లో 5954మందిని కవర్ చేయడానికి 21కేసులు డి.ఎన్. స్టేజ్‌లో ఉన్నాయి., డి.డి. స్టేజ్ లో 69 కేసులు పెండింగ్ ఉన్నాయి, 18856 మంది బెనిఫిషరీలను కవర్ చేయడానికి అని తెలియజేస్తున్నాను. పి.వి. స్టేజ్‌లో 26 కేసులు ఉన్నాయి. దీని ద్వారా 12025 మంది లబ్దిదారులు కవర్ అవుతారు. అదేవిధంగా అవార్డ్ స్టేజీలో12603 మంది లబ్దిదారులను కవర్ చేయడానికి 62 కేసులు ఉన్నాయి. 167 కేసులు కోర్టులో ఇప్పుడు పెండింగ్ ఉన్నాయి. గత సంవత్సర కాలంగా నిధులు విడుదల చేయడం లేదని వారు చెప్పారు. అది అవాస్తవం. తూర్పు గోదావరి జిల్లాలో 2009-10 సంవత్సరంలో రూ.25.61 కోట్లు రిలీజ్ చేశాము. ఈ సంవత్సరం మూడు కోట్ల రూపాయలను రిలీజ్ చేశాము. ల్యాండ్ అక్విజేషన్ అన్నది వివిధ దశల్లో ఉంటుంది. రైతులకు డబ్బు చెల్లించకుండా ఏ ఒక్క ఎకరం కూడా పొసెషన్‌లో మాత్రం తీసుకోలేదు.

శ్రీ ఉజ్జిని యాదగిరి రావు(మునుగోడు) : అధ్యక్షా, మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలంలో ఇందిరమ్మ ఇళ్లు స్టేజ్ 3లో దాదాపు 262 మంది లబ్దిదారులకు ప్రభుత్వ స్థలాలు గుర్తించి ఇచ్చారు. అది ప్రభుత్వ స్థలం. కాబట్టి, దాంట్లో నల్ల రాళ్లు మా ప్రాంతంలో 'ఈనె' అంటారు. అవి ఉండడం వల్ల లబ్దిదారులకు ఆ స్థలాలు చూపించలేదు. లెవలింగ్ ఆఫ్ సైట్ కొరకు......

MR.DEPUTY SPEAKER : Yadagiri Rao garu Please look at the question. The question pertains to East Godawari District.

శ్రీ ఉజ్జిని యాదగిరి రావు : అధ్యక్షా, నేను మంత్రి గార్ని ప్రధానంగా కోరేది ఏమంటే, మా నియోజకవర్గంలోని నాంపెల్లి మండలంలోని రెండు గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు గుర్తించి చేశారు. ఇందిరమ్మ లబ్దిదారులకు స్థలాలు అప్పగించలేదు. కాబట్టి, వీటి విషయంలో మంత్రి గారు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఘంటా శ్రీనివాసరావు(అనకాపల్లి) : అధ్యక్షా, ప్రతిసారి ఎక్కడైతే భూసేకరణ చేస్తారో అక్కడ ఆ భూములు కోల్పోయిన వారు ఆందోళనలు చేయడం, గొడవలు జరగడం, పోలీసులు కాల్పులు జరపడం వంటి సందర్భాలు మనం చూస్తున్నాం. ప్రభుత్వం భూములు అమ్మేప్పుడు ఆక్షన్ పెట్టి విపరీతమైన రేట్లు వచ్చేట్లు చేసుకొంటోంది. ఉదాహరణకు, మా విశాఖపట్టణంలో 'వుడా' వారు ఎకరం 15 కోట్లకు ఒపెన్ ఆక్షన్ పెట్టి, గ్లోబల్ ఆక్షన్ పెట్టి అమ్ముతున్నారు. అదే రైతుల భూములను ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్‌కి ఇచ్చేప్పుడు, పరిశ్రమలకు ఇచ్చేప్పుడు, ఒక రేటు ఫిక్స్ చేసి ఆ రేటుకే రైతులు ఇవ్వాలని బలవంతం చేసి తీసుకొంటున్నారు. ఒక ఇండస్ట్రియలిస్ట్‌కి ల్యాండ్ ఇచ్చేప్పుడు రైతుల నుండి భూమి తీసుకొనేప్పుడు, అదే అవకాశం రైతులకు ఇచ్చి ఎక్కువ కాంపెన్సేషన్ ఇచ్చే విధంగా చేస్తే బాగుంటుంది. విశాఖపట్టణంలో ఎస్.ఇ.జడ్. కోసం దాదాపు 20 వేల ఎకరాలు అక్వైర్ చేశారు. అలాగే త్వరలో పెట్రో కారిడార్ కోసం చేస్తామంటున్నారు. నిన్నకాక మొన్న రాంబిల్లి నేవల్ బేస్ కోసం ల్యాండ్ అక్వైర్ చేశారు. ప్రతి చోట ఈ విధంగా ల్యాండ్ అక్వైర్ చేస్తున్నారు. కాబట్టి, స్టాండర్డ్ పాలసీ ఒకటి పెట్టాలని నేను కోరుతున్నాను.

శ్రీ నల్లమిల్లి శేషారెడ్డి : అధ్యక్షా, గత ప్రభుత్వంలో, ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో తీసుకొన్న చర్యలు కానీయండి, ఏర్పాటు చేసిన ఇళ్ల స్థలాలు చాలా ప్రశంసనీయమైన విషయం. తూర్పుగోదావరి జిల్లాలోని అనపర్తి నియోజక వర్గంలోని మావురాళ్లపల్లి గ్రామం ఉంది. సుమారు 15 వేల మంది జనాభా ఉన్న గ్రామం అది. దురదృష్టవశాత్తు, గత 20 సంవత్సరాల నుండి ఒక్క సెంటు భూమి, ఒక్క ప్లాటు కొని ఎవరికీ ఇవ్వలేకపోయాము. అయితే, గతంలో మా ఆర్.డి.ఓ. గారి తెలివితేటల వల్ల, డి.ఆర్.కె. రెడ్డి గారు అనే వ్యక్తిని పట్టుకొని 32 ఎకరాలు సేకరించడం జరిగింది. డి.ఎన్. పూర్తి అయింది. 5(a) పూర్తి అయింది. డి.వి. పూర్తి అయింది. పి.వి.పూర్తి అయింది. కానీ అమౌంట్ ఇవ్వలేక అది ఆగిపోయింది. కారణమేమంటే, అక్కడ ఎకరం భూమి ఖరీదు పది లక్షల రూపాయలు ఉంటుంది. మనం ఇచ్చే సొమ్ము తక్కువగా ఉంటుంది. కాబట్టి స్థలం దొరకడం కష్టమౌతోంది. ఈ స్థలం మిస్ అయితే, మళ్లా ఆ ప్రాంతంలో ఏ స్థలం దొరకదు. కాబట్టి, నేను మంత్రి గార్ని ముఖ్యమంత్రి గార్ని కూడా ప్రార్థిస్తున్నాను. ఇది ఇంపార్టెంట్ ఇస్యూ. కాబట్టి, క్లిష్ట పరిస్థితులని మాకు

తెలిసినప్పటికీ కూడా, ప్రత్యేకంగా మాకు స్థలం దొరకదు కాబట్టి, మాకు మూడు కోట్ల రూపాయలు సాంక్షన్ చేసినట్లైతే మా ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథ్‌రెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో ఏ ఒక్క రైతు కూడా డబ్బు చెల్లించుకోకుండా భూసేకరణ జరపలేదని చెప్పారు. మేము అది అడగలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని ఇందిరమ్మ గృహాలకు భూసేకరణ జరగాలి? ఎంత అమౌంట్ ప్రభుత్వం చెల్లించాలి? జిల్లాల వారిగా ఆ సమాచారం చెప్పాలని మంత్రిగార్ని కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోసు : అధ్యక్షా, భూసేకరణ చట్టానికి లోబడే భూసేకరణ జరుపుతారు. దీంట్లో అక్కడ ఎక్కువ ఉంది, ఇక్కడ తక్కువ ఉంది అని పరిగణలోకి తీసుకోరు. ల్యాండ్ అక్విజేషన్ యాక్ట్ ప్రకారం భూసేకరణ జరుగుతూ ఉంటుంది. గౌరవనీయులు శేషారెడ్డి గారు డబ్బు రిలీజ్ చేయాలని చెప్పారు. ఇప్పటికీ వివిధ జిల్లాల్లో రూ.84.93కోట్ల అమౌంట్ ఉంది. ప్రొసీజర్‌లో కొంత డిలే అయితే అయి ఉండవచ్చు. డబ్బు వరకు పూర్తిగా సరిపడినంత లేకపోయినా, ఇప్పటికీ వివిధ జిల్లాల్లో రూ.84.93కోట్లు కలెక్టర్స్ దగ్గర ఉంది. మరలా రూ.15 కోట్లు నిన్ననే రిలేజ్ చేయడం జరిగింది. సభ్యులు జిల్లాల వారీగా అడిగారు. సమాచారం నా దగ్గర ఉంది. ఇక్కడ చదవడం వల్ల డిలే అవుతుంది. వారికి పంపిస్తాను. రాష్ట్రంలో ఇందిరమ్మ ఫేజ్ వన్, టు లో ఇంకా3,31,457 మందికి ఇళ్లస్థలాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ల్యాండ్ అక్వైర్ చేయాల్సి ఉంది. దానికి రూ.227 కోట్లు అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఫేజ్డ్ మ్యానర్‌లో అంటే, కోర్టు కేసులు కానీయండి, డి.ఎన్.స్టేజ్ వంటి వివిధ దశల్లో ఇవి ఉన్నాయి. ఈ ప్రాసెస్ పూర్తైన వెంటనే ఫేజ్డ్ మ్యానర్‌లో రిలీజ్ చేయడం జరుగుతుంది.

## జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్

ప్రశ్న నెం. 24 (2388)

సర్వశ్రీ/శ్రీమతి కె సీతా దయాకర్ రెడ్డి(దేవరకద్ర), ఎ.ఉమామాధవరెడ్డి(భువనగిరి), టి.వనిత (గోపాలపురం), కె.లలిత కుమారి (శృంగవరపుట), హెచ్. హేమలత (సత్యవేడు)– గౌరవనీయులైన ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్‌ను అమలు చేస్తున్న విషయం వాస్తవమేనా ;
ఆ) అయితే, ఆ పథకాన్ని అమలు చేయడం కోసం విధి విధానాలేమిటి ;
ఇ) పథకం ప్రారంభమైనప్పటి నుండి సంవత్సరం వారీగా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు అందులో ఖర్చు చేసిన నిధుల వివరాలు ఏమిటి ;
ఈ) కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఖర్చు పెట్టకపోవడానికి కల కారణాలు ఏమిటి ?

**ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ డి. నాగేందర్):**

అ) అవునండి
ఆ) వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.
ఇ) వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

ఈ) ఆర్థిక సంవత్సరానికి నిధులను ఆలస్యంగా విడుదల చేయడం అనేక ప్రాంతాలలోని గ్రామీణ ఆరోగ్యం, పారిశుధ్యం కమిటీలు, కొన్ని ఆసుపత్రి అభివృద్ధి సంఘాల ద్వారా నిధుల అసంతృప్తి వినియోగం కారణాలుగా వున్నాయి.

**ప్రశ్న నెం. 2388 లోని బి-ఖండానికి సమాధానం**

జాతీయ గ్రామీణ ఆరోగ్య, మిషన్ (ఎన్ఆర్‌హెచ్ఎం) అమలు కోసం ఈ క్రింది విధివిధానాలను పాటించడమవుతున్నది.

- గౌరవ ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన 6.12.2005 తేదీగల ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ (డి1) శాఖ జి.ఓ.ఆర్‌టి.నెం. 1293 ద్వారా రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ఆరోగ్య మిషన్‌ను ఏర్పాటు చేయడమయింది.

- జిల్లా స్థాయిలో 6.12.2005 తేదీగల ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ (డి1) శాఖ జి.ఓ.ఆర్‌టి.నెం. 1293 ద్వారా జిల్లా ఆరోగ్య మిషన్లను ఏర్పాటు చేయడమయింది. జిల్లా పరిషత్తు ఛైర్మన్ అధ్యక్షత వహిస్తారు.

- గౌరవ జిల్లా పరిషత్తు ఛైర్మన్ / గౌరవ శాసన సభ సభ్యులు / మండల ప్రజా పరిషత్తు ప్రెసిడెంట్లు అధ్యక్షతన అన్ని ఆసుపత్రులలో అంటే జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటి ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆసుపత్ర అభివృద్ధి సొసైటీలు - హెచ్‌డిఎస్ (రోగి కళ్యాణ సమితీలు)లను ఏర్పాటు చేయడమయింది.

- ఉప కేంద్రం, గ్రామ పంచాయతీ స్థాయిలలో సంబంధిత సర్పంచ్ అధ్యక్షతన ఉప కేంద్రం కమిటీలు, గ్రామీణ ఆరోగ్య, పారిశుధ్ధ్య కమిటీలను ఏర్పాటు చేయడమయింది.

- రాష్ట్ర స్థాయిలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనరును జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్‌కు మిషన్ డైరెక్టరు నియామకం చేయడమయింది. పరిపాలక మద్ధతు కోసం ఒక రాష్ట్ర ప్రాజెక్టు మేనేజ్‌మెంటు యూనిటును (ఎస్‌పిఎంయు) ఏర్పాటు చేయడమయింది.

- జిల్లా స్థాయిలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాలయాలకు పరిపాలక మద్ధతు కోసం డిపిఎంయు లను (జిల్లా ప్రాజెక్టు మేనేజ్‌మెంటు యూనిట్లు) ఏర్పాటు చేయడమయింది.

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆమోదించిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్ర స్థాయి సొసైటీ నుండి జిల్లా స్థాయి సొసైటీకి నిధులను విడుదల చేయడమయింది. ఆమోదించిన ప్రణాళిక ప్రకారం జిల్లా స్థాయి నుండి సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు మొదలగు వాటికి నిధులను విడుదల చేయడమయింది.

దానం నాగేందర్,
ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి.

ప్రశ్న నెం. 2388 లోని సి-ఖండానికి సమాధానం

ఎన్ఆర్‌హెచ్‌ఎం క్రింద 2005-06 నుండి 2009-10 వరకు కేంద్రప్రభుత్వ విడుదలలు, వ్యయం వివరాలు

| వరుస సంఖ్య | కార్యక్రమం | 2005-06 | | 2006-07 ఓబి కలుపుకొని | | 2007-08 ఓబి కలుపుకొని | | 2008-09 ఓబి కలుపుకొని | | 2009-10 ఓబి కలుపుకొని | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | విడుదల | వ్యయం | విడుదల | వ్యయం | విడుదల | వ్యయం | విడుదల | వ్యయం | విడుదల | వ్యయం |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1. | ఆర్‌సిహెచ్ ఫ్లెక్సిబుల్ పూల్ | 47.35 | 32.94 | 162.21 | 108.12 | 197.08 | 132.70 | 232.14 | 167.92 | 210.76 | 150.98 |
| 2. | మిషన్ ఫ్లెక్సిబుల్ పూల్ | 21.72 | 4.79 | 160.89 | 59.39 | 282.59 | 91.61 | 359.66 | 266.11 | 366.16 | 338.63 |
| 3. | సాధారణ ఇమ్యునైజేషన్‌ను పటిష్ఠపరచడం | 4.15 | 0.88 | 6.86 | 3.51 | 7.62 | 15.39 | 6.89 | 5.42 | 11.00 | 8.07 |
| 4. | పల్స్‌పోలియో ఇమ్యునైజేషన్ | 5.41 | 0.08 | 22.50 | 19.54 | 30.17 | 24.66 | 22.77 | 21.44 | 20.31 | 17.95 |
| 5. | దిశ, నిర్దేశం | | | | | | | | | 141.28 | 223.17 |
| 6. | రోగ నియంత్రణ కార్యక్రమాలు | | | | | | | | | | |
| | ఎ) ఎన్‌విబిడిసిపి | 10.19 | 10.62 | 12.10 | 12.39 | 7.39 | 4.74 | 13.32 | 6.30 | 15.41 | 15.13 |
| | బి) ఆర్ఎన్‌టిసిపి | 12.79 | 18.02 | 15.91 | 15.72 | 13.00 | 12.25 | 14.51 | 13.45 | 15.88 | 1275 |
| | సి) ఎన్ఐడిడిసిపి | 0.00 | 0.02 | 0.05 | 0.00 | 0.06 | 0.00 | 0.00 | 0.13 | 0.35 | 0.20 |
| | డి) ఎన్‌పిసిబి | 2.78 | 2.78 | 6.43 | 6.43 | 14.82 | 0.00 | 18.64 | 17.46 | 39.26 | 34.83 |
| | ఇ) ఎన్ఎల్ఇపి | 0.12 | 1.11 | 1.77 | 1.41 | 0.98 | 1.30 | 1.35 | 1.88 | 1.59 | 1.43 |
| | ఎఫ్) ఐడిఎస్‌పి | 1.05 | 1.29 | 0.70 | 2.25 | 1.58 | 1.86 | 0.88 | 0.99 | 1.55 | 1.43 |
| | **ఉప మొత్తం** | **26.93** | **33.84** | **36.96** | **38.20** | **37.83** | **20.15** | **48.70** | **40.21** | **74.04** | **65.77** |
| | **వెరశి మొత్తం** | **105.56** | **72.53** | **389.42** | **228.76** | **555.29** | **284.51** | **670.16** | **501.10** | **823.55** | **804.57** |

దానం నాగేందర్,

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి.

శ్రీమతి టి. వనిత : అధ్యక్షా, 'జాతీయ గ్రామీణ మిషన్' క్రింద 2005-06, 2006-07 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిధులు కేటాయించడం జరిగింది. అయితే, 2007-08 వరకు 85 శాతం కేంద్రం నుండి 15 శాతం రాష్ట్రం నుండి కేటాయించడం జరిగింది. చాలా వరకు ఈ నిధులను 21నుండి 29శాతం వినియోగించకుండా వెనక్కి మళ్లించారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 387 పి.హెచ్.సి.లు ఉంటే, 464

పి.హెచ్.సి.లు అవసరం కంటే తక్కువగా ఉన్నాయి. సాధారణంగా సి.హెచ్.సి. మరియు పి.హెచ్‌సి.ల్లో మౌలిక సదుపాయాలు లేకుండా పోయాయి. నిరంతరం ప్రకృతివైద్య సేవలు, వ్యాధి నిరోధక టీకాలు సామాన్యుడికి 24 గంటలు అందుబాటులో లేకుండా పోయాయి. ప్రతి రాష్ట్రం తమ పరిధిలో ఆరోగ్య వనరుల కేంద్రాలను ఏర్పాటు చేయాలని కేంద్రం కోరడం జరిగింది. మన రాష్ట్రంలో హెచ్.ఆర్.సి. ఎందుకు ఏర్పాటు చేయలేదో మంత్రి గారు చెప్పాలి. ప్రతి గ్రామంలో సిహెచ్‌సి, పిహెచ్‌సి లు ఉన్నచోట డాక్టర్స్‌కి క్వార్టర్స్‌ని అరేంజ్ చేస్తే వారు ప్రజలకు 24 గంటలపాటు అందుబాటులో ఉంటారని తెలియజేస్తున్నాను. సి.హచ్.సి., పి.హెచ్.సి.ల్లో అటెండర్ల కొరత ఎక్కువగా ఉంది. ఈ నిధులు వినియోగించి సామాన్య ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేట్లు కృషి చేయాలని కోరుతున్నాను.

ఉ.9.30

శ్రీమతి హెచ్. హేమలత : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్‌కు అనేక నిధులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ మిషన్ ద్వారా 1570 పిహెచ్‌సి లకు, 167 పిహెచ్‌సిలకు అన్యాయం జరుగుతోందని సర్వేలో తెలుసుకున్నాము. ఎందువల్లనంటే ఎక్కడ చూసినా హాస్పిటల్సులో కావలసిన సదుపాయాలు లేవు. రెండవది, మాతా శిశు సంక్షేమం కోసం, అంటువ్యాధుల నివారణ కోసం, గ్రామాలలో మంచి వైద్య సౌకర్యాలు కల్పించడం కోసం, అవసరమైన సిబ్బందిని వెయ్యడానికి ఈ నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం ఈ మిషన్ కార్యక్రమాల ద్వారా వైఫల్యం చెందింది అనడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయి. సకాలంలో నిధులు విడుదల చేయకపోవడం వల్ల అక్కడక్కడ చేపట్టవలసిన కార్యక్రమాలు చేపట్టలేకపోయారు. 2005లో స్టార్టు చేసిన ఈ మిషన్ కార్యక్రమంలో 2009 వరకూ సుమారు రూ.115 కోట్లు మిగిలినట్లు సర్వేలో తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం 15 శాతం ఇవ్వాల్సి వుండగా 2007కు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఇచ్చింది. 2005 నుంచి 2009 వరకూ 15 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా స్టాప్ చేసింది. అదే విధంగా రిసోర్సు కేంద్రాలను పెట్టమని కేంద్రప్రభుత్వం చెబితే అన్ని రాష్ట్రాలూ పెట్టి వైద్య సేవలను మెరుగుపరచడానికి చర్యలు తీసుకున్నాయి. కాని ఆంధ్ర ప్రదేశ్‌లో రిసోర్సు సెంటర్సును ఇంకా పెట్టలేదని మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్‌లో ఒక లక్ష మందికి ఒక ఆసుపత్రిలో బెడ్సు 43 మాత్రమే ఉన్నాయి. కేరళలో 92, పక్కనే ఉన్న కర్ణాటకలో 110, తమిళనాడులో 72 బెడ్సు ఉన్నాయి. అదే విధంగా కేరళలో వైద్యానికి రూ.457 కోట్లు, కర్ణాటకలో రూ.397 కోట్లు, తమిళనాడులో రూ.394 కోట్లు ఖర్చు చేయగా మన ఆంధ్రప్రదేశ్‌లో రూ.373 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది.

మా సత్యవీడు కానిస్టిట్యుయెన్సీలో మాకు ఒక కమ్యూనిటీ హెల్త్ సెంటరు ఉంది. అక్కడ 50 బెడ్సుకి బదులు 100 బెడ్సు కావాలని మంత్రి గారికి తెలియజేస్తున్నాను. అదే విధంగా పోస్టుమార్టం చేయడానికి ప్లేస్ లేదు. కింద ఫ్లోర్ మీద పెట్టి చేస్తున్నారు. ఈ విషయాన్ని మంత్రివర్యుల దృష్టికి కూడా తీసుకువెళ్లాను. అక్కడ సిబ్బంది కొరత కూడా చాలా వుంది. ఆ సమస్య లేకుండా చేయాలని వారిని కోరుతున్నాను. రెండు సంవత్సరాల క్రితం అల్ట్రా సౌండ్ మిషన్‌ను ఆ కమ్యూనిటీ హెల్త్ సెంటరుకు సప్లయి చేశారు. అయితే దానిని 2 సంవత్సరాలుగా ఉపయోగించడం లేదు. కారణం సోనాలజిస్టు లేడు అన్నారు. డిఎంహెచ్‌వో గారికి ఇన్‌ఫాం చేశాను. వాళ్లు కూడా ఎటువంటి చర్యా తీసుకోలేదు. అన్ని వసతులూ కల్పించాలని నేను మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా. జయప్రకాశ్ నారాయణ (కూకట్‌పల్లి): అధ్యక్షా, మన రాష్ట్రంలో ప్రభుత్వం కార్పొరేట్ హాస్పిట ల్సులో రూ.1000 కోట్లు ఖర్చు చేస్తోంది. అది కాలక్రమేణా రెండు మూడు వేల కోట్లకు చేరుతుంది. వ్యాధి నివారణ కోసం, మాతా శిశు సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి 85 శాతం నిధులు వస్తూవుంటే రూ.800 కోట్లు ఖర్చు చేయడం కష్టం అవుతోంది. ఇప్పటి వరకూ కేవలం సంవత్సరానికి రూ.200 లేక 300 కోట్లు మాత్రమే ఖర్చు అవుతోంది అంటే, ఈ ప్రభుత్వానికి వ్యాధి నిరోధం మీద, నివారణ మీద, ప్రజారోగ్యం మీద శ్రద్ధ లేదు. కాని కార్పొరేట్ హాస్పిటల్సుకు మాత్రం కోట్ల రూపాయలు వెచ్చిస్తోంది. ఇది వాస్తవమేనా?

రెండవది, మీరు వివరాలు చూస్తే అన్ని పద్దుల కింద తక్కువ ఖర్చు చేశారు. కాని దిశ, నిర్దేశం పద్దు కింద రూ.141 కోట్లు మంజూరు చేస్తే, రూ.223 కోట్లు ఖర్చు చేశారు. ఏమిటీ దిశా నిర్దేశం? దీని మతలబు ఏమిటి? మిగతా చోట్ల తక్కువ ఖర్చు ఏమిటి? ఇక్కడ ఎక్కువ ఖర్చు ఏమిటి? వివరాలు చెప్పండి.

మూడు – ఈ ఎన్ఆర్‌హెచ్ఎంకి 5 ఏళ్ల క్రితం డాక్యుమెంటు రాసి పోరాడింది నేను. ప్రధాన ఉద్దేశ్యం తరచు వచ్చే అంటు వ్యాధుల్ని ఆపాలని చెప్పాం. ఈవేళ గ్రామ ప్రాంతాలలో మలేరియా, డెంగూ వంటివి తీవ్రంగా పెరిగిపోతున్నాయి. కనీసం వాటికి లెక్కలు కూడా లేవు. కాబట్టి ఎన్ఆర్‌హెచ్ఎం కింద మలేరియా, డెంగూ, మస్కిటో కంట్రోల్‌కి ఏ ఏర్పాట్లు చేశారో వివరించాల్సిందిగా కోరుతున్నాను.

నాల్గవది, చిన్న పిల్లలకు పేద కుటుంబాలలో సంవత్సరం లోపల బి–1 విటమిన్ అంటే సైమన్ డెఫిషి యన్సీ వల్ల పూర్తిగా తల్లిపాల మీద ఆధారపడినట్లయితే వారికి వేరే సప్లిమెంటరీ ఫుడ్ లేకపోతే బెరిబెరి వ్యాధి వస్తున్నది. అంటే పూర్తిగా బి–1 విటమిన్ లోపించే వ్యాధి వస్తోంది. వందలాది, వేలాది మందికి ఇది సోకుతోంది. ఎన్ఆర్‌హెచ్ఎం కింద ఈ సైమన్ డెఫిషియెన్సీని ఆపడం కోసం నిరుపేద కుటుంబాలలో పిల్లలకు పుట్టగానే మెటర్నల్ ఛైల్డ్ కేర్‌లో భాగంగా చేపట్టడానికి మీరు సిద్ధంగా ఉన్నారా? 24 గంటలూ పిహెచ్‌సిలలో సేవలు అందించాలనే ప్రతిపాదన ఉన్నది. ఎన్ని పిహెచ్‌సిలలో 24 గంటలూ సేవ చేసే ఏర్పాటు చేశారు?

అలాగే రాబిస్ అనేది చాలా కీలకమైన వ్యాధి. ఇది రాష్ట్రం మొత్తానికి చెందినటువంటిది. ప్రభుత్వ నిర్ల క్ష్యం ఈ వ్యాధి నివారణలో కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. కుక్క కాటు వల్ల కలిగే రాబిస్‌కు గాని, అలాగే పాము కాటుకు గాని మందులు కావాలి. ఈ రోజుకి కూడా రోజుకి సగటున రాష్ట్రంలో 5 నుంచి 10 మంది చనిపోతు న్నారు. ప్రతి పిహెచ్‌సిలోనూ యాంటీ రాబిస్ వాక్సిన్ గాని, అట్లాగే పాము కాటుకు అవసరమైన యాంటీ స్నేక్ వెనమ్ గాని ఏర్పాటు చేయాలి. ఈ విధమైన ఏర్పాట్లు ఎన్ని పిహెచ్‌సిలలో చేశారు?

చివరి ప్రశ్న అధ్యక్షా. ఇందాకా సోదరి చెప్పారు, మన రాష్ట్రంలో ప్రతి లక్ష మంది జనాభాకి ఆసుపత్రు లలో పడకలు తక్కువ ఉన్నాయని. ప్రతి లక్ష మందికి ఒక కమ్యూనిటీ హెల్త్ సెంటరును ఏర్పాటు చేయాలి. కనీసం 30 పడకలతో – వీలుంటే 50, 100 పడకలతో. ఎన్ఆర్‌హెచ్ఎం కింద కొత్తగా ఎన్ని పిహెచ్‌సిలకు ప్రతి పాదన చేశారు? ఎన్ని మంజూరు చేశారు? ఏ స్థాయిలలో ఉన్నాయి? ఎన్ని పిహెచ్‌సిలు మూత పడి ఉన్నాయి, సిబ్బంది లేక, నిధులు లేక. నిర్దిష్టమైన సమాధానం చెప్పాలి.

శ్రీ దానం నాగేందర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు వనిత గారు, హేమలత గారు, జయప్రకాష్ గారు అడిగేరు. ప్రత్యేకంగా ఈ ఎన్ఆర్‌హెచ్ఎం నిధుల విషయంలో వారడిగేరు. సరైన పద్ధతిలో ఈ ఎన్ఆర్‌హెచ్ఎం నిధులు వినియోగించడం లేదని. ఈ ఎన్ఆర్‌హెచ్ఎంని 2005లో ఏ ఉద్దేశ్యంతో ప్రారంభించారో దానికి సంబంధించి 2005 నుంచి ఇప్పటి వరకూ డబ్బుని వినియోగించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది అన్నారు. దానిని నేను అంగీకరించడం లేదు అధ్యక్షా. మేము ఎనెక్షర్ 2 లో ఇచ్చాము టేబుల్. ఈ ఎన్ఆర్‌హెచ్ఎం వచ్చాక నేను , గౌరవ ముఖ్యమంత్రి గారి ద్వారా ఒక డివో లెటర్ గౌరవ సభ్యులకు పంపించడం జరిగింది. హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీలు గాని, జిల్లాలలో ఉన్న, వారి ప్రాంతాలలో ఉన్న హాస్పిటల్ అభివృద్ధి చేయడానికి ఆ డివో లెటర్ వచ్చేక చాలా మంది సభ్యులు ఆ డబ్బుని వినియోగించారు కాబట్టి ఆ సభ్యులకు నేను డిపార్టుమెంటు తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 2005 నుంచి వచ్చిన డబ్బు విషయంలో నేను స్పెసిఫిక్‌గా మెన్షన్ చేయడానికి ప్రయత్నం చేస్తాను. 2005-06లో కేవలం రూ.105.56 కోట్లు విడుదల కావడం జరిగింది. దానిని మనం సరైన పద్ధతిలో వినియోగించాము కాబట్టే 2006-07 సంవత్సరానికి రూ.389.42 కోట్లు రావడం జరిగింది. అదే విధంగా 2007-08 సంవత్సరానికి రూ.670 కోట్లు, 2008-09కి రూ.823 కోట్లు రాగా, ఇప్పుడు 2010-11 కి సుమారు రూ.961 కోట్లకి అప్రూవల్ కేంద్ర ప్రభుత్వం నుంచి రావడం జరిగింది. ఎన్ఆర్‌హెచ్ఎం నిధుల విషయంలో ఖర్చు పెట్టాలంటే ప్రత్యేకంగా అది మాతృ శిశు మరణాల విషయంలో చెప్పడం జరిగింది.

ఉ.9.40

ఏ రాష్ట్రంలో లేని విధంగా 70, 700 మంది " ఆశ '' వర్కర్స్‌ని నియమించడం జరిగింది. మన రాష్ట్రం తీసుకున్నటువంటి నిర్ణయం వల్ల మాతృ మరణాలు లక్షకు వంద తగ్గగా, శిశు మరణాల విషయంలో వెయ్యికి ముప్పై తగ్గాయి. ఈ విషయంలో దేశంలో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. శిశు మరణాల రేటు భారతదేశ పరంగా యాభై రెండు శాతం ఉంటే మన రాష్ట్రంలోనే కేవలం దానిని ముప్పై రెండు శాతానికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. మాతృ, శిశు మరణాలను తగ్గించడానికి ఈ రాష్ట్రప్రభుత్వం చర్యలను తీసుకుంటుంది. ఆశ వర్కర్స్ గురించి హెచ్.డి.సిల గురించి ఇప్పుడే గౌరవసభ్యులు చెప్పడం జరిగింది. సుమారు మూడు వందల కోట్ల రూపాయల పైచిలుకు డబ్బును ఖర్చు పెట్టలేదని చెప్పడం జరిగింది. వారికి నేను డీటెయిల్‌గా చెప్పదలచుకున్నాను. 823 కోట్ల రూపాయలు ఎన్.ఆర్.హెచ్.ఎంకి సంబంధించి వచ్చింది. ఈ సంవత్సరానికి సుమారు 804 కోట్ల రూపాయలను ఖర్చుపెట్టగలిగాము. పిహెచ్‌సి, సిహెచ్‌సిల అప్‌గ్రేడ్ విషయంలో, సబ్ సెంటర్స్‌ని ప్రొవైడ్ చెయ్యడానికి ఆల్‌రెడీ మనం ప్రపోజల్స్ పంపించడం జరిగింది. ఎన్ని పిహెచ్‌సిలు, ఎన్ని సిహెచ్‌సిలు అప్‌గ్రేడ్ అవుతాయి అనే విషయం ఈ రెండు, మూడు రోజులలో గౌరవసభ్యులకు అందజేస్తాము. సబ్ సెంటర్స్ విషయమై చాలా మంది గౌరవసభ్యులు అడిగారు. రెండు, మూడు రోజులలో వారికి సమాచారాన్ని అందిస్తాము. అదే విధంగా దిశానిర్దేశాల గురించి అడిగారు. హాస్పిటల్ అభివృద్ధి గురించి, కావలసిన సౌకర్యాల గురించి, మెడిసిన్స్ గురించి వారు అడగడం జరిగింది. లైఫ్ సేవింగ్ డ్రగ్స్, పాము కాటుకి ముందులు లేవని కొంతమంది సభ్యులు చెప్పారు. అన్ని హెల్త్ సెంటర్స్‌లో, పిహెచ్‌సిలలో, సబ్ సెంటర్స్‌లో పూర్తి స్థాయిలో లైఫ్ సేవింగ్ డ్రగ్స్‌ను, పాము కాటుకి ముందులు లేవనే ఆలోచనతో ఇప్పటికే ప్రొవైడ్ చెయ్యడం జరిగింది. అదే విధంగా మెడికేటెడ్ నెట్స్ లేవని సభ్యులు చెప్పారు. నిన్నే ఆరు లక్షల నెట్స్ గురించి కేంద్రప్రభుత్వం నుండి అనుమతి వచ్చింది. దానికి సంబంధించి టెండర్‌ను పిలవడం జరిగింది. రెండు, మూడు రోజులలో నెట్స్‌ని ప్రొవైడ్ చేస్తామని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

గైడ్‌లైన్స్ విషయంలో మనం రికరింగ్, నాన్ రికరింగ్ ఎక్స్‌పెండీచర్‌ని తీసుకోవలసి వస్తుంది కాబట్టి, అందులో నుండి మీట్ కావలసి వస్తుంది. సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన గైడ్‌లైన్స్ మేరకు వాటిని పాటించి, అన్ని విషయాలలో ముందుకు వెళ్తున్నాము. ఎన్.ఆర్.హెచ్.ఎంను ఉపయోగించడంలో మన రాష్ట్రం అన్ని రాష్ట్రాల కంటే ముందు ఉందని చెప్పడంలో గర్వపడుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారి ద్వారా, మా ద్వారా డి.ఓ లెటర్స్ అందరి గౌరవసభ్యులకు పంపించడం జరుగుతుంది. ప్రతి సభ్యుడు కూడా హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీల ద్వారా ఇంకా ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే తెలియజేయాలి. ఇందాకే హేమలత గారు వారి దగ్గరున్న సిహెచ్‌సిని అప్‌గ్రేడ్ చేయమని అడిగారు, దానికి సంబంధించి ఆదేశాలు ఇస్తాము, వారికి రెండు, మూడు రోజులలో సమాచారం వస్తుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆరోగ్య రాష్ట్ర ధ్యేయమే ఈ ప్రభుత్వ లక్ష్యం. ఆరోగ్య రాష్ట్రంగా ఉండడానికి మా వంతు కృషి చేస్తామని అందుకు అందరూ తమ వంతు సహాయాన్ని అందించాలని మీ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీమతి కె. లలిత కుమారి: అధ్యక్షా, ఎన్.ఆర్.హెచ్.ఎంకి సంబంధించి మంత్రి గారు వివరించినట్లు ఆశ వర్కర్స్‌కి జీతాలు సక్రమంగా అందడం లేదు. మూడు వందల కోట్ల రూపాయలిచ్చి చేతులు దులుపుకునే పరిస్థితులలో ప్రభుత్వం ఉంది. ఈ విషయాన్ని ఒకసారి పరిశీలించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. ఎన్.ఆర్.హెచ్.ఎంలో భాగంగా హాస్పిటల్ డెవలప్‌మెంట్‌కి 2005 సంవత్సరం నుండి కేంద్రప్రభుత్వం నిధులు ఇస్తున్నా ఎందువల్ల ఖర్చు చేయలేకపోతున్నామో చెప్పాలి. విధివిధానాలను మార్పు చేసే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా సబ్‌సెంటర్స్‌కి ఫండ్ వస్తుంది. కాని ఆ నిధులను వేటికి ఖర్చుపెడుతున్నారో తెలియజేయాలి. మరమ్మతులకు, మెయింటనెన్స్‌కి నిధులు వస్తున్నాయి. సబ్‌సెంటర్స్ విషయంలో గవర్నమెంట్ బిల్డింగ్స్ లేవు. ఎన్.ఆర్.హెచ్.ఎంకి సంబంధించి గ్రామాలకు సంవత్సరానికి ఒకసారి శానిటేషన్ ఫండ్‌ని రిలీజ్ చేస్తున్నారు. గ్రామాలలో ఎక్కడా పారిశుధ్యం కనిపించడం లేదు. పారిశుధ్యం లోపించడం వల్ల పార్వతీపురం డివిజన్‌లో ఇద్దరు చిన్నారులు డయేరియాతో చనిపోవడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు వైద్యం మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. పార్వతీపురం డివిజన్‌కి సంబంధించి ముప్పై మంది వైద్యులను రిక్రూట్ చేయాలి. 12 మంది డాక్టర్లే అక్కడ ఉన్నారు. 22 మంది డాక్టర్లను రెగ్యులర్ పోస్టులలో నియమించవలసి ఉండగా ఇప్పటివరకూ ప్రభుత్వంలో ఏ విధమైన స్పందన లేదు. ఇది వర్షాకాలం కాబట్టి ప్రజలు అనేక రకాల వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారు. మున్సిపాలిటీలైతే అస్తవ్యస్తంగా ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు ఒకసారి పరిశీలించి డాక్టర్లను రెగ్యులర్ పోస్టులలో వెంటనే అక్కడ నియమించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ : అధ్యక్షా, మంత్రి గారి మాటలను వింటే, రాష్ట్రంలోని ప్రజలందరూ బ్రహ్మాండంగా, ఆరోగ్యంగా ఉన్నారని అనుకుంటారు. మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్‌ని సభాసమక్షంలో ఉంచారు. ఇది ఒక సారి చూస్తే, 2005-06 లో 105 కోట్ల రూపాయలకు గాను డెబ్బై రెండు కోట్ల రూపాయలు, 2006-07 లో 389 కోట్ల రూపాయలకు గాను 228 కోట్ల రూపాయలు, 2007-08 లో 555 కోట్ల రూపాయలకు గాను 284 కోట్ల రూపాయలు, 2008-09 లో 670 కోట్ల రూపాయలకు గాను 501 కోట్ల రూపాయలు, 2009-10 సంవత్సరానికి 823 కోట్ల రూపాయలకు 804 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగిందని ఉంది. సార్, 2009-10 సంవత్సరంలో దాదాపు 223 కోట్ల రూపాయలు దిశానిర్దేశాల కింద ఖర్చుపెట్టారు. మిగతా సంవత్సరాలలో దిశానిర్దేశాలు లేవు. మమ్మల్ని హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీల ఛైర్మన్లుగా వేశారు. గత సంవత్సరానికి, ఇప్పటికి పోలిస్తే మీరిచ్చే డబ్బు ప్రతి పిహెచ్‌సికి తగ్గింది. దాదాపు లక్షన్నర నుండి రెండు లక్షల

రూపాయల నిధులు తగ్గించారు. దాదాపు గత సంవత్సరం నాలుగున్నర లక్షల రూపాయల నుండి అయిదు లక్షల రూపాయల వరకూ డబ్బు వస్తే ఈ సంవత్సరం మూడున్నర లక్షల రూపాయలు మాత్రమే ఇస్తామని, మాకు నిధులిచ్చిన మాట వాస్తవం కాదా? మీరు చెప్పినట్లు ఇన్ని కోట్ల రూపాయలు వచ్చినప్పుడు హాస్పిటల్స్‌కి నిధులను ఎందుకు తగ్గించవలసి వచ్చింది? మంత్రి గారు అరచేతిలో వైకుంఠం చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సభలో కాగ్ రిపోర్ట్‌ను పెట్టారు. దాదాపు 21 శాతం నుండి 29 శాతం వరకూ మన రాష్ట్ర ప్రభుత్వం జాతీయ ఆరోగ్య రూరల్ మిషన్ కింద ఇచ్చిన నిధులను ఖర్చుపెట్టడంలో వైఫల్యం చెందిందని స్పష్టంగా పేర్కొన్నారు. ఈ మిషన్ కింద నిర్దేశించిన ప్రమాణాలు ఏవైతే ఉన్నాయో, వాటికి కావలసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గిరిజన ప్రాంతాలలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ కాని 303 ఉప కేంద్రాల కొరత ఉందని కాగ్ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. అసలు లెక్కలే తేలడం లేదు. ఈ సభలో పెట్టిన కాగ్ రిపోర్ట్ ఇది. సార్, దీంట్లో ఒక కామెంట్ చేశారు. వాళ్లు తనిఖీ చేసిన పిహెచ్‌సిలలో 46 శాతం కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లో, పిహెచ్‌సిలో 61 శాతం ఆరోగ్య కేంద్రాలలో రోగి కల్యాణ సమితుల రూపంలో పరిరక్షణ కమిటీలు ప్రభుత్వం ఏర్పాటు చెయ్యలేదు, వాటి తీరు సక్రమంగా లేదు. అలాగే, పది నుండి పదహారు సంవత్సరాల వయసు పిల్లలకు రెండవ విడత వ్యాధి నిరోదక టీకాలు వెయ్యడంలో .... ఎన్నో వైఫల్యాలు కాగ్ రిపోర్ట్‌లో ఉన్నాయి. వాటిని గుర్తిస్తే ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? ..................

(మైక్ కట్ చేశారు)

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

ఉ.9.50

శ్రీ దానం నాగేందర్ :అధ్యక్షా, గౌరవ సభ్యులు నరేంద్ర గారు మాత్రం ఆరోగ్యంగా ఉన్నారు. అందులో ఎటువంటి డౌట్ లేదు. గౌరవ సభ్యురాలు లలిత కుమారి గారు పిహెచ్‌సిలని అప్‌గ్రేడ్ చేయాలన్నారు. హాస్పిటల్ డెవలప్‌మెంట్ ఫండ్ తగ్గించారనికూడా అన్నారు. అది తగ్గించడం లేదు. ఆ ఫండ్ అన్నది హాస్పిటల్ డెవలప్‌మెంట్ మీద, పెర్‌ఫార్మెన్స్ మీద ఆధారపడివుంటుందని చెప్పాను. హాస్పిటల్ డెవలప్‌మెంట్ ఫండ్ నిధులు వినియోగించిన తరువాత ఇంకా నిధుల కొరత ఉన్నట్లయితే ఆయా ఆసుపత్రులకు అదనంగా నిధులందించాలన్నదే ఈ జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ యొక్క ముఖ్య ఉద్దేశం. ఆసుపత్రులలో డాక్టర్ల కొరత, సిబ్బంది కొరతను తీర్చడానికి చర్యలు తీసుకుంటున్నాము. రెండు, మూడు రోజులో 2,425 డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాము. సబ్ సెంటర్ల గురించి నేను సమాధానంలో చెప్పడం జరిగింది. ఏ నియోజకవర్గంలో సబ్ సెంటర్ అడిగినా ఇవ్వడం జరుగుతుంది. పిహెచ్‌సి అప్‌గ్రెడేషన్‌కు సంబంధించి ఈ రోజు వరకు శాసన సభ్యుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు తగిన చర్యలు తీసుకొని రెండు, మూడు రోజుల్లో వారికి పంపించడం జరుగుతుంది. మిత్రులు నరేంద్ర గారు ఎన్‌ఆర్‌హెచ్‌ఎమ్ నిధులు వచ్చినా ఖర్చు పెట్టలేదని, తక్కువగా ఎందుకు ఖర్చు పెట్టారని కాగ్ రిపోర్టులోని అంశాలను చదువుతూ మిస్‌లీడ్ చేయడానికి ప్రయత్నం చేశారు. ఈ విధంగా సభను తప్పుదోవ పట్టించడం దురదృష్టకరం.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

మిత్రులు నరేంద్ర గారికిమనవి చేసేదేమంటే 2006 నుంచి 2010 వరకు ఎన్‌ఆర్‌హెచ్‌ఎమ్ క్రింద వచ్చిన నిధులు, ఖర్చు పెట్టిన నిధుల వివరాలు అన్సెర్‌లో పొందుపరచినవి ఒకసారి చూసినట్లయితే ఆయన 2008-09కి సంబంధించిన వివరాలు తప్పుగా ప్రస్తావించారు. ఆ వివరాలు నేను మళ్లీ చదవడానికి ప్రయత్నం చేస్తాను. 2005-06లో రూ.105.56 కోట్లు, 2006-07లో రూ. 389 కోట్లు, 2007-08లో రూ.555 కోట్లు,

2008-09లో రూ.670 కోట్లు వచ్చింది. అందులో 2008-09లో 74 శాతం మేరకు అనగా రూ.501 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టామని చెప్పడం జరిగింది. అయితే అ నిధులను డైవర్ట్ చేయకుండా వాటి యొక్క గైడ్ లైన్స్ ప్రకారమే ఖర్చు పెట్టాము. మిగతా మొత్తం రికరింగ్ ఎక్స్‌పెండిచర్ మొదలైన వాటి కోసం ఖర్చు పెట్టామని నేను కేటగరికల్‌గా చెప్పడం జరిగింది. ఆ నిధులను రాష్ట్రంలోని పేద ప్రజల ఆరోగ్యం కోసవే ఖర్చు చేస్తున్నాము. నేను దానిని పొలిటకలైజ్ చేయదలచుకోలేదు. ఆఫ్టాల్ ఉయ్ ఆర్ కన్‌సర్న్డ్ ఎబౌట్ ది పీపుల్. మేం పొలిటిక లైజ్ చేయకుండా ఖర్చు పెడుతున్నాము. భారతదశ చరిత్రలోనే ఏ ప్రభుత్వమూ ప్రవేశపెట్టని విధంగా మన రాష్ట్రంలో ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టి గ్రామీణ ప్రాంతాలోని పేదలకు వైద్య సహాయం అందించడం జరుగుతున్నది. గ్రామీణ ప్రాంతాలలోని ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడానికి, అట్లాగే పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలను ఒక క్లస్టర్ క్రింద తీసుకురావడానికి, పీడియాట్రిస్ట్స్, గైనకాలజిస్ట్స్, ఫిజీషియన్స్ తదితర 2400 మందికి పైగా డాక్టర్ల నియామకానికి దానితో పాటు కావలసిన అదనపు సిబ్బందిని నియమించడానికి అవసరమైన చర్యలు తీసుకో వాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యం. ఆ దిశగా ఈ ప్రభుత్వం నడుస్తున్నది. రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని మనవి చేస్తున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం): ముఖ్యమంత్రి గారి అటెన్షన్ కోసం అధ్యక్షా, ముఖ్య మంత్రి గారు హెల్త్ కోసం ముగ్గురు మంత్రులను నియమించారు. నాగేందర్ గారు ఎక్స్‌పెండిచర్ విషయంలో బుకాయిస్తున్నారు. నేను చెప్పేది నా ఇన్‌ఫర్మేషన్ కాదు.

ఈ హౌస్‌లో ప్రభుత్వం ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ గురించే మాట్లాడుతున్నాను. 2005-06లో రూ. 31 కోట్లు ఖర్చు పెట్టలేదు. 2006-07లో రూ.161 కోట్లు ఖర్చు పెట్టలేదు. 2007-08లో రూ.270 కోట్లు ఖర్చు పెట్టలేదు. 2008-09లో రూ.169 కోట్లు ఖర్చు పెట్టలేదు. ఈ సంవత్సరం ఇంకా రూ.19 కోట్లు ఖర్చు పెట్టలేదు. అయితే ఇక్కడ దశ, దిశా నిర్దేశం కోసమని రూ.140 కోట్లు పెడితే దాని కోసం రూ. 80 కోట్లు ఎక్కు వగా అంటే రూ.223 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ దశ దిశ అంటే ఏమిటో నాకు తెలియదు. దీనికోసం ఏదైనా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేశారా లేక ఎవరికైనా కన్‌సల్టెన్సీకిచ్చారా ఏం నిర్ణయించారో తెలియదు కాని ఇక్కడ మాత్రం మీరు ఉన్న దాని కంటే ఎక్కువగా రూ. 80 కోట్లు ఖర్చు పెట్టారు తప్ప మిగతా సంవత్సరాల్లో తక్కువగా ఖర్చు పెట్టారు. దీనివల్ల ఐదు సంవత్సరాల్లో సుమారు రూ. 700 నుంచి రూ.750 కోట్లు మీరు తక్కువగా ఖర్చుపెట్టారని స్పష్టమవుతుంది. కాగ్ రిపోర్ట్ గురించి ప్రశ్నించామంటున్నారు. ఇది మీ బాధ్యతా రాహిత్యం. ఆరోగ్యానికి సంబంధించి డబ్బులు లేవు. ఉన్నా ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. ఖర్చు పెట్టకుంటే ఇంకా సమస్యలు వచ్చే పరిస్థితి వస్తుంది. ఏజన్సీ ప్రాంతాల్లో భయంకరమైన పరిస్థితులున్నాయి. ఈ స్టేట్‌మెంట్ పైన వివరణ ఇవ్వండి. కనీసం దశ, దిశ నిర్దేశం కోసం ఖర్చు పెట్టిన ఈ రూ. 223 కోట్లు దేని కోసం ఖర్చు పెట్టారో చెబితే ప్రజలకు అర్థమవుతుంది. అందులో ఏమైనా తప్పు జరిగినా, లేకుంటే ఎక్కడైనా సమస్యలున్నా అవి చెప్పి ఏయే అంశాలపై ఎక్స్‌పెండిచర్ చేయాలో వాటిపై శ్రద్ధ చూపించవలసిందిగా ప్రభుత్వా న్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ దానం నాగేందర్: గౌరవ ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ నేను బుకాయిస్తున్నానని చెప్పడం జరి గింది. ఎన్ఆర్‌హెచ్ఎమ్ గైడ్‌లైన్స్ గురించి ఇంతకుముందే చెప్పడం జరిగింది. ఆ గైడ్‌లైన్స్ ప్రకారంమే రూ. 200 పైచిలుకు మొత్తాన్ని శాలరీస్‌కు గాని, ఇతరత్రా కాని ఉపయోగించడం జరిగింది. వారి తొమ్మిదేళ్ల పరి

పాలనలో ఈ శాఖకు ఎంత బడ్జెట్ కేటాయించారో వారు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరము న్నది.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

వారి హయాంలో కేవలం రూ.200 కోట్ల నుండి రూ.1000 కోట్ల వరకు మాత్రమే బడ్జెట్ ఇచ్చారు. కాని మా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అంతకంటే ఎక్కువ బడ్జెట్‌ను కేటాయించామని నేను గర్వంగా చెప్పగలు గుతున్నాను. గత సంవత్సరం రూ.3800 కోట్లు, ఈ సంవత్సరం రూ.4200 కోట్లు కేటాయించాము. ఈ రాష్ట్ర చరిత్రలో గతంలో ఏ ప్రభుత్వాలైనా ఇంత మొత్తాన్ని కేటాయించలేదని నేను మనవి చేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు )

మీరు ఆలోచన చేయాల్సిన అవసరమున్నది. ఏదో పొలిటికలైజ్ చేయడం, అరచేతిలో స్వర్గం చూపించడం కాదు. ఇక్కడ పొలిటికల్‌గా మాట్లాడవచ్చు. కాని ఆఫ్టాల్ ఉయ్ ఆర్ కన్‌సర్న్డ్ ఎబౌట్ ది పీపుల్. గ్రామీణ ప్రాంతాల్లోని పేదప్రజల ఆరోగ్యం కోసం, శ్రేయస్సు కోసం ఈ ప్రభుత్వం సరియైన డైరెక్షన్‌లో పయ నిస్తూ వారికి కావలసిన, మెరుగైన ఆరోగ్యం అందించాలన్న ఉద్దేశంతో పనిచేస్తున్నది. కేవలం ప్రతి దానిని రాజ కీయం చేసే ప్రయత్నం మానుకోవాలని తమరి ద్వారా వారిని కోరుతున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఫర్ ది లార్జర్ ఇంటరెస్ట్ ఆఫ్ ది పబ్లిక్ ..... ప్రజల బాగోగుల్ని దృష్టిలో పెట్టుకొని మేం ప్రవేశపెట్టిన బడ్జె ట్‌ను రాజకీయం చేయడం కరెక్ట్ కాదు.

2009 -10 లో ఎన్‌ఆర్‌హెచ్ఎమ్ క్రింద రూ. 823 కోట్లు విడుదలైతే అందులో రూ. 804 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అంటే 97.70 శాతం వరకు ఖర్చు చేయడం జరిగింది. మిగిలింది కేవలం నెగ్లిజిబుల్ శాతమే ఖర్చు పెట్టలేకపోయాము. గతంలో 2008 సంవత్సరానికి ముందు హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీలు న్నప్పుడు ఆ ఫండ్స్ సరిగా రాలేదు, తగ్గించారు, ఆ ఫండ్స్‌ను సరిగా ఉపయోగించలేదని మిత్రులు నరేంద్ర గారన్నారు. ఫండ్స్ తిగ్గంచే ప్రశ్న ఉత్పన్నం కాదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మీరు ఎంత డబ్బు ఖర్చు పెట్టినా ఇంకా అదనంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఉ.10.00

ఇంత డబ్బు ఖర్చు పెట్టినా, ఇంకా అవసరమైతే అదనంగా ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. నేను బుకాయించడానికి ప్రయత్నించడం లేదు. మేము చిన్న వాళ్లం, మీరు మంచి సలహాలు, సూచనలు ఇవ్వండి, పాటించడానికి ప్రయత్నం చేస్తాం .

డా.కె.రోశయ్య(ముఖ్యమంత్రి): అధ్యక్షా, అటునుంచి సలహాలు ఇచ్చినా, మావాళ్ల వైపు నుంచి చెప్పినా కూడా అందరి లక్ష్యం ఒక్కటే ప్రజల ఆరోగ్యం బాగుండాలని, మెరుగుపడాలని. వైద్య విద్యకు ఇతోధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఈ ఐదు సంవత్సరాల కాలంలో అనుకున్న లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్రం లెవెల్‌లో ప్రయత్నం చేస్తున్నారు. మనం కూడా అదే దిశలో ప్రయాణం చేస్తున్నాం . బడ్జెటు పెంచుతున్నామంటే – ఆర్థిక వనరులు గతంకంటే పెరుగుతూ వుంటే ఆ ప్రపోర్షన్‌లో పెంచడమేగాకుండా ఇంకా కొంచెంఎక్కువ మోతాదులో పెంచుతున్నాం. వైద్యశాఖలో ప్రధానంగా డాక్టర్స్ అవైలబిలిటీ, స్టాఫ్ నర్స్, ప్యారా మెడికల్ స్టాఫ్

అవైలబిలిటి చాలా క్లిష్టమైన సమస్య . ఇది చంద్రబాబు నాయుడు గారికి కూడా అవగాహన వున్న విషయమే. వారు ముఖ్యమంత్రి పదవి నిర్వహించిన కాలంలో కూడా Number of vacancies - PHC లలో ఉండేవి. నేను ఇప్పుడు డీటెయిల్స్‌లోకి వెళ్లడం కాదు గానీ ఆరోజుల్లో మీరు రిక్రూట్ చేయడానికి ప్రయత్నించినా డాక్టర్స్ అవైలబుల్‌గా వుండే వాళ్లు కాదు. ప్రభుత్వం వైద్య విద్య కోసం హెచ్చుగా ఖర్చుపెట్టి చదివించిన తర్వాత, మీకు మాకు తారతమ్యాలు, భేదాలు లేకుండా తెలిసిన సత్యం ఏమంటే, డాక్టర్లు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి పని చేయడానికి ఇష్టపడరు. ఇది ఒక general phenomenon. దాని కోసం కొన్ని అదనపు ఇన్‌సెంటివ్స్ ఇచ్చాం . ఇదివరలో పి.జి.కి ఎలిజిబిలిటీ మూడు సంవత్సరాల రూరల్ సర్వీసు చేస్తే గానీ వచ్చేది కాదు. పి.జి.సీట్లలో 30శాతం ఉండేది, దాన్ని 50శాతానికి పెంచాం . రూరల్ సర్వీస్ చేయడానికి డాక్టర్స్ ముందుకు వస్తారనే ఉద్దేశంతోటే ఇన్‌సెంటివ్స్ ఇస్తున్నాం . అంతేగాకుండా రిక్రూట్‌మెంటు పెద్ద ఎత్తున చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం . 1550 మంది డాక్టర్లు, 1017 మంది స్టాఫ్‌నర్సెస్, 10400 మంది సెకండ్ ఎయన్‌యం లను, 6200 మంది ప్యారా మెడికల్ సిబ్బందిని, 70700 మంది ఆశా వర్కర్లను 2005-10 మధ్య కాలంలో రిక్రూట్ చేయడం జరిగింది. నేను మనవి చేసేదేమంటే, ఇది కూడా చాలదు. ఇంకా ఖాళీలున్నాయి. వాక్-ఇన్-ఇంటర్వ్యూలను కూడా నిర్వహిస్తున్నాం . ఇవేగాకుండా వైద్య రంగంలో మార్పులు తీసుకరావడానికి మరి కొన్ని ఆలోచనలు చేస్తున్నాం . సలహాలు ఇవ్వమని సభ్యులను కోరుతున్నాను. మెడిసిన్ పూర్తయిన నాలుగేళ్ల తర్వాత మామూలుగా హౌస్ సర్జన్సీ ఉంటుంది. హౌస్ సర్జన్సీ ఏవిధంగానైతే కంపల్సరీగా వుందో, అదే విధంగా డాక్టర్లకు ఒకటి, రెండేళ్లు రూరల్ సర్వీస్ కంపల్సరీగా పెట్టాలని కేంద్రప్రభుత్వాన్ని ఎంతో కాలంగా కోరుతూ వచ్చాం . కేంద్రంలో వుండే పెద్దలు – మీరాష్ట్రంలో రెండేళ్లు, మరొక రాష్ట్రంలో ఆరు నెలలు, ఇంకొక రాష్ట్రంలో మూడు నెలలని అంటారు, uniformity ఉండాలి కదా, లేకపోతే ఇంటర్నేషనల్‌గా మన డిగ్రీకి విలువ ఉండదంటూ వాళ్లు ఏవో కారణాలు చెబుతూ కాలయాపన చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఒకటి, రెండు రాష్ట్రాలు రెండేళ్ల రూరల్ సర్వీసు కంపల్సరీ చేసినట్లుగా సమాచారం వుంది. నేనైతే మొన్ననే చెప్పాను, ఆ సమాచారం కరెక్ట్ అయితే, కేంద్రం ముందుకు రాకపోయినా, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏమి చెప్పినా మనకు అక్కర్లేదు, మన రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో డాక్టర్ల లభ్యతను పెంచుకోవడానికి మనం కూడా రూరల్ సర్వీస్ కనీసం ఒక సంవత్సరమైనా కంపల్సరీ చేస్తే , ఒక సంవత్సరం ఒక వెయ్యి మంది గ్రామాలలో ఉంటే, వాళ్లు వెళ్లిపోయిన తర్వాతి సంవత్సరం మరొక వెయ్యి మంది వస్తారని అనుకున్నాం, దాన్ని పరిశీలన చేస్తున్నాం . మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటులో నిధులు ఖర్చు పెట్టడమేగాకుండా పెట్టే ఖర్చు సద్వినియోగం కావాలి. ఖర్చు వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగవ్వాలి. ప్రజల ఆరోగ్యం మెరుగుపరచడానికి చేస్తున్న కృషి కొంత ఫలితాన్ని ఇస్తోంది. Over a period of time, average life span of human being క్రమక్రమంగా ఎలా పెరుగుతోందో మనకు కొన్ని పేరామీటర్స్ చెబుతున్నాయి. గనుకు ఇంకా పెంచడానికి ప్రయత్నం చేద్దాం . రిక్రూట్‌మెంటు విషయంలో గానీ, availability of medicines కు సంబంధించి గానీ మీదగ్గర constructive గా సలహాలుంటే ఇవ్వండి, వాటిని పరిశీలించడానికి గవర్నమెంటు తప్పకుండా ఆలోచిస్తుంది.

(ఈదశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు పై ప్రశ్నపై ఇంకా మాట్లాడడానికి ప్రయత్నించారు.)

MR. DEPUTY SPEAKER: This is Question Hour. I think 35 to 38 minutes has gone on this Question. We will leave it here. Chandrababu Naidu garu, if you want to protest, I will give you an opportunity. But let us not go ahead with this Question any more. Let us close this Question. I think a substantial discussion has already been made on this Question. I am satisfied. The Minister has replied in detail. If you want

to take up the CAG Report, please come back in a different form. I am giving an opportunity to your Leader.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు జనరల్‌గా మాట్లాడారు. నేను చాలా స్పెసిఫిక్‌గా మాట్లాడుతూ కొన్ని విషయాలను మీదృష్టికి తీసుకొచ్చాను ముఖ్యమంత్రిగారూ! ఆర్థిక వనరులు తక్కువ వున్నాయన్నారు, సరే, అది కాదు. కేంద్రం ఆరోగ్య మిషన్ క్రింద ఇచ్చిన డబ్బులను మీరు ఖర్చు పెట్టలేదు. బేసిక్ ఇష్యూ అది. దానిపై మీ మంత్రిగారు శ్రద్ధ చూపించడం లేదు. ఓ.కె., ఖర్చు పెట్టలేదు, ఖర్చు పెడతామన్నా ఫర్వాలేదు. మీకు నిధులు అరకొరగా వున్నాయని మీరే ఒప్పుకుంటున్నారు. కానీ ఆరోగ్య మిషన్ క్రింద కేంద్రం నుంచి వచ్చిన రూ. 750కోట్లను మీరు ఖర్చు పెట్టలేదు. దానికి సమాధానం చెప్పమంటే చెప్పలేకపోయారు. కాగ్ రిపోర్టులో చాలా స్పష్టంగా చెప్పారు. అదైనా చదివితే మీకు కొన్ని ఐడియాస్ వచ్చేవి. ఇక్కడ చెప్పిన దాంటో చూస్తే – ప్రజల ఆరోగ్య సంరక్షణావసరాలను గుర్తించేందుకు ఉద్దేశించిన సౌకర్యాలకు సంబంధించి అసలు సర్వేనే నిర్వహించలేదని చెప్పారు. ఇంకొక ప్రక్క చూస్తే, ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతులు బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన దృష్టి పెట్టలేదు. బిల్డింగులకు కనీసం సున్నం కొట్టే పరిస్థితుల్లో కూడా లేరు. బ్రహ్మాండంగా వున్నాయని మీరు మాట్లాడుతున్నారు, మనం వెళదాం రండి, చూద్దాం . కనీసం బిల్డింగులకు సున్నం కొట్టే పరిస్థితుల్లో లేరు. శానిటేషన్ లేదు, ఏ ఆరోగ్య కేంద్రంలో కూడా మందులు లేవు. డాక్టర్స్ లేని పరిస్థితి వుంది. డాక్టర్స్ విషయం సియం గారే చెప్పారు. మచ్చుకు తనిఖీ చేసిన పిహెచ్‌సి లలో 46శాతం, సిహెచ్‌సి లలో 67 శాతం ......... ఆరోగ్య కేంద్రాలలో రోగి కళ్యాణ సమితి రూపేణా పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. కానీ ఏర్పాటు చేయలేదు. కమిటీలను ఏర్పాటు చేయకపోతే మీరు ఏవిధంగా చేస్తారో ఆలోచించాలి. డిపార్టుమెంటు నిర్వహణా లోపం వల్ల యన్‌జిఓ లకు ఇచ్చిన డబ్బులు సద్వినియోగం కాలేదు. ఏమాత్రం పట్టించుకోలేదని చాలా స్పష్టంగా చెప్పారు. ఆర్థిక యాజమాన్యం లోపభూయిష్టంగా వుందని చెప్పారు. అనేక ఇర్రెగ్యులారిటీస్ జరిగాయని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని చాలా స్పష్టంగా చెప్పారు. మేము అడుగుతున్నాం, వచ్చిన డబ్బులు మీరు ఖర్చు పెట్టలేకపోయారు. ఖర్చు పెట్టిన డబ్బులు సద్వినియోగం కాలేదు. ఈరోజు ప్రజల ఆరోగ్యం బాగుందని మీరు అంటున్నారు. ఆరోగ్యశ్రీ క్రింద కార్పోరేటు హాస్పిటల్స్‌కు డబ్బులు ఇచ్చినంత మాత్రాన ప్రజలందరి ఆరోగ్యం బాగుంటుందని అనుకోవడం కరెక్ట్ కాదు. ప్రైమరీ హెల్త్ సెంటర్స్, రెఫరల్ హాస్పిటల్స్, జిల్లా హాస్పిటల్స్ , గవర్నమెంటు హాస్పిటల్స్ పని చేయవలసిన అవసరం వుంది. అవి పూర్తిగా పని చేయడం లేదన్నది మా అభియోగం . డాక్టర్లు, స్టాఫ్ నర్సులు లేక పడుతున్న ఇబ్బంది ఒక్కటైతే, పర్యవేక్షణ లేకుండా, గవర్నెన్స్ లేకుండా మొత్తం గవర్నమెంటు హాస్పిటల్స్ పడకేసే పరిస్థితి వచ్చింది.

ఉ.10.10

పాడేరు, ఆదిలాబాద్ ఏరియాలకు వస్తే చూపిస్తాము. ఏజన్సీ ఏరియాలలో కమ్యునికబుల్ డిసీజెస్‌తో చనిపోతున్నారు. అక్కడ పరిస్థితి చాలా భయంకరంగా ఉంది. హాస్పిటల్సుకు డబ్బులు ఇవ్వలేకపోయారు. మొత్తం డబ్బులు ఖర్చు పెట్టలేకపోయారు. మొత్తం డబ్బులు డ్రా చేయలేకపోయారు. ఆరోగ్య శాఖ చాలా అనారోగ్యంగా ఉంది. దయచేసి ముఖ్యమంత్రిగారు సమీక్ష చేసి ఒక డైరెక్షన్ ఇవ్వమని కోరుకుంటున్నాను. సమాధానం చెప్పిన తరువాత మేము వాకౌట్ చేయాలా వద్దా అనేది నిర్ణయించుకుంటాము.

శ్రీ దానం నాగేందర్‌: హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీలు పెట్టలేదని ప్రతిపక్ష సభ్యులు చెబుతున్నారు. 1823 హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీలు పెట్టడం జరిగింది. సమీక్ష పెట్టమన్నారు. ముఖ్యమంత్రిగారి సమక్షంలో నాలుగైదు సమీక్షలు చేయడం జరిగింది. సీజనల్ డిసీజెస్, ఎపిడమిక్ ప్రాబ్లమ్స్, వైరల్ డిసీజెస్ వచ్చే చోట దృష్టి కేంద్రీకరించి ప్రికాషనరీ మెజర్స్ తీసుకుంటున్నాము. ఏజన్సీ ఏరియాలలో మలేరియా , ఫైలేరియా, వైరల్ డిసీజెస్‌ను అరికట్టే విషయంలో ప్రభుత్వం చాలా వరకు సఫలీకృతం అయింది. అలా అని గర్వపడడం లేదు. ఇంకా సమస్యలున్నాయి. వర్షాకాలంలో చాలా సమస్యలుంటాయి. డిపార్ట్‌మెంట్‌ను ఎలర్ట్ చేయడం జరిగింది. ప్రతి సిబ్బందిని మానిటర్ చేయడానికి చర్యలు తీసుకున్నాము. కొన్ని హాస్పిటల్స్‌లో 24గంటలు సర్వీస్ లేదని వారు అన్నారు. వాటిపై దృష్టి కేంద్రీకరించాము. నాలుగైదు పిహెచ్‌సిలు ఒక క్లస్టర్ క్రిందకు తీసుకువచ్చి పూర్తి స్థాయి సిబ్బందిని పెట్టాలన్నదే ప్రభుత్వ లక్ష్యం . 2425 మంది డాక్టర్సుకు సంబంధించి నోటిఫికేషన్ ఇస్తున్నాము. వేరే సిబ్బంది, స్టాఫ్ నర్స్, ఇతర సిబ్బందిని తీసుకుంటున్నాము. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా డాక్టర్సు, డెంటల్ డాక్టర్సు కోసం వాక్ ఇన్ ఇంటర్వ్యూల ద్వారా తీసుకోవాలని కలెక్టర్సుకు, డిఎమ్‌అండ్‌హెచ్‌ఒలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఏజన్సీ ఏరియాలలో, గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే వారికి పి.జి.కి సంబంధించి ఎల్జిబిలిటీ ఇవ్వడానికి మూడు సంవత్సరాలను ఒక సంవత్సరానికి తగ్గించామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అడ్వాన్స్‌గా ఆరోగ్యపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా కావలసిన చర్యలు తీసుకొని, స్ట్రెంతెన్ చేయాలన్నదే మా ప్రయత్నం . దీనిని రాజకీయం చేయడం చాలా బాధాకరము. ముఖ్యమంత్రిగారు క్యాబినెట్ సబ్‌కమిటీ వేశారు. ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తున్నాము. ఎక్కడెక్కడ, ఏ ప్రాంతాలలో ఈ సమస్యలున్నాయో చూసి ప్రభుత్వ పరంగా ప్రికాషనరీ మెజర్స్ తీసుకుంటున్నాము. టైమ్ టు టైమ్ మానిటర్ చేస్తున్నాము. ఇంకా అడిషనల్‌గా సజెషన్సు ఉంటే we welcome the suggestion. Suggestion does not mean……ఈ ప్రభుత్వాన్ని క్రిటిసైజ్ చేయడానికి కాదు. Let them come with constructive suggestion. We will definitely welcome this.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: .........

MR. DEPUTY SPEAKER : I have allowed 45 minutes on this Question. We all have decided in the BAC that the Question Hour will be closed by 10.30.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: మానవ వనరుల అభివృద్ధికి ఆరోగ్యం, విద్య చాలా అవసరము. నాగరిక ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నారు. పేదవారి ఆరోగ్యం బాగుండాలంటే ప్రభుత్వ ఆసుపత్రులు బాగుంటే తప్ప ప్రయివేటు ఆసుపత్రులలో సాధ్యం కాదు . కాని రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ చాలా అధ్వాన్నంగా ఉంది. ఆరోగ్య మిషన్ పెట్టి కొంత వరకు కేంద్రం ద్వారా నిధులు ఇచ్చి తద్వారా ఆరోగ్యాన్ని పెంచాలని ఆలోచిస్తే దానిని కూడా ప్రభుత్వం నిర్వీర్యం చేసే పరిస్థితి వచ్చింది. వచ్చిన డబ్బులు మొత్తం 2005-06లో రూ.31 కోట్లు, 2006-07లో రూ.161 కోట్లు 2007-08లో రూ.271 కోట్లు, 2008-09లో రూ.168 కోట్లు, 2009-10లో రూ.19కోట్లు మొత్తం కలిపి రూ.690కోట్లు ఖర్చు పెట్టలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. ఐదు సంవత్సరాలలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిన రూ. 690 కోట్లు ఖర్చు పెట్టకపోవడమనేది కాగ్ రిపోర్టులో చాలా స్పష్టంగా చెప్పారు. నిర్వహణ చాలా అధ్వాన్నంగా ఉంది. పర్యవేక్షణ లేదు. ఎన్‌జిఓస్‌కు ఇచ్చిన డబ్బులు సద్వినియోగం కాలేదు. అంటువ్యాధులు విపరీతంగా వచ్చాయి. మంత్రిగారు బ్రహ్మాండంగా ఉందని అంటున్నారు. స్వైన్‌ఫ్లూకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో ఉంది. మలేరియా, జి.ఇ., జె.ఇ. లాంటి అంటువ్యాధులను మనం నియంత్రించవచ్చు. ఏజన్సీ ఏరియాలలో పౌష్టికాహారం లేదు. దానికి తగ్గట్టుగా రోగాలు వస్తున్నాయి.

అందరూ మంచాన పడ్డారు. మలేరియాకు సంబందించి సెట్స్ లేని పరిస్థితి ఉంది. హాస్పిటల్సులో మెడిసిన్స్ లేని పరిస్థితి ఉంది. ఇంకో పక్క డాక్టర్సు లేరు. రాష్ట్రం అనారోగ్యంతో బాధపడుతుంటే మంత్రిగారు చాలా ఆరోగ్యంగా, ఆనందంగా ఉన్నారు. మేము చెప్పిన దానిని సీరియస్‌గా తీసుకోవడం లేదు. ఈ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆరోగ్యం పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుంది. కేంద్రం ఇచ్చిన డబ్బులు కూడా ఖర్చు పెట్టలేకపోతున్నారు. ఇదిచాలా దురదృష్టకరము. దీనికి మా పార్టీ తరపున నిరసన తెలియచేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(టిడిపి పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు.)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: క్వశ్చన్ అవర్ కూడా ఇలా అయితే I do not know where we will go.

డా.ఎన్.జయప్రకాష్ నారాయణ్: నేను చాలా అరుదుగా నిరసన కోసం నిలబడతాను. విమర్శ కోసం కాదు, రాజకీయం కోసం కాదు. ఇది జీవన్మరణ సమస్య. ప్రభుత్వానికి ఆరోగ్యం గురించి అవగాహన లేదు. ఏరకంగా వనరులు వినియోగించాలో ఈ రాష్ట్ర ప్రజల ఆరోగ్యం ఎలా కాపాడాలో ప్రభుత్వానికి ఏరకమైన అవగాహన లేదని స్పష్టమైన ఆరోపణ చేస్తున్నాను. రూ.90కోట్లు ఆరోగ్య మిషన్ క్రింద వ్యాధి నివారణ కోసం ఖర్చు పెడితే, కేవలం జీతభత్యాల కోసం రూ.223 కోట్లు ఖర్చు పెట్టారు. రూ.100కోట్లు కూడా వ్యాధి నివారణ కోసం ఖర్చు పెట్టలేని ప్రభుత్వం, కార్పోరేట్ ఆసుపత్రుల కోసం రూ.1500కోట్లు వ్యాధి బాగా ముదిరిన వారి కోసం చికిత్స కోసం ఖర్చు పెడుతున్నాము. సంవత్సరానికి శిశువుల టీకాలకు 30వేల మందికి రూ.4 కోట్లు ఇవ్వ కపోవడం వల్ల అంధత్వం, వినికిడి లోపం, గుండెజబ్బులు, కాళ్లు చేతులు లేకుండా పుట్టడం జరుగుతుంది. ఆ డబ్బులు లేవని అంటున్నారు. ఉన్న డబ్బు ఖర్చు పెట్టలేకపోతున్నాము. వేలాది మంది శిశువులు థయమిన్ (ఈ 1) లోపం వల్ల చనిపోతున్నారు. రోజుకు ఒక్క పైసా ఖర్చు పెడితే సరిపోతుంది. పేద కుటుంబం నుండి వచ్చే శిశువులకు Encephala వచ్చి మెదడు దెబ్బతింటుంది. ప్రతి సంవత్సరం మూడు వేలమంది కుక్క కాటుకు, పాము కాటుకు గురై మరణిస్తున్నారు. దానిని ఆపలేకపోతున్నాము. మలేరియా, డెంగ్యూ సంగతి చెప్పక్కరలేదు. మీరు పెట్టే ఖర్చుకు ఎన్ని ప్రాణాలు కాపాడుతున్నారో, ఎన్ని సమస్యలు తీర్చగలుగుతున్నారో అంచనా వేసి ఖర్చు పెట్టండని చెప్పినా, ఈ ప్రభుత్వం ముందు బధిర శంఖారావమే అవుతుంది.

ఉ.10.20

ఈ ప్రభుత్వానికి వినటం చేతకావటంలేదు. ప్రజల ఆరోగ్యంగురించి అవగాహన లేదు. నిర్మాణాత్మకమైన సలహాలు చెప్పమంటున్నారు. ఎన్ని సార్లు చెప్పినా, ఎన్ని వేలసార్లు మొత్తుకున్నప్పటికీ ఈ ప్రభుత్వానికి కించిత్తు చీమ కుట్టినట్లు కూడా లేదు, వినిపించటంలేదు. కొంచెం పరుషంగా ఉన్నా కూడా నిరసన తెలుపక తప్పటంలేదు. ఊరికే నిరసనగా భావించవద్దు. దయచేసి లోతుగా పరిశీలించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మీరు ఎన్ని వేల కోట్లు ఖర్చుపెట్టినప్పటికీ ఖర్చవుతూనే ఉంటుంది తప్ప ప్రజల ఆరోగ్యం బాగుపడదు. ఈ ప్రభుత్వ విధానాలకు తీవ్రంగా నిరసన తెలియచేస్తూ నేను కూర్చుంటున్నాను.

(ఈ సందర్భంగా గౌరవసభ్యులు డా. ఎన్. జయప్రకాష్ నారాయణ వారికి కేటాయించిన సీటులో ఆసీనులయ్యారు.)

శ్రీ గుండ మల్లేష్(బెల్లంపల్లి): మన మంత్రిగారు ఈరోజు ఆరోగ్యం విషయంలో మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్యం అంతా బాగుంది, రాష్ట్రంలో ఇబ్బందులు లేవనే తరహాలో మాట్లాడటం జరిగింది. వారి ఆరోగ్యం ఎప్పుడూ నిలకడగా, బాగానే ఉంటుంది, ఉండాలని కూడా కోరుకుంటున్నాము.

MR. DEPUTY SPEAKER: Malleshgaru, let us not get into personal. It is becoming a habit here. He is representing the Government.

శ్రీ గుండ మల్లేష్: కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులు ఖర్చుచేయకపోవటం, ప్రజల ఆరోగ్య అవసరాలకు అందుబాటులో ఉండవలసిన ప్రైమరి హెల్త్ సెంటర్స్‌ను కూడా సరిగా నిర్వహించలేకపోవటం, సిబ్బంది కొరత, మందులు కొరత తీవ్రంగా ఉన్నది. ఆశా వర్కర్స్‌ను పెట్టి వారికి ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు. ఆశా వర్కర్స్‌కు మీరిచ్చే వేతనాలు ఏమిటి అని అడుగుతున్నాను, సూటిగా ప్రశ్నిస్తున్నాను. మన హాస్పటల్ ల్యాబ్స్‌లో పనిచేసే అసిస్టెంట్స్, మెడికల్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బందికి సంబంధించిన వేతనాలు ఈరోజు ఇవ్వలేకపోతున్నాము. అనేకసార్లు వారు వచ్చి రిప్రజెంట్ చేశారు. ప్రజలు రోగాలపాలై హాస్పటల్స్‌వస్తే హాస్పటల్స్‌లో బెడ్స్‌లేక క్రింద ఉంటున్నారు. చాలా ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన ప్రాంతాలలో మరింత దారుణమైన పరిస్థితి ఉన్నది. మంత్రిగారు మా జిల్లాకు ఇంఛార్జ్. ఇంఛార్జ్ మంత్రిగా ఉన్న వారు మా జిల్లాలో ఒక హాస్పటల్‌కు వెళితే అక్కడ పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థమౌతుంది. ఈరోజు జిల్లా కేంద్రంగా ఉన్న ఆసుపత్రి ముందు నిరాహారదీక్షలు జరుగుతున్నాయి. చిన్న చిన్న సమస్యలు, మనం పరిష్కారం చేసే సమస్యలు కూడా అవ్వటంలేదు. నిధులు ఉన్నప్పటికీ ఖర్చుపెట్టనటువంటి మీ విధానాలకు వ్యతిరేకంగా సి.పి.ఐ. వాకౌట్ చేస్తున్నది.

(ఈ సందర్భంగా సి.పి.ఐ. పార్టీకి చెందిన గౌరవసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు.)

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, ప్రజల ఆరోగ్యానికి సంబంధించి వైద్య రంగంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రజలకు వైద్య సహాయం అందించే విషయంలో తగినటువంటి శ్రద్ధ పెట్టటంలేదనేది వాస్తవం. ఎక్కడో అక్కర్లేదు, ఉస్మానియా హాస్పటల్ వెళ్లి చూడండి. మొన్న నేను వెళ్లి చూసినప్పుడు రెండు రోజులనుండి డెడ్ బాడి పోస్ట్‌మార్టం గదివద్ద రోడ్డు మీద వేసి ఉన్నారు.

MR. DEPUTY SPEAKER: Ranga Reddy garu, that is not part of the Question.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: ఏరియా హాస్పటల్స్ ఉన్నాయి. ఏరియా హాస్పటల్స్‌లో ఆరోగ్యశ్రీ కవర్ అవుతుందని చెబుతున్నారు. ఏరియా హాస్పటల్స్‌కు వెళితే ఆ హాస్పటల్స్‌లో ఆపరేషన్‌కు ఉపయోగించే పరికరాలు లేక ఒక్క ఆపరేషన్ కూడా వారు చేయటంలేదు. అటువంటి వాటన్నింటిని వారు రిజక్ట్ చేస్తున్నారు. వైద్య రంగానికి కేటాయించిన, ఉన్నటువంటి డబ్బు కూడా ఖర్చు చేయలేని పరిస్థితి వైద్య రంగంలోఉందంటే ఇది చాలా బాధాకరం. ప్రతి సంవత్సరం సీజనల్ జబ్బులు వస్తున్నాయి. ఏజన్సీ ప్రాంతంలో వందలాదిమంది చనిపోతున్నారు. పి.హెచ్.సి., ఏరియా హాస్పటల్స్, హైదరాబాద్‌లో ఉన్నటువంటి ఉస్మానియా, గాంధీ హాస్పటల్స్ మొదలైన ఏ ప్రభుత్వ హాస్పటల్ చూసినప్పటికీ అక్కడ సరైన వైద్య సహాయం, మందులు, సిబ్బంది, కావలసిన పరికరాలు అందించలేకపోతున్నారు. పేదవారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈరోజు మద్యం మీద వేల కోట్ల రూపాయల ఆదాయం రాబడుతున్నారు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: మీరు నిరసన తెల్పండి. You are on a protest. You know the Rules very well.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: మద్యం మీద ఉన్న శ్రద్ధ వైద్యం మీద ఉంటే ప్రజలయొక్క ఆరోగ్యం చాలావరకు కాపాడటానికి అవకాశం ఉంటుంది. ఆవిధంగా ప్రజల ఆరోగ్యం కాపాడే విషయంలో ప్రభుత్వం ఫెయిల్ అయినది కాబట్టి, మంత్రిగారు, గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన సమాధానంలో అటువంటి హామీ రాలేదు కాబట్టి ఈ వైఖరిని నిరసిస్తూ మా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా సి.పి.ఐ.(ఎమ్) పార్టీకి చెందిన గౌరవసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు.)

శ్రీ ఘంటా శ్రీనివాసరావు: అధ్యక్షా, విద్య, వైద్యం రెండు ప్రధానమైన అంశాలు. వైద్యానికి సంబంధించి రాష్ట్రప్రభుత్వం తరపున ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాము, ఎన్నో కోట్లు ఖర్చుపెడుతున్నాము, హాస్పటల్స్‌ను అభివృద్ధి చేస్తున్నాము, పనితీరు మెరుగవుతుందని చెపుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితి సత్యదూరంగా ఉన్నది. మా విశాఖ జిల్లాల్లో ఏజన్సీ ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి. ఆంత్రాక్స్, డయేరియా, మలేరియా, డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ వంటి జ్వరాలు వస్తున్నప్పటికీ రిపోర్ట్ అవుతున్నవి చాలా తక్కువ. చాలా ప్రాంతాలలో జ్వరాలు, మరణాలు రిపోర్ట్ కావటంలేదు. ఏజన్సీ ప్రాంతాలలో జ్వరంలేని గ్రామం, మరణంలేని మండలం చూపించలేము. అంత తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉన్న ఆ ప్రాంతాలలో మా పార్టీ అధ్యక్షులు చిరంజీవిగారు కూడా స్వయంగా పర్యటించారు. అస్సాంవంటి చిన్నచిన్న ఈశాన్య రాష్ట్రాలకు బెస్ట్ పెర్ఫార్మింగ్ స్టేట్ అవార్డ్స్ వచ్చాయి. హెల్త్‌కు సంబంధించిన విషయంలో రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాలకు కూడా అవార్డ్స్ వచ్చాయి. కాని ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి చూస్తే కేంద్రంనుండి వచ్చిన గ్రాంట్స్‌ను కూడా ఖర్చుపెట్టుకోలేకపోవటం చాలా శోచనీయం. దీనిపై ప్రజారాజ్యం పార్టీ ప్రొటెస్ట్ తెలియచేస్తోంది.

(ఈ సందర్భంగా గౌరవసభ్యులు శ్రీ ఘంటా శ్రీనివాసరావు వారికి కేటాయించిన సీటులో ఆసీనులయ్యారు.)

శ్రీ జి. కిషన్‌రెడ్డి(అంబర్‌పేట): రాజ్యాంగంలో పొందుపరచిన ప్రాథమిక హక్కులలో హెల్త్ చాలా ప్రధానమైనది. ఈరోజు రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పేరుతో ప్రభుత్వ ఆసుపత్రులను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు కనీస సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులుపడుతున్నాయి. నేను ఏ జిల్లా టూర్‌కు వెళ్లినప్పటికీ అక్కడ ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి విజిట్ చేయాలనే ఖచ్చితమైన నిర్ణయం తీసుకుని జిల్లా కేంద్రాలు, అసెంబ్లీ కేంద్రాలలో ప్రభుత్వ ఆసుపత్రులను విజిట్ చేస్తున్నాను. చాలా దయనీయమైన పరిస్థితులు అక్కడ ఉన్నాయి. నెలల తరబడి ఒకే బెడ్‌షీట్‌ను ప్రభుత్వ ఆసుపత్రుల్లో వాడుతున్నారు. కనీసం వాటిని వాష్‌చేసే పరిస్థితి లేదు. సానిటేషన్, నిధులు, క్వాలిటి మందులు, డాక్టర్స్ విషయాలే కాకుండా సకాలంలో రోగులకు మందులు ఇచ్చే విషయంలో కూడా చాలా ఇబ్బందులు జరుగుతున్నాయి. ప్రభుత్వ వైఫల్యం చాలా స్పష్టంగా కనపడుతున్నది. రాజీవ్ ఆరోగ్యశ్రీ ఇచ్చాము కాబట్టి ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నా ఒకటే లేకపోయినా ఒకటే అనే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉన్నట్లు కనపడుతున్నది. ప్రభుత్వ ఆసుపత్రులను కూడా పటిష్టపరచాలి. కనీస సౌకర్యాలు అక్కడ కల్పించాలి. జిల్లా కేంద్రాలలో ఉన్న డిస్ట్రిక్ట్ ఆసుపత్రులను ప్రక్షాళనచేసి అన్ని రకాల ఆపరేషన్స్ అక్కడే చేసే సౌకర్యం కల్పించాలి. గుండెజబ్బులకు సంబంధించి పరీక్షించే ప్రాథమికంగా ఉండే డాక్టర్లు అక్కడ లేరు, విభాగాలు లేవు. జిల్లా కేంద్రాలలో కూడా ఎవరైనా రోగికి హార్ట్ ప్రాబ్లమ్‌వస్తే ఖచ్చితంగా

ప్రైవేట్ హాస్పటల్‌కే వెళ్లాలనే రీతిలో ప్రభుత్వం వ్యవహారం చేస్తుంది. కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులను సక్రమంగా వినియోగించుకోవటం, బడ్జెట్‌లో హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు కేటాయించిన నిధులు పూర్తిగా ప్రైవేట్ ఆసుపత్రులకు ధారపోయటం కోసం కాకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో సౌకర్యాలను మెరుగుపరిచే కార్యక్రమం చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గత అనేక సంవత్సరాలుగా చర్చ జరుగుతున్నప్పటికీ రాజీవ్ ఆరోగ్యశ్రీ వచ్చిన తరువాత ప్రభుత్వ ఆసుపత్రులను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా భారతీయ జనతా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాను.

(ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీకి చెందిన గౌరవసభ్యులు శ్రీ జి. కిషన్‌రెడ్డి సభనుండి వాకౌట్ చేశారు.)

శ్రీ దానం నాగేందర్: అధ్యక్షా, చాలా దురదృష్టకరం. స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ రాష్ట్రం ఆరోగ్య రాష్ట్రంగా ఉండాలని, మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే దృఢ సంకల్పంతో రూ.3,800 కోట్లు ఆనాడు బడ్జెట్‌లో పెట్టటం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి రోశయ్యగారు 2010-11 బడ్జెట్‌లో రూ.4,200 కోట్లు పెట్టటం జరిగింది. పెద్దలు జయప్రకాష్ నారాయణగారు అన్ని రంగాలలో నిపుణులు. చాలా సబ్జక్ట్‌లలో వారికి నాలెడ్జ్ ఉంది. నిర్మాణాత్మకమైన సజెషన్స్ ఇచ్చినప్పుడు ఆషామాషాగా తీసుకోవద్దని వారు అన్నారు. Sir, we will definitely welcome your constructive suggestions. They are well taken Sir. ఆరోగ్యశ్రీకి సంబంధించి భారతదేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని one of the best schemes. ఇది కేవలం మన రాష్ట్రంలోనే కాదు ప్రపంచ దేశాలవారు హర్షించారు. ఈ ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టినప్పుడు అన్ని రాష్ట్రాలవారు, అన్ని దేశాలవారు హర్షించారు. I remember very well that when I was in Delhi along with our late Chief Minister Sri Y.S. Rajasekhara Reddy garu, both of us went to Vignan Bhawan. At that time, the then Chief Minister of Maharashtra Sri Vilasrao Deshmukh was present there. He asked our late Chief Minister ఈ ఆరోగ్యశ్రీ ఏమిటి, మీరు ఎలా పెట్టారు, how are you going to meet the expenditure అని అడిగారు.

ఉ.10.30

Where there is a will, there is a way అని అప్పటి ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు చెప్పారు. ఆ రకంగా ఈ కార్యక్రమం ప్రారంభించడంతో ఇతర రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శంగా తీసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అంటువ్యాధులు ప్రబలినపుడు కూడా తగిన చర్యలు తీసుకుంటున్నాం. ఉదాహరణకు రాష్ట్రంలో స్వైన్‌ఫ్లూ మొదటి కేసు బయటపడినపుడు దానిని నిర్మూలించడానికి, అరికట్టడానికి మన రాష్ట్రం తీసుకున్న చర్యలవలన భారతదేశంలోనే మన రాష్ట్రం ఒక రోల్ మోడల్‌గా నిలచింది. ఆరోగ్యశ్రీ పథకం దుర్వినియోగమవుతున్నదని, కార్పోరేట్ ఆసుపత్రులు ప్రభుత్వధనాన్ని దోచుకుంటున్నాయని అంటున్నారు. Definitely we will initiate action on those institutions. ఈ సందర్భంగా నేను కేటగారికల్‌గా అస్యూరెన్స్ ఇస్తున్నాను. రాష్ట్రంలో ఆశ కార్యకర్తలు సుమారు 70,700 మంది ఉన్నారు. వారికి వేతనం ఎంత ఇస్తున్నారని గౌరవసభ్యులు అడిగారు. వారికి నెలకు ఆరు వందల రూపాయలు ఇస్తున్నాం. వారి పెర్ఫార్మెన్స్ బాగుంటే, వారు బాగా విధులు నిర్వహిస్తుంటే, గ్రామాల్లో ఆరోగ్యపరమైన సమస్యలు ఉత్పన్నమైన వెంటనే ఆరోగ్యశాఖ దృష్టికి తీసుకొచ్చిన వారికి తగిన ప్రోత్సాహకం ఇస్తున్నాం. మిత్రులు కిషన్‌రెడ్డిగారు, రంగారెడ్డిగారు ఆరోగ్యశ్రీ గురించి మాట్లాడారు. ఇంతకు ముందు గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ విద్య , వైద్య,

ఆరోగ్య రంగాలకు సరైన కేటాయింపులు చేయలేదని చెప్పడం కేవలం ప్రజల దృష్టిని మళ్లించడానికి, రాజకీయం చేయడానికి చేస్తున్నట్లు కన్పిస్తుంది. రాష్ట్రం నూటికి నూరు శాతం ఆరోగ్యంగా ఉందని నేను చెప్పడంలేదు. ఇంకా చేయవలసిన అవసరం ఎంతో ఉంది. ఎక్కడెక్కడ ఆరోగ్యపరమైన సమస్యలు తరచుగా తలెత్తుతున్నాయో ఆయా ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన గురుతరమైన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆరోగ్యశాఖలోని సిబ్బంది ఎక్కడైనా నిర్లక్ష్యం వహించినట్లు తెలిస్తే వారిమీద తప్పకుండా చర్యలు తీసుకుంటున్నాం. మొన్ననే మా శాఖ కార్యదర్శి ఏజెన్సీ ప్రాంతానికి స్వయంగా వెళ్లారు. నేను కూడా ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించాను. ఏజెన్సీ ప్రాంతంలో మా శాఖ కార్యదర్శి పర్యటించి ఎక్కడెక్కడ సిబ్బంది తక్కువగా ఉన్నారో తెలుసుకొని, సిబ్బందిలో నిర్లక్ష్యం వహించినవారిని across the table సస్పెండ్ చేయడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతం నూటికి నూరు శాతం ఆరోగ్యంగా ఉందని, అక్కడ ఆరోగ్య సమస్యలు లేవని నేను చెప్పడంలేదు. అక్కడ అవగాహనా క్యాంపులు నిర్వహించవలసిన అవసరముంది. ఏజెన్సీ ప్రాంతంలో తరచుగా వస్తున్న వ్యాధులపట్ల సరైన అవగాహన లేకపోవడం, వారికి సరైన పౌష్టికాహారం అందకపోవడంవలన వాటిని అధిగమించడానికి పలు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అపోజిషన్ లీడర్‌గారు మాట్లాడినందుకు వారిని నేను విమర్శించడంలేదు. మీకు ఉన్న చిత్తశుద్ధి చెప్పడానికి మాత్రమే ప్రయత్నం చేస్తున్నాను. తొమ్మిది సంవత్సరాల వారి పరిపాలన కాలంలో చివరి సంవత్సరం అనగా 2003-04లో వైద్య, ఆరోగ్యశాఖకు కేవలం వెయ్యి కోట్లు మాత్రమే కేటాయించారు. ఎనిమిది కోట్ల జనాభా ఉన్న మన రాష్ట్రంలో ఈ రంగానికి మీరు కేటాయించిన మొత్తం చూస్తుంటే, ప్రస్తుతం మీరు వారిపట్ల మీకు కన్సర్న్ ఉన్నట్లు చెప్పడం చాలా బాధాకరం. అపుడు మీరు వెయ్యి కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించి ఇపుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజల దృష్టిని మళ్లించడానికి మీరు ప్రయత్నిస్తున్నారు. మీరు వారి సమస్యలపట్ల దృష్టి కేంద్రీకరిస్తున్నారని మీరు విశ్వసిస్తుంటే అది కేవలం మీ అవివేకం, భ్రమ అవుతుంది. రాజశేఖరరెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రంగానికి 3800 కోట్ల రూపాయలు కేటాయించగా, ప్రస్తుత సంవత్సరం గౌరవ ముఖ్యమంత్రిగారు 4200 కోట్ల రూపాయలు కేటాయించారు. భారతదేశంలో ఏ రాష్ట్రమూ చేయనంతగా ఆంధ్రప్రదేశ్ తీసుకొంటున్న ప్రతి కార్యక్రమం గురించి ఈ సందర్భంగా మనవి చేయదలచుకున్నాను. ఈ రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీలకు వారి ఆర్థిక పరిస్థితి దృష్ట్యా మెరుగైన వైద్య సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారని, వారికి కూడా మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వ ఆసుపత్రులను కూడా కార్పోరేట్ స్థాయిలో అభివృద్ధి చేయడానికి మేం ప్రయత్నం చేస్తున్నాం. అందుకు మీ అందరి సహకారం అవసరం. ఇలాంటి కార్యక్రమాలను దయచేసి రాజకీయం చేయవద్దని నేను గౌరవసభ్యులను కోరుతున్నాను. ప్రతిపక్ష నాయకులు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. మీరు అధికారంలో ఉన్నప్పుడు శాఖకు ఎంత బడ్జెట్ కేటాయించారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎంత బడ్జెట్ కేటాయించిందో తెలుసుకోవాలని కోరుతున్నాను. ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించే ప్రశ్నే ఉత్పన్నం కాదు. రాష్ట్ర ప్రజానీకానికి మెరుగైన ఆరోగ్యం అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని మీద్వారా మనవి చేస్తున్నాను.

## రాజమండ్రి వ్యవసాయ మార్కెట్‌లో శీతల గిడ్డంగి

ప్రశ్న నెం. 25(2456)

SRI R. SURYA PRAKASH RAO (RAJAHMUNDRY CITY)- Will the Minister for Marketing be pleased to state :

a) Whether it is a fact that farmers are facing severe hardships due to lack of Infrastructure and middlemen in the Rajhmundry Agricultural Market Committee;
b) if so, the steps to be taken by the Government in this regard;
c) whether there is any proposal to set up a Cold Storage in the said market; and
d) if so, the details thereof?

MINISTER FOR MARKETING AND WAREHOUSING (SRI C. DAMODAR RAJANARSIMHA ):

a) No Sir,
**b)** Does not arise.
**c)** There is no such proposal to establish any old Storage by the Government or Agricultural Market Committee.
**d)** Does not arise.

శ్రీ రౌతు సూర్యప్రకాశరావుః అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు, ఆ ప్రతిపాదన ఏదీ లేదు, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని చెప్పారు. ఇవాళ మార్కెటు యార్డుల నిర్వహణ సరిగా లేకపోవడమే ధరల పెరుగుదలకు ప్రధాన కారణమవుతుంది. గౌరవ మంత్రిగారు అందుకు సమాధానం చెబుతూ ఏమీ లేదని అంటున్నారు. అలా చెప్పడం కరెక్ట్ కాదు. మంత్రిగారిని రాజమండి మార్కెట్ యార్డును సందర్శించమని నేను గతంలో రెండు సార్లు కోరడం జరిగింది. ప్రధానంగా రాజమండ్రి మార్కెట్ యార్డుకు నాలుగు నియోజకవర్గాలలోని గ్రామాలనుంచి వ్యవసాయదారులు తమ ఉత్పత్తులను తీసుకొస్తుంటారు. ఈ యార్డు 12 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. అక్కడి అధికారుల నిర్లక్ష్యం వల్ల యార్డులో మౌలిక సౌకర్యాలు కల్పించలేకపోవడంవల్ల ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలతో అస్తవ్యస్తంగా, దుర్భరమైన పరిస్థితుల్లో ఉంది. అలాగే అవసరమైన షెడ్లు లేకపోవడంవలన నాలుగు నియోజకవర్గాలలోని గ్రామాలలో ఆయా సీజన్లలో పండే పండ్లను లారీలద్వారా తీసుకొచ్చి బయట రోడ్లమీద పెట్టి అమ్ముకుంటున్నారు. ఉత్పత్తులను ఎండ, వాన నుంచి కాపాడుకోవడానికి సరైన షెడ్లు లేకపోవడంతో తాటాకు పందిళ్లు వేసుకొంటున్నారు. లారీలలో తీసుకొచ్చిన ఉత్పత్తులను లోపలకు తీసుకెళ్లడానికి వీలులేకపోవడంతో మార్కెటు యార్డును పూర్తిగా ఉపయోగించుకోలేని పరిస్థితి ఉంది. ప్రధానంగా రైతులకు అవసరమైన సమాచారం అందించేందుకు ఇన్ఫర్మేషన్ సెంటర్ ఉంది కానీ అది నిరుపయోగంగా ఉంది. వివిధ ప్రాంతాల్లో ఉన్న రేట్లు తెలుసుకోవడానికి కూడా వీలులేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానమైన రాజమండ్రి మార్కెట్ యార్డులో సరైన నిర్వహణ లేకపోవడంతో అక్కడ పూర్తిగా దళారుల చేతుల్లోకి వెళ్లడంతో రైతులు పండించిన ఉత్పత్తులు వారి చేతులోకి వెళుతున్నది. మంత్రిగారు సమాధానమిస్తూ శీతల గిడ్డంగులు నిర్మి ంచే ఆలోచన లేదని చెప్పారు. కనీసం ప్రైవేట్‌వారికి అనుమతించే ఆలోచన అయినా చేయమని కోరుతున్నాను. రైతుబంధు పథకం కింద ఎంత రుణం ఇచ్చారు, రైతు బంధు పథకంద్వారా ఎంతమందికి లోన్లు ఇచ్చారో కూడా చెప్పవలసిందిగా మంత్రిగారిని అడుగుతున్నాను. అలాగే మార్కెట్ యార్డుల్లో రైతు బజార్లు నిర్మించే ఆలోచన ఉందా? గౌరవ మంత్రిగారు ఈ శాఖను చేపట్టిన తరువాత ఎన్ని రైతు బజార్లు నిర్మించారు? మార్కెట్ యార్డుల్లో తగినంత సిబ్బంది లేకపోవడంతో సరైన పర్యవేక్షణ కొరవడడం వలన రేట్లు పెరగుతున్నాయి. గిరిజన ప్రాంతాలైన రంపచోడవరం తదితర ప్రాంతాలనుంచి తేనె, తదితర గిరిజన ఉత్పత్తులను తీసుకొచ్చిన గిరిజనులు వాటిని నిల్వచేసుకోవడానికి తగిన కోల్డ్ స్టోరేజ్ లేక చాలా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. గిరిజన ప్రాంతాలలో సరైన రోడ్లు లేకపోవడంతో వారి

ఉత్పత్తులను తరలించడానికి లారీలు రాకపోవడంతో కూడా వారు ఇబ్బంది పడుతున్నారు. గిరిజన ప్రాంతాల్లో ఇంటర్నల్ రోడ్లు నిర్మించడానికి మీశాఖ నుంచి ఏమి చర్యలు తీసుకొంటున్నారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ సి.దామోదర రాజనర్సింహ: అధ్యక్షా, గౌరవసభ్యులు సూర్యప్రకాశరావుగారు రాజమండ్రిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో మౌలిక సదుపాయాలు లేవని, వాటిని కల్పించాలని సభద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా రాజమండ్రి వ్యవసాయ మార్కెట్ యార్డులో కనీస వసతులు అంటే office building, four godowns, internal CC roads, market yard electrification, public toilets, 29 shops, CC pavements, soil testing lab, grading and training centres, weighing shops, overhead tank, compound wall ఉన్నాయి. దానికితోడు ఇంకా కొన్ని మౌలిక సదుపాయాలు కావాలని గౌరవసభ్యులు కోరుతున్నారు. ప్రధానంగా షెడ్లు కావాలని, ఇన్ఫర్మేషన్ సెంటర్ యాక్టివ్‌గా లేనందున ఉపయోగంలోకి తేవాలని, దళారుల వ్యవస్థను నిర్మూలించాలని కోరారు. రాజమండ్రి మార్కెట్ యార్డులో ఏమేమి వసతులు అవసరమున్నాయో, ఆ వసతులను ఏర్పాటుచేస్తామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. రెండో అంశంగా శీతల గిడ్డంగుల నిర్మాణం గురించి అడిగారు. శీతల గిడ్డంగులను ప్రభుత్వం నిర్మించడంలేదని తెలియజేస్తున్నాను. అందుకు అవసరమైన భూమిని మాత్రం ప్రభుత్వం కేటాయిస్తుంది. Subject to the availability of land ఒకవేళ ఔత్సాహికులు ఎవరైనా ముందుకు వచ్చి కోరితే ప్రభుత్వం పరిశీలిస్తుందని మీద్వారా తెలియజేఈస్తున్నాను. రైతు బంధ పథకం గురించి సమాచారం అడిగారు. ప్రస్తుతం ఆ సమాచారం నావద్ద లేదు. ఆ సమాచారాన్ని గౌరవసభ్యులకు తరువాత తెలియజేస్తాను. అదే విధంగా కొత్త రైతు బజార్ల ప్రతిపాదనలు ఉన్నాయా అని అడిగారు. సుమారు తొమ్మిది రైతు బజార్లు ప్రతిపాదనలో ఉన్నాయి. వాటికి అవసరమైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ గానీ, జిల్లా యంత్రాంగం గానీ గుర్తించి కేటాయిస్తే అప్పుడు రైతు బజార్లు ఏర్పాట్లుచేస్తామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.10.40

## రంపచోడవరంలో పాలిటెక్నిక్ కాలేజి

ప్రశ్న నెం.26(2332)

సర్వశ్రీ కె.కాశీవిశ్వనాధ వీర వెంకట సత్యనారాయణ రెడ్డి (రంపచోడవరం)- గౌరవనీయులైన న్యాయ,కోర్టులు, సాంకేతిక విద్య, ఐటిఐల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలో వున్న ఐటిఐలు, పాలిటెక్నిక్ కళాశాలల సంఖ్య ఎంత ;

ఆ) తూర్పుగోదావరి జిల్లా, రంపచోడవరం నియోజక వర్గంలో సదరు కళాశాలలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా ;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకునే చర్యలేమిటి ?

**న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్య, ఐటిఐ శాఖ మంత్రి ( శ్రీ మోపిదేవి వెంకటరమణారావు ) :**

అ) రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలో 10 ప్రభుత్వ ఐటిఐలు, 3 ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు, 2 ప్రయివేటు పాలిటెక్నిక్ కళాశాలలు వున్నాయి.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె.కాశీవిశ్వనాథ వీర వెంకట సత్యనారాయణ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు రంపచోడవరం నియోజక వర్గంలోని మా ఏజెన్సీలో ఐటిఐ కాలేజీ గానీ, పాలిటెక్నిక్ కాలేజీ గానీ లేదు. కనీసం అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ అయినా ఇవ్వవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే గిరిజన విద్యార్థులు టెన్త్‌క్లాస్ అయిన తరువాత కాకినాడకు గానీ వేరోచోటకు గానీ వెళ్లి చదువుకోవలసి వస్తున్నది. మా రంపచోడవరం ఏరియాలో చాలా మంది గిరిజన విద్యార్థులకు పాలిటెక్నిక్ కాలేజీ గానీ, ఐటిఐ కాలేజీ గానీ పెట్టినట్లైతే చాలా ఉపయోగకరంగా ఉంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మోపిదేవి వెంకట రమణారావు : అధ్యక్షా, ఇప్పటికే రాష్ట్రంలో బహుశా భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా గడచిన రెండు సంవత్సరాల్లో 49 పాలిటెక్నిక్ కాలేజీలు ప్రారంభించడం జరిగింది. అందులో తూర్పుగోదావరి జిల్లాలో మూడు పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగింది. వాటితోపాటుగా ఇప్పటికే ప్రైవేట్ మేనేజిమెంటు క్రింద మూడు, ప్రైవేటు మేనేజిమెంటు క్రిందనే 7 ఇంజనీరింగ్ కాలేజీల్లో రెండవ షిఫ్టు క్రింద పాలిటెక్నిక్ కోర్సులు నిర్వహించబడుతున్నాయి. ఇప్పటికే దాదాపుగా రాష్ట్రంలో ఉన్న పరిస్థితి దృష్ట్యా డిప్లమా కోర్సులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఇన్ని పాలిటెక్నిక్ కాలేజీలను ప్రభుత్వం ప్రారంభించినప్పటికీ కూడా గౌరవ సభ్యులు అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటు చేయాలని అడుగుతున్నారు కానీ అలాంటి ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో లేదు. గౌరవ సభ్యులు అవసరం దృష్ట్యా అలాంటి ప్రతిపాదన ఏదన్నా పంపించినట్లైతే ప్రభుత్వం పరిశీలన చేసి అవసరమైతే దాన్ని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

ప్రశ్న నెం. 27(2439)

MR. DEPUTY SPEAKER: Q.NO.27(2439) is postponed at the request of the Members.

## మార్కెటింగ్ శాఖకు బకాయిలు

ప్రశ్న నెం.28(2343)

SRI PEEDIKA RAJANNA DORA(SALUR) - Will the Minister for marketing be pleased to state

a) Whether it is a fact that the amounts due to the Marketing Department from various private Organizations and Government Departments, are getting accumulated;
b) If so, the district-wise details thereof, and
c) The steps being taken by the Government for immediate collection of dues?

MINISTER FOR MARKETING (SRI C.DAMODAR RAJANARSIMHA):

a) Yes. Sir. Only from the Cooperatives and not Private Organisations.
b) Statement showing the dues to the Marketing Department.

| Sl.No | Name of the District. | Amount (Rupees in Lakhs) |
|---|---|---|
| 1. | Adilabad | 700.00 |
| 2. | Chittoor. | 150.00 |
| 3. | East Godavari | 1600.00 |

| | | |
|---|---|---|
| 4. | Guntur | 350.00 |
| 5. | Rangareddy | 500.00 |
| 6. | Karimnagar | 300.00 |
| 7. | Khammam | 600.00 |
| 8. | Krishna | 1150.00 |
| 9. | Kurnool | 325.00 |
| 10. | Mahboobnagar | 100.00 |
| 11. | Medak | 100.00 |
| 12. | Nalgonda | 250.00 |
| 13. | Nellore | 150.00 |
| 14. | Nizamabad | 100.00 |
| 15. | Prakasam | 275.00 |
| 16. | Srikakulam. | 250.00 |
| 17. | Visakhapatnam. | 100.00 |
| 18. | Warangal. | 650.00 |
| 19. | West Godavari. | 1425.00 |
| 20. | From Central Market Fund C.M.F. | 650.00 |
| | Grand Total | 9725.00 |

c) The concerned Departments are being persuaded for repayment of the dues.

శ్రీ పీడిక రాజన్నదొర : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు అన్ని ప్రశ్నలకు అవును అని సమాధానం చెప్పారు. ముఖ్యంగా మార్కెటింగ్ శాఖ ముఖ్య విధి క్రయ విక్రయాలపై సెస్సును వసూలు చేయడం. అలాగే ఈ సెస్సు వసూలు చేసేటప్పుడు ప్రైవేటు సంస్థలపై మెతక వైఖరి, ప్రభుత్వ సంస్థలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దానికి ఉదాహరణగా ఈరోజు సుమారు రూ.9,765 లక్షల బకాయిలు కూడా జిల్లా వారీగా సభకు సమర్పించారు. ఇవన్నీ పరిశీలిస్తే సెస్సు వసూలు చేయడానికి సంస్థలోని అధికారులు తగిన కృషి చేస్తున్నట్లు కనిపించడం లేదు. అలాగే కొన్ని నోటిఫైడ్ కమోడిటీస్ మీద కూడా సెస్సు వసూలు చేయడానికి ఉన్నత న్యాయస్థానం అవకాశం ఇచ్చింది. అలాగే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు డిపార్టుమెంటు కూడా ఇన్ని బకాయిలు పేరుకు పోయాయి కాబట్టి ఇవన్నీ వసూలు చేయమని కోరడం జరిగింది. ఎందుకంటే ఎంత ఎక్కువ సెస్సును వసూలు చేస్తే ఆ సెస్సును గోదాము నిర్మాణాలకు, షెడ్డులకు, రైతులకు విశ్రాంతి భవనాలకు, ఏఎంసీ ద్వారా లోన్లు ఇవ్వడానికి, రోడ్ల నిర్మాణానికి మొదలైన వసతులు కల్పించడానికి అవకాశం లభిస్తుంది. అందుకే గౌరవ మంత్రిగారికి తమరి ద్వారా మనవి చేస్తున్నాను, ఈ సెస్సు వసూలు చేయడానికి మొండి బకాయిలను కూడా డిమాండ్ల ద్వారా వసూలు చేయాలని కోరుతున్నాను. వ్యవసాయ మార్కెటింగ్ సంస్థలకు వసతులు ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏమన్నా ఉందా? విజయనగరం జిల్లాలోని సాలూరు నియోజక వర్గంలో రైతులకు, మౌలిక సదుపాయాలను కల్పించే ఆలోచన ఏమన్నా ఉందా అని అడుగుతున్నాను. ఎందుకంటే మాది పూర్తిగా గిరిజన ప్రాంతం. రెండు నియోజక వర్గాల పరిధిలో మా మార్కెటింగ్ సంస్థ ఉన్నది. కాబట్టి ఈ ప్రతిపాదనలు పరిశీలించి వీటికి మంత్రి గారు స్పందిస్తారని కోరుకుంటూ, బకాయిలన్నీ త్వరితగతిన వసూలు చేసి మౌలిక సదుపాయాలకు వినియోగించాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సి.దామోదర రాజనర్సింహ : అధ్యక్షా, మార్కెటింగ్ శాఖకు సంబంధించి ఏఎంసీ నిధులు గానీ, సిఎం ఎఫ్ నిధులు గానీ ప్రధానంగా రైతులకు సంబంధించి ప్రభుత్వ పరంగా మార్పిడి గానీ, ఆబ్కాబ్ గానీ, హార్టికల్చర్ గానీ, ఆయిల్ ఫీల్డు గానీ, లేదా ఇతర కోఆపరేట్ సంస్థలు గానీ వీటన్నింటి ద్వారా ఫెర్టిలైజర్స్ సప్లై గానీ, Reimbursement of interest loan taken by the Cooperative institution, market

intervention, drought relief assistance, Transportation వీటన్నింటికి ఈ నిధులను వెచ్చిస్తున్నాము. రూ.97 కోట్ల 75 లక్షల రూపాయలు దాకా ఈ సంస్థల ద్వారా మార్కెటింగ్ సెస్సు రావలసి ఉంది. ఈ నిధులన్నీ వసూలు చేసే కార్యక్రమంలో ప్రభుత్వం నిమగ్నమై ఉంది. బేసిక్ ఫెసిలిటీస్‌కు సంబంధించి విజయనగరం లోని సాలురు మాత్రమే కాకుండా రాష్ట్రంలో ఎక్కడైతే బేసిక్ ఫెసిలిటీస్ కావాలో అవన్నీ ఏర్పాట్లు చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

ప్రశ్న నెం. 29(2355)

MR. DEPUTY SPEAKER: Q.NO. 29(2355) is postponed at the request of the Members.

## ప్రకటన

MR. DEPUTY SPEAKER: All the papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

A copy of the G.O.Ms.no.43, Industries and Commerce (Tex.) Department, dated 12-5-2010 as required under Sec. 6 of the Andhra Pradesh Relief Undertakings (Special Provision ) Act, 1971.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

## నెల్లూరు మేలురకం బియ్యానికి మద్దతు ధర

ప్రశ్న నెం. 30 (2375)

సర్వశ్రీ పి.వెంకట రత్నయ్య(సూళ్లూరుపేట), డి.నరేంద్ర కుమార్, పి.పుల్లా రావు(చిలకలూరిపేట), అంబటి బ్రాహ్మణయ్య(అవనిగడ్డ), కె.నారాయణ రెడ్డి (మార్కాపురం)– గౌరవనీయులైన ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) నెల్లూరు మేలు రకం బియ్యం సాగును ప్రభుత్వం ప్రోత్సహించిన విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఈ మేలు రకం బియ్యాన్ని ఎన్ని హెక్టార్లలో సాగు చేయడమయింది ; వాటి జిల్లా స్థాయి వివరాలేమిటి ;

ఇ) సదరు బియ్యాన్ని కనీసం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయని విషయం కూడ వాస్తవమేనా ;

ఈ) నెల్లూరు మేలు రకం బియ్యం కొనుగోలును పెంచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):**

అ) అవునండీ.

ఆ) నెల్లూరు మేలు రకం బియ్యం సాగుచేసిన హెక్టార్ల సంఖ్య, జిల్లా వారీ వివరాలను పట్టిక రూపంలో సభా

సమక్షంలో వుంచడమయింది.

వివరణ

2009 ఖరీఫ్, 2009–10 రబీ కాలాల్లో నెల్లూరు మేలు రకం బియ్యపు రకం సాగు జిల్లాల వారీ వివరాలను తెలిపే వివరణ.

**2009 ఖరీఫ్**

| వరుస సంఖ్య | జిల్లాలు | హెక్టార్లలో విస్తీర్ణం |
|---|---|---|
| 1. | ప్రకాశం | 1803 |
| 2. | నెల్లూరు | 35522 |
| 3. | కర్నూలు | 28350 |
| 4. | చిత్తూరు | 590 |
| 5. | కడప | 2430 |
| | మొత్తం | 68695 |

**2009-10 రబీ**

| వరుస సంఖ్య | జిల్లాలు | హెక్టార్లలో విస్తీర్ణం |
|---|---|---|
| 1. | తూర్పు గోదావరి | 9652 |
| 2. | గుంటూరు | 71618 |
| 3. | ప్రకాశం | 22412 |
| 4. | నెల్లూరు | 77896 |
| 5. | కర్నూలు | 5833 |
| 6. | చిత్తూరు | 1071 |
| 7. | నల్గొండ | 26063 |
| 8. | మహబూబ్ నగర్ | 25944 |
| | మొత్తం | 2,40,489 |

ఇ) లేదండీ.

ఈ) i) రైతుల కష్టాలను తగ్గించే ఉద్దేశంతోనూ తక్కువ ధరకు అమ్మేటటు వంటి పరిస్థితి నుండి వారిని కాపాడే ఉద్దేశంతోను ఎన్ఎల్ఆర్ – 34449 (నెల్లూరు మేలు రకం) రకం ధాన్యానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాన్ని 5 శాతం వరకు స్పెసిఫికేషన్ల సడలింపును కోరింది. అయితే పూర్తి విలువ తగ్గింపుతో లెవీ ముడి ధాన్యం పై పాడైపోయిన, సూక్ష్మంగా పాడైపోయిన ధాన్యంతో పాటు కొద్దిగా పాడైన ధాన్యాల పై 4 శాతం వరకు మాత్రమే స్పెసిఫికేషన్లలో సడలింపులు చేస్తూ కేంద్ర

ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

ii) మరపట్టించిన ఈ ధాన్యంలో కొన్ని సందర్భాలలో 4 శాతం కంటే ఎక్కువ పాడైపోయిన/రంగు లేని బియ్యంగా వున్నందున ధాన్యం పై కనీస మద్దతు ధరను కల్పించే ఉద్దేశంతో ఎవరైతే ఈ ధాన్యాన్ని కొనుగోలు చేస్తారో అట్టి మిల్లర్లు ఈ రకం ధాన్యాన్ని రాష్ట్రం లోపల తరలించడానికి , ఉప్పుడు బియ్యాన్ని రాష్ట్రం లోపల, ఆవల తరలించడానికి అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 06.04.2010

తేదీన

ఉత్తరువులను జారీ చేసింది. పాడైపోయిన, సూక్ష్మంగా పాడైపోయిన ధాన్యంతో పాటు కొద్దిగా

పాడైన

ధాన్యాల పై సడలించిన 4 శాతం స్పెసిఫికేషను కంటే ఎక్కువగా పాడైపోయిన ధాన్యం అంటూ ఈ ధాన్యపు ధరను బియ్యం మిల్లుల వారు తగ్గించకుండా వుండేటట్లు చూసే ఉద్దేశంతోనూ, మేలిమి కాని సగటు నాణ్యత గల ధాన్యం పై రైతులు మంచి ధరను పొందేటట్లు చూడటానికి గాను 07.04.2010 తేదీ గల జీ.ఓ.ఎం.ఎస్.నెం.17 ద్వారా పేర్కొన్న ఎఫ్.ఏ.క్యూ. స్పెసిఫికేషను పై

అధికంగా

వున్న ప్రతి 1 శాతానికి ఇప్పటికే అనుమతించిన ఎఫ్.ఏ.క్యూ. కాని రకాల పై తగ్గించిన విలువలను

నొక్కి

వక్కాణిస్తూ ఉత్తరువులను జారీ చేయడమయింది.

iii) ముడి ధాన్యంలో పాడైపోయిన/సూక్ష్మంగా పాడైపోయిన ధాన్యంతో పాటు కొద్దిగా పాడైపోయిన ధాన్యాల పై సడలించిన 4 శాతం స్పెసిఫికేషనుకు చేరే ధాన్యాన్ని దృష్టిలో వుంచుకొని ఎస్ఎల్ఆర్– 34449 రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడం కోసం గుంటూరు, నల్గొండ, ప్రకాశం, మహబూబ్ నగర్, నెల్లూరు జిల్లాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, భారత ఆహార సంస్థలు

కొనుగోలు

కేంద్రాలను కూడ తెరిచాయి.

iv) మరపట్టించిన తర్వాత విలువ తగ్గింపుతో రైతుల నుండి ఎస్ఎల్ఆర్–34449 రకాన్ని

ఎపిఎస్సిఎస్సి

లిమిటెడు, ఐకెపి గ్రూపులు కొనుగోలు చేసి, సడలించిన స్పెసిఫికేషన్లతో ఆ విధంగా కొనుగోలు

చేసిన

ధాన్యాన్ని భారత ఆహార సంస్థకు బట్వాడా చేయాలని 10.06.2010 తేదీ గల

జీ.ఓ.ఎం.ఎస్.నెం.24

ద్వారా ప్రభుత్వం ఉత్తరువులను కూడ జారీ చేసింది.

ఉ.10.50

MR. DEPUTY SPEAKER: Yes, Pulla Rao Garu on behalf of Venkata Rathnaiah Garu.

శ్రీ పి. పుల్లారావుః అధ్యక్షా, ఈ నెల్లూరు సన్నాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వమే ఎక్కువ దిగుబడులొస్తాయని, నీటి తడులు తక్కువున్నా సరిపోతాయని ప్రోత్సహించి, రైతులచేత రాష్ట్రంలో సుమారు 8 లక్షల ఎకరాల్లో ఈ నెల్లూరు (ఎన్ఎల్ఆర్) రకం ధాన్యాన్ని వేయించడం జరిగింది. ప్రభుత్వం రైతులను ప్రోత్సహించింది గాని, పండిన పంటను కొనుగోలు చేసే విషయంలో మాత్రం రైతులను నట్టేట ముంచింది. ఎందుకంటే ఈనాడు మనం చూస్తున్నాము. దాదాపు పది జిల్లాల్లో ఈ ధాన్యపు పంటను వేయడం జరిగింది. ఈ 8 లక్షల ఎకరాల్లో ఎంత దిగుబడి వచ్చింది, ఎన్ని సెంటర్లలో కొనుగోళ్లు జరుపుతున్నారు, ఇప్పటి వరకు పండిన పంటను ఎన్ని సెంటర్లు ఓపెన్ చేసి, ఎన్ని క్వింటాళ్ల ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసిందనేది మాత్రం చెప్పలేదు, మభ్యపెడుతూ వుంది. కనుక, ప్రభుత్వం ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం ఎంతనే వివరాలు కూడా సభ ద్వారా తెలియజేయాలి.

రెండవది, ఇప్పటికే ఖరీఫ్‌లో ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, చిత్తూరు మరియు కడప జిల్లాల్లో నెల్లూరు సన్నాలు వేయడం జరిగింది. రబీలో తూర్పుగోదావరి, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, చిత్తూరు, నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో వేయడం జరిగింది. ఇప్పుడు ఎఫ్‌సిఐ ద్వారా గాని, పౌర సరఫరాల సంస్థ ద్వారా గాని, ఐకెపి ద్వారా గాని ఈ ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా కేవలం ప్రైవేటు మిల్లర్లు మాత్రమే కొనుగోలు చేసే విధంగా అనుమతి ఇవ్వడం జరిగింది. అంటే 4% కు మించి వుంటే తొమ్మిది రూపాయల చిల్లర కట్ చేస్తున్నారు. ఎందుకంటే 4% వరకు మాత్రమే కొనుగోలు చేయడానికి ఎఫ్‌సిఐకి అనుమతినివ్వడం జరిగింది. తరువాత, ఈ ఐకెపి ద్వారా గాని, ఎఫ్‌సిఐ ద్వారా గాని కొనుగోళ్లు నామమాత్రంగానే జరుగుతున్నాయి. ఎందుకంటే, ముఖ్యమంత్రి గారు గుంటూరు వచ్చినపుడు ఈ విషయాన్ని వారి దృష్టికి కూడా మేము తీసుకెళ్లాం. ఆ సమయంలో మీరు కూడా వున్నారు అధ్యక్షా. కానీ, ఏర్పాటు చేస్తామన్న కేంద్రాలను ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. కేవలం నామమాత్రంగా రెండు కేంద్రాలను మాత్రమే ఏర్పాటు చేశారు. ఈనాడు ప్రభుత్వమే ప్రోత్సహించి, ఈ నెల్లూరు సన్నాలను వేయించినప్పుడు రైతుల దగ్గరున్న ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వానికి వున్న ఇబ్బందులేమిటి? కేవలం రూ.300 లేక రూ.400 కోట్ల రూపాయలు కేటాయిస్తే రైతుల దగ్గరున్న ధాన్యం నిల్వలు మొత్తం కొనుగోలు చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. కానీ ప్రభుత్వం ఎందుకు వెనకాడుతోంది? నెల్లూరు సన్నాలను వేసేంతవరకు ప్రభుత్వం బ్రహ్మాండంగా ప్రోత్సహించింది. బిపిటికి ప్రత్యామ్నాయమైన పంటని, ఎక్కువ దిగుబడి వస్తుందని ప్రోత్సహించిన ప్రభుత్వం కొనుగోళ్లు మాత్రం ఎందుకు చేయడంలేదనేది మీ ద్వారా అడుగుతున్నాను. ఇప్పటి వరకు ఈ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు సెంటర్లు ఎన్ని ఏర్పాటు చేశారు? ఎంత ధాన్యం కొనుగోలు చేశారో కూడా చెప్పాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, ఈ నెల్లూరు వెరైటీలకు సంబంధించి ప్రభుత్వ ఉద్దేశమేమంటే గత రెండు సంవత్సరాల క్రితం ఈ ప్రిఫర్డ్ వెరైటీ, సూపర్ ఫైన్ వెరైటీ ధాన్యానికి మార్కెట్‌లో ధరలు విపరీతంగా పెరిగిన పరిస్థితుల్లో, ఏదైతే నార్మల్‌గా బిపిటి గాని, సోనామసూరి గాని 5 మాసాల పంట, తక్కువ ఉత్పత్తి వచ్చేటువంటిది కాబట్టి దీని ప్రొడక్షన్ పెంచాలనే సదుద్దేశంతో అగ్రికల్చరల్ రీసెర్చ్ సెంటర్ ద్వారా ఈ వెరైటీని

ఉత్పత్తి చేసి  సరఫరా చేసిన మాట వాస్తవం. ఎందుకంటే, ఇది నాలుగు మాసాల్లో వచ్చేటువంటి పంట, అదీగాక కొంత high yielding variety కాబట్టి, ఈ ప్రిఫర్డ్ వెరైటీ ధరలను కొంచెం తగ్గించాలనేటువంటి ఉద్దేశంతో దీన్ని ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది.  దురదృష్టవశాత్తూ, దీని విషయంలో కొంత డ్యామేజ్ వచ్చిన కారణంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నార్మ్స్ ప్రకారం Raw Rice 3%, అట్లాగే Boiled Rice 4% purchase చెయ్యాలనే గైడ్‌లైన్స్ వున్నాయి. కాబట్టి, ఈ డ్యామేజీ కారణంగా రైతాంగం నష్టపోకూడదని, ఈ పండించినటువంటి రైతులెవరైతే వున్నారో వాళ్లను ఆదుకోవాలని ప్రయత్నం చేశాము. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో మొత్తం కల్టివేట్ చేసింది 2 లక్షల 40 వేల హెక్టార్లు. పండించినటువంటి ధాన్యం సుమారు 12 లక్షల క్వింటాళ్ల దాకా ఈ వెరైటీ వుంది. మొదట నెల్లూరు, ప్రకాశం, గుంటూరుకు సంబంధించి ఖరీఫ్‌లో వచ్చిన ప్రొడక్షన్ raw rice ఏదైతే వచ్చిందో దానికి సంబంధించి purchasing problem గాని, MSP problem గాని రాలేదు.

సెకండరీగా, రబీలో ఏదైతే ఇదే ధాన్యాన్ని వేయడం జరిగిందో, నార్మల్‌గా నెల్లూరు, ఒంగోలుకు సంబంధించి జనవరి, ఫిబ్రవరిలోనే హార్వెస్టింగ్ అవుతుంది. ఆ సమయంలో వచ్చినటువంటి majority products ఏవైతే వున్నాయో దానికి MSP రావడం జరిగింది. ఈ డ్యామేజీ కారణంగా రబీలో వచ్చిన బాయిల్డ్ రైస్‌కు సంబంధించి మనకు ఆ ఇబ్బంది వచ్చింది. ఎందుకంటే, ఈ ప్రిఫర్డ్ వెరైటీ అనేది మార్కెట్‌లో హై రేట్ వున్న కారణంగా Raw rice వచ్చినప్పుడు, MSP కంటే ప్రైస్ అదనంగా వుంది కాబట్టి రైతాంగానికి MSP ఈ ఎన్ఎల్ఆర్ వెరైటీలకు కూడా వచ్చింది. బాయిల్డ్ రైస్‌కు ఇబ్బంది వచ్చినప్పుడు, ప్రభుత్వ పరంగా రైతాంగానికి ఎమ్.ఎస్.పి. రావాలని చెప్పి అన్ని రకాల ప్రయత్నాలు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వంతో, గౌరవ ముఖ్యమంత్రి గారి ద్వారా శరద్ పవార్‌తో మాట్లాడించడము, ప్రధానమంత్రి గారితో మాట్లాడించడము, రాష్ట్రానికి సంబంధించిన ఎంపీలందరినీ తీసుకువెళ్లి ఈ డ్యామేజీలో అదనంగా 5% పెంచాలి లేకపోతే రైతాంగం నష్టపోతారనే ఆలోచనతో ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువచ్చి, ప్రభుత్వం దగ్గర రిలాక్సేషన్ తీసుకురావడం జరిగింది. హార్వెస్టింగ్ మొదలైన సందర్భంలోనే అత్యధికంగా నల్గొండ జిల్లాలో మేజర్ ప్రొడక్షన్ వచ్చినప్పుడు, అక్కడికెళ్లి అక్కడి ప్రజాప్రతినిధులతో కలిసి, మిల్లర్లను పిలిపించి, అధికారులను పిలిచి మీటింగ్‌లు పెట్టి, వాళ్లపైన ఒత్తిడి తీసుకువచ్చి వాళ్లతో కొనిపించే ఏర్పాటు చేశాము.  అధ్యక్షా, ఇక్కడ ఎంత పండించారు, ఎంత కొన్నారు అనంటే, జనరల్‌గా మార్కెట్ ట్రెండ్‌లో గవర్నమెంట్ ఇంటర్వీన్ అవుతుందే తప్ప, గవర్నమెంట్ మొత్తం ఉత్పత్తులు కొని వ్యాపారం చేసే కార్యక్రమం కాదు. కాకపోతే....

(ఈ దశలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు శ్రీ దూళిపాళ్ల నరేంద్ర కుమార్ 'మంత్రి గారూ..  సమస్య వచ్చినప్పుడు కొనకపోతే ఎట్లా సార్ ' అంటూ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

అధ్యక్షా.... అధ్యక్షా.... చెప్పేదేమంటే.... మీరు సగం విని రియాక్ట్ కావద్దు. దయచేసి, మొత్తం విన్న తరువాత మీరు మాట్లాడండి.

MR. DEPUTY SPEAKER : Yes, Minister Garu you continue the answer.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా... ప్రభుత్వం ఇంటర్వీనయ్యి రైతులకు నష్టం జరగకుండా...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఇప్పుడూ.. ఒక్క నిమిషం. You have an opportunity when we take up the discussion on farmers దయచేసి, ఆ సందర్భంలో మీరు మీ సమయాన్ని ఉపయోగించుకోండి. This is question Hour. Please sit down. You cannot dictate.

(తె.దే.పా. సభ్యులు శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మరియు సీపీఎం సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డి గార్లచే సభకు అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: నరేంద్ర కుమార్ గారూ... మీరు షార్ట్ డిస్కషన్ వచ్చినప్పుడు రైతుల సమస్యలను గురించి అప్పుడు మాట్లాడండి. మీరు పూర్తిగా ఈ అంశంపైన ప్రస్తావించడానికి మీకు సమయం వుంది. అప్పుడు ఉపయోగించుకోండి. దయచేసి కూర్చోండి. ఎస్.. మినిస్టర్ గారూ...

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా.. ప్రభుత్వం రైతుల గురించే వున్నదనే విషయం మీకూ, మాకే కాదు, ప్రజలందరికీ బాగా తెలుసు. దయచేసి మొదట మీరు పూర్తిగా విన్న తరువాత మాట్లాడండి. మీకు అవకాశం ఇస్తారు. మీకు అవకాశమిచ్చినప్పుడు మీరు మాట్లాడేపనైతే మాట్లాడండి. ఒక్క నిమిషమండీ.. అధ్యక్షా, రైతులకు మద్దతు ధర రావడానికి ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నది.

అధ్యక్షా, ప్రభుత్వం చేసిన ప్రయత్నాల గురించి చెబుతున్నాను. మొట్టమొదటిది, 16 ఫిబ్రవరి, 2010 లో నెల్లూరు జిల్లా కలెక్టర్ నుంచి ఈ పరిస్థితి వచ్చిందని చెప్పినప్పుడు ఇమ్మీడియట్‌గా రియాక్టయ్యి, 16 వ తారీకున కలెక్టరు గారు లెటర్ రాస్తే, 20 వ తారీకునే ఢిల్లీకి కాంటాక్ట్ చేసి దీనికి ఎగ్జంప్షన్ తీసుకురావడానికి ప్రయత్నం చేయడం జరిగింది. ఆ తరువాత, ముఖ్యమంత్రి గారు ఎంపీలను తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చి, వాళ్లు ఒప్పుకోకపోయినా కూడా ఒత్తిడి తీసుకువచ్చి ఒక్కసారి కాదు సార్, పలుమార్లు మేము కూడా ఢిల్లీకి వెళ్లాం, ఎంపీలను కూడా తీసుకువెళ్లాం. మొదట ఎగ్జంప్షన్ తీసుకురావడం జరిగింది. ఆ తరువాత, ఈ వెరైటీకి సంబంధించి లెవీ నుంచి రా రైస్‌ని, బాయిల్డ్ రైస్‌ని ఎగ్జెంప్ట్ చేస్తూ ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. మిల్లర్లు కూడా ఎఫ్‌సిఐకి మ్యాండేటరీగా ఏదైతే లెవీ రైస్ ఇవ్వాల్సో, ఆ లెవీ ఇవ్వాల్సిన అవసరం లేకుండా మీరు కొనొచ్చు, ఎక్కడైనా అమ్ముకోవచ్చనే ఎగ్జంప్షన్ ఇవ్వడం జరిగింది. బాయిల్డ్ రైస్‌కు సంబంధించి రాష్ట్రంలోనే కాకుండా, ఇతర రాష్ట్రాలకు కూడా, బై రోడ్ కూడా అమ్ముకోవడానికి పర్మిట్లు ఇచ్చే ఏర్పాట్లు చేయడం జరిగింది. అధ్యక్షా, గౌరవ సభ్యులు జూలకంటి రంగారెడ్డి గారికి తెలుసు. ఎన్నో రైతు సంఘాలతో మీటింగ్‌లు పెట్టాము, మిల్లర్లతో మీటింగ్‌లు పెట్టాము, జాయింట్ మీటింగ్‌లు పెట్టాము. వాళ్లపైన ఒత్తిడి తీసుకువచ్చి కొనిచ్చే ఏర్పాటు చేయడం జరిగింది.

ఉ.11.00

అధ్యక్షా, ఒక నల్గొండ జిల్లాలోనే 940 రూపాయలు………… ఎప్పుడైతే ప్రభుత్వం ఇంటర్‌వీన్ కాక మునుపు 800 రూపాయలు, 850 రూపాయలకు millers expect చేస్తున్నారంటే అక్కడికి వెళ్లి అధికారులను, ప్రజాప్రతినిధులను పిలిచి మాట్లాడి వారితో కొనిపించే ఏర్పాటు చేయడం జరిగింది. ఇంటర్‌వీన్ అయిన తర్వాతనే కృష్ణా జిల్లాలో కూడా 970 రూపాయల వరకు కూడా డ్యామేజ్ అనేది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

3%, 4% exemption ఇచ్చిన తర్వాత స్టేట్ గవర్నమెంట్‌కు సంబంధించి up to 10 % వరకు కూడా value cut ద్వారా exemption ఇస్తూ ఆర్డర్స్ కూడా ఇవ్వడం జరిగింది.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, ప్రభుత్వం చేసిన ప్రయత్నం గురించి చెబుతున్నాను. మార్చి 3వ తారీఖున గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు కూడా లెటర్ వ్రాయడం జరిగింది. మార్చి 27వ తారీఖున ముఖ్య మంత్రి గారిచే మాట్లాడించడం జరిగింది. ఏప్రిల్ 5వ తారీఖున ఆర్డర్‌ను తీసుకొని రావడం జరిగింది. అట్లానే ఏప్రిల్ 6వ తారీఖున గవర్నమెంట్ స్పెషల్ పర్మిట్లు కూడా ఇచ్చే కార్యక్రమం చేయడం జరిగింది. ఏప్రిల్ 7వ తారీఖున ఈ value cut ను 4 % కాదు, 10 % వరకు కూడా పెంచి ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి పర్మిషన్ లేకపోతే custom billing కూడా FCI ద్వారా కాదు, సివిల్‌సప్లయ్స్ ద్వారా, మహిళా సమాఖ్యల ద్వారా కొనడానికి ఆర్డర్స్ ఏప్రిల్ 7వ తారీఖున తీసుకొని రావడం జరిగింది.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్: అధ్యక్షా, సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ ద్వారా మీరు ఎంతకు కొన్నారో చెప్పండి.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ ద్వారా 25,000 మెట్రిక్ టన్నులు కొనేటటువంటి ఏర్పాటు చేయడం జరిగింది. గవర్నమెంట్ ఇంటర్‌వీన్ అయిన కారణంగా, ఒత్తిడులు తెచ్చిన కారణంగా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా relaxations ఇచ్చిన కారణంగా, value cut ను 10 % పెంచిన కారణంగా, ఇతర రాష్ట్రాలకు ఫ్రీగా మార్కెట్ చేసుకునేందుకు ఏర్పాటు చేసిన కారణంగా, రైతు సంఘాలతో మిలర్స్ పైన ఒత్తిడి తీసుకొని వచ్చిన కారణంగా.......... అధ్యక్షా, ఒకటి గౌరవ సభ్యులు జూలకంటి రంగారెడ్డి గారు ఇక్కడనే ఉన్నారు. స్పష్టంగా వారే చూశారు. జిల్లాకు సంబంధించినటువంటి కలెక్టర్ గాని, జాయింట్ కలెక్టర్ గాని continuous గా సెంటర్స్ ఓపెన్ చేసి కొనిపించే ఏర్పాట్లు చేయడం జరిగింది.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

25000 మెట్రిక్ టన్నులు కొనిపించే ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, ఏ రోజు ఎంత ధరకు కొన్నారు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: రంగారెడ్డి గారు దయచేసి కూర్చోండి. మంత్రి గారు మాట్లాడండి.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, మిర్యాలగూడలోని పెద్ద మార్కెట్‌లోనే సమస్య మొదలు అయింది. మార్చి నెలలో 1028 రూపాయలకు కొనడం జరిగింది. ఏప్రిల్ నెలలో 1030 రూపాయలకు కొనడం జరిగింది. సూర్యాపేటలో 1050 రూపాయలకు కొనడం జరిగింది. అట్లానే హుజూర్ నగర్‌లో 950 రూపాయలకు కొనడం జరిగింది. Lowest మే 10వ తారీఖున నిడమానూరులో 870 రూపాయల రేట్ ప్రకారం కొనడం జరిగింది. భువనగిరిలో 910 రూపాయల రేట్ ప్రకారం కొనడం జరిగింది. మల్లెపల్లి, నల్గొండలో 900 రూపాయల రేట్ ప్రకారం కొనడం జరిగింది.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మద్దతు ధర కాదు కాబట్టే, డ్యామేజ్ కారణంగా value cut ……….

MR. DEPUTY SPEAKER: Minister garu, you please answer to the question which has been asked by the Hon'ble Members. But, you need not answer all the interruptions.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, గవర్నమెంట్ రైతుకు మద్దతు ధర ఇవ్వడం కొరకు కేంద్రప్రభుత్వం పరంగా, రాష్ట్ర ప్రభుత్వం పరంగా ఇవి అన్ని కూడా relaxations తెప్పించి గవర్నమెంట్ కూడా ఇంటర్‌వీన్ అయి వీటి మూలంగా రైతాంగానికి మద్దతు ధర కల్పించే కార్యక్రమం value cut ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. Every 1% of the damage కు at the rate of 9 rupees చొప్పున 10 % damage వచ్చినా కూడా 940 రూపాయల చొప్పున కూడా కొనిపించే ఏర్పాటు జరిగింది. గవర్నమెంట్ ఇంటర్‌వీన్ అయిన కారణంగా ఈ prices తీసుకొని రావడం జరిగింది. గవర్నమెంట్ ఇంటర్‌వీన్ కాకముందు కొంత ధర తగ్గిన మాట వాస్తవమే. Ultimate గా సభ్యులను నేను కోరేదేమిటంటే రైతాంగానికి ఏదైతే preferred variety కి సంబంధించి మార్కెట్‌లో అధికంగా ధరలు పెరిగిన కారణంగా alternative గా సీడ్ డెవలప్ చేసి దినిని introduce చేయడం జరిగింది.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్: అధ్యక్షా, మీరు ఎన్ని మెట్రిక్ టన్నులు కొనడం జరిగింది?

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, 25,000 మెట్రిక్ టన్నులను ప్రభుత్వం కొనడం జరిగింది. గవర్నమెంట్ కూడా జీఓ విడుదల చేయడం జరిగింది. నష్టం వస్తే కూడా NLR variety నే ప్రభుత్వ పరంగా ఐకెపి గాని, సివిల్ సప్లయ్స్ కొన్నటువంటి వాటికి నష్టం వచ్చినా కూడా ప్రభుత్వం భరిస్తుందని, అందుకు జీఓ కూడా విడుదల చేయడం జరిగింది.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్: అధ్యక్షా, మీరు ఇచ్చిన జీఓ ఎక్కడా అమలు కాలేదు. మీరు కొన్నది ఎంత?

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, 25,000 మెట్రిక్ టన్నులను ప్రభుత్వం కొనడం జరిగింది. మీరు చేయనన్ని కార్యక్రమాలు రైతాంగం గురించి చేయడం జరిగింది. మే, 2003వ సంవత్సరంలో 530 రూపాయలు MSP ఉంటే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 1030 రూపాయలు ఇచ్చాం.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

రైతాంగానికి మద్దతు ధర ఇవ్వడం కోసం ప్రభుత్వం చేయవలసిన అన్ని కార్యక్రమాలు చేయడం జరిగింది. 25,000 మెట్రిక్ టన్నులను ప్రభుత్వం కొనడం జరిగింది.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఈ సమస్య పైన మీరు సుదీర్ఘంగా చర్చించడానికి మీకు ఒక మంచి అవకాశం ఉంది. Already, Short Discussion is listed. Now, I am not going to allow anything more on this. There is no point. I will not allow. Please resume your seats. I am not going to

allow anything more on this at thus juncture. మీరు ఇకొకసారి షార్ట్ డిస్కర్షన్‌లో అది మాట్లాడండి. మంత్రిగారు మీరు మాట్లాడండి.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌: అధ్యక్షా, మీరు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొన్నారు?

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, 2,40,000 హెక్టార్లలో ధాన్యం పండించడం జరిగింది. 12,54,000 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చింది. దీనిని మెజారిటీగా మిల్లర్ల ద్వారా కొనిపించే ఏర్పాటు చేయడం జరిగింది.

MR. DEPUTY SPEAKER: What is the total number of quintals purchased?

SRI JUPALLI KRISHNA RAO: 25,000 is purchased by the Civil Supplies through IKP. అల్‌రెడీ నేను స్పష్టంగా చెప్పాను. ఇవన్నీ కూడా మిల్లర్స్ ద్వారా కొనిపించాము. సివిల్ సప్లయ్స్ ద్వారా 25,000 మెట్రిక్ టన్నులు ఐకెపి ద్వారా కొనిపించే ఏర్పాటు చేయడం జరిగింది. టోటల్‌గా NLR కు సంబంధించి, మిగతావి సంబంధించి మొదటి నుంచి 90 శాతం మిల్లర్స్ కొంటారు, 10 శాతం మాత్రమే మార్కెట్ ధరకు కొనడం జరిగింది.

ఉ.11.10

## ప్రభుత్వ బిల్లు

## 2010, ఆంధ్రప్రదేశ్ అపరాధుల సామాజిక సేవా బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

SRI N. RAGHUVEERA REDDY: (ON BEHALF OF MINISTER FOR HOME): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Community Service of Offenders Bill, 2010."

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Community Service of Offenders Bill, 2010."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(At this juncture, most of the Hon'ble Members of the TDP were on their legs.)

MR. DEPUTY SPEAKER: The House is adjourned for 10 minutes for Tea break.

(The House then adjourned at 11.11 A.M)

ఉ.**11.40**

(THE HOUSE REASSEMBLED AT 11-41 AM WITH HON'BLE DEPUTY SPEAKER IN THE CHAIR)

* * *

MR. DEPUTY SPEAKER: I want to make an announcement.

## ప్రకటన

## 12.7.2010న సాయంకాలపు సమావేశంలో తీసుకోబోయే బిల్లుల గురించి

The following Bills will be taken up during the evening session to be held on Monday, the 12th of July, 2010.

1) The Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2010 (LA BILL NO.12 OF 2010)
2) The Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill (LA BILL NO.13 OF 2010)
3) The Andhra Pradesh Registration of Horticulture Nurseries (Regulation) Bill 2010 (LA BILL NO.14 OF 2010)
4) The Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2010 (LA BILL NO.18 OF 2010)
5) The Andhra Pradesh Community Service of Offenders Bill, 2010 (LA BILL NO.19 OF 2010)

Amendments to the above bills will be received up to 5-00 PM of today, namely, Friday, the 09th of July, 2010.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

ప్రశ్న నెం.30(2375) (కొనసాగింపు)

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు కొంత మంది వారి వారి స్థానాల్లో లేచి నిలబడి ప్రతిపక్ష నాయకులకు మాట్లాడ్డానికి అవకాశం ఇవ్వాలని పదే పదే కోరారు.)

(అంతరాయం)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : రైతులను ఈ ప్రభుత్వం దగా చేసింది. రైతుల ఓట్లతో అధికారంలోకి వచ్చి రైతులనే దగా చేస్తోంది. (మైక్ లేకుండా మాట్లాడారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : రైతుల విషయమై సుదీర్ఘంగా చర్చించడానికి షార్ట్ డిస్కషన్‌కి అనుమతి ఇచ్చారు. ఈ రోజు బాబ్లీ, ఆల్‌మట్టి ప్రాజెక్టులపై చర్చ జరిగిన వెంటనే ఆ అంశంపై చర్చించుకోడానికి సుమారు రెండున్నర గంటల సేపు మనకు సమయం కేటాయించారు. దయచేసి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోండి.

(అంతరాయం)

This has been discussed in detail in BAC and after that we took a decision. The Question Hour is for one hour and should end at 10-30 AM. But I had extended it up to 11-50 AM. We have already discussed in depth this issue. We can allow only single supplementary on this question. The matter has to be closed. What more do you want?

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు(నగరి): అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు లేచి మాట్లాడతానన్నప్పుడు మైక్ ఇవ్వాలి. అలా ఇవ్వలేదు. దీని విషయంలో క్లారిఫికేషన్ ఇవ్వండి. ( మైక్ లేకుండా మాట్లాడారు)

(అంతరాయం)

*MR. DEPUTY SPEAKER: Please sit down. I do not have to answer you. You please sit down. We have to regulate the business in this House. That is the first priority. We have already discussed this issue very clearly. గౌరవ ప్రతిపక్షనాయకుల సూచన*

*మేరకే, రెండో అంశంగా  రైతులపైన, రైతుల సమస్యలపైన చర్చించడానికి స్పీకర్ గారు, మనందరం చర్చించుకొని బి.ఎ.సి.లో అనుమతి తీసుకొన్నాం.*

(అంతరాయం)

Let me talk. I have been repeatedly telling you that we have Short Discussion on Babli and Almatti Projects. You have an opportunity to speak on that. We have extended the time of Question Hour and we got only single supplementary.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు : అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు లేచి మాట్లాడతానన్నప్పుడు మైక్ ఇవ్వాలా? వద్దా?

*MR.DEPUTY.SPEAKER: I do not have to answer you. Please sit down. I have always given preference to the Leader of the Opposition. You do not know the kind of relationship that the Chair has got with the Leader of the Opposition. You do not have to speak on his behalf.*

(అంతరాయం)

**SRI GALI MUDDU KRISHNAMA NAIDU: You can not say like this. It is our right to question you. We are part of the opposition. You cannot say like that.**

(అంతరాయం)

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు (తుంగతుర్తి): టైమ్ ఎందుకు వేస్ట్ చేస్తారు సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : దయచేసి మీరు కూర్చోండి. మీరు కూడా బి.ఏ.సి. మీటింగ్‌లో పాల్గొన్నారు. మనందరం ఏమి మాట్లాడుకొన్నామో మీకు తెలుసు. ఏ విధంగా నిర్ణయం తీసుకొన్నామో కూడా మీకు తెలుసు.

ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేయమంటే Chair cannot work like this. This does not help.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : మైక్ ఇవ్వండి సార్.

*MR.DEPUTY SPEAKER: I will definitely give the mike. I am trying*

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెప్పినప్పుడు, వారు రిటెన్‌గా ఇచ్చిన దాంట్లో Whether it is a fact that the Government has encouraged the cultivation of Nellore Fine Rice. అంటే ఆన్సర్‌లో yes చెప్పారు. మీరిచ్చిన సమాధానంలోనే 2,40,489 హెక్టార్స్‌లో ఈరోజు నెల్లూరు సన్నాలు వేశారని చాలా స్పష్టంగా చెప్పారు. మంత్రి గారు చెప్పిన దాంట్లో మొత్తం 12లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని కూడా చెప్పడం జరిగింది. అందులో మీరు కొన్నది 25వేలు. ఎఫ్.సి.ఐ. ద్వారా, ఐ.కె.పి. ద్వారా మీరు మరీ అడిగి సమాధానం చెప్పించారు. 25వేలు కొన్నామన్నారు. అధ్యక్షా, మంత్రి గారు చెప్పిన సమాధానం ప్రకారం మూడు శాతం మాత్రమే కొన్నారు. దీని విషయంలో ప్రతిపక్షాలన్ని కలిసి పెద్ద ఇస్యూ చేశాము. ప్రజల్లోకి వెళ్లాము. ఇక్కడ రంగారెడ్డి గారు ఉన్నారు. ఇన్‌డెఫినెట్ ఫాస్టింగ్ కూడా చేస్తే, గవర్నమెంట్ చేసిన హామీ ప్రకారం ఆయన విత్‌డ్రా చేసుకొన్నారు. నేను నాలుగైదు రోజులు ప్రకాశం, గుంటూరు, నల్గొండ జిల్లాలో తిరిగాను.

ఉ.11.50

ముఖ్యమంత్రి గారిని కలిశాము. అగ్రికల్చర్ మినిస్టరు గారు కూడా వున్నారు. ఆ రోజు ముఖ్యమంత్రి గారు చెప్పింది- ఇది మా బాధ్యత. ఆ రోజు మేము వేయించాము అని మంత్రి గారు చెప్పి, తప్పకుండా మేము కొనిపిస్తామని మంత్రిగారు హామీ ఇచ్చారు. నేను కూడా ఢిల్లీ వెళ్లి శరద్ పవార్ గారిని, ప్రధాన మంత్రి గారిని అందరినీ కలిశాము. ఇన్ని జరిగిన తర్వాత కూడా ప్రభుత్వంలో ఏ మాత్రం చలనం రాలేదు. వినుకొండలో ఒక లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం నెల్లూరు సన్నాలు ఉంటే ఇక్కడ కొన్నది 1250 టన్నులు మాత్రమే. మంత్రి గారు సమాధానం మీరు విన్నారు. ఆయన చెప్పిన దాని ప్రకారం మొత్తం 10 శాతం కట్ వరకూ ఎలవ్ చేస్తామని అన్నారు. 10 శాతం కట్ అయితే కూడా రూ.971 ఎమ్ఎస్పి ఇవ్వాలి.

(ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు)

MR.DEPUTY SPEAKER: I have given him opportunity for protest. Kindly allow him to complete his speech.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : విప్‌లు గాని, చీఫ్ విప్‌లు గాని స్పీకరు గారిని డిక్టేట్ చేయడం మంచిది కాదండి. కోఆపరేట్ చేయండయ్యా, హౌస్ జరగడానికి చూడండి. మీరెందుకయ్యా అనవసరంగా హౌస్‌ని డిస్టర్బు చేస్తారు? ఏం చీఫ్ విప్‌లయ్యా మీరు? ఆదర్శంగా ఉండాలి. ఈ రోజు మంత్రి గారు చెబుతూ 10 శాతం వరకూ కట్స్ ఎలవ్ చేశామన్నారు. మళ్లీ మీ సమాధానంలో నిడమనూరులో రూ.870 లకు కొన్నారని మీరే ఒప్పుకున్నారు. నిడమనూరులో రూ.870 లకు కొంటే 10 శాతం కట్‌కు కూడా కొనే పరిస్థితి వుంటే, రూ.971 ఇవ్వాలి. అంటే రూ.100 తక్కువ ఇచ్చారని మీరే ఒప్పుకుంటున్నారు. మీరు ఇచ్చిన దానిలో రూ.781 లేదు. రూ.800 కూడా లేదు. ఈ రోజు రూ.600 లేక 700 లకు డిస్ట్రెస్ సేల్ జరుగుతోంది. ఇది వాస్తవం. అన్ని జిల్లాలలో 12 లక్షల మెట్రిక్ టన్నులు అన్నారు మీరు. ఎన్ని కొన్నారిప్పటికి? గవర్నమెంటులో మీరు మానిటర్ చేయాలి ఇవన్నీ. మీరు మానిటర్ చేసినపుడు ఎంత వరకూ కొన్నారు, ఇంకా ఎంత స్టాకు రైతుల వద్ద ఉన్నది చెప్పాల్సిన అవసరం ఉంది.

రెండవది, ఇక్కడ వారు చెప్పింది, రబీలో మీరు ఎక్స్‌పెరిమెంట్ చేశారు. నెల్లూరు సన్నాలని మీ ఎక్స్‌పర్ట్సు ముందే చెప్పాల్సింది రబీలో వేయొద్దండి, ఇంతవరకూ టెస్టు కాలేదని. కాని మీరు వేయించారు. వేయించేక ధాన్యంలో కొద్దిగా నల్లమచ్చ వచ్చిందని అదే మాదిరిగా కొద్దిగా బ్రోకెన్ అవుతున్నాయని మీరక్కడ కొనడమే మానేశారు. కాని ఈ రోజు మీరు చెప్పిన 6 - 7 జిల్లాలలో ప్రమాదం ఉంది. కృష్ణా, నల్గొండ, గుంటూరు, ప్రకాశం, మహబూబు నగరు జిల్లాలలో ఈ సమస్య పెద్ద ఎత్తున ఉంది. అయితే మీరు ఈ రోజు చెప్పిన రిపోర్టు ప్రకారం 2010 ఏప్రిల్ 7 న జీవో నెం.17 ఇష్యూ చేశారు. దాని ప్రకారం 5-6 శాతం డ్యామేజి ఉన్నప్పటికీ కొనమని ఆ విధంగా డ్యామేజి రైస్ ఎక్స్‌పోర్ట్సు కోసం గాని, ఎఫ్‌సిఐకి ఇవ్వడానికి రైసు మిల్లర్సు పర్మిషను ఇచ్చారు. కొనడానికి మీరు చేయలేదు. 25 వేలు ఎఫ్‌సిఐ గాని లేకపోతే మీరు చెప్పినట్లు సివిల్ సప్లయిస్ కొన్నారు. ఐకెపి కొన్నారు. ఒక పక్క రైస్ కొనలేదు. మన దగ్గర వేరే రైస్ ఎక్స్‌పోర్టు చేయడానికి, బయటకు పంపించడానికి ఈ యొక్క బహిరంగ మార్కెట్‌లో పర్మిషను ఇచ్చే పరిస్థితి వచ్చింది. దీని వల్ల కూడా అన్యాయం జరిగే పరిస్థితి వస్తూవుంది.

నేను ఒకటే అడుగుతున్నాను. ఈ రోజు ఎంత ధాన్యం రైతుల వద్ద ఉంది? మనం ఒక వూరికి పోదాం రండి. ఆ వూరిలో మామూలుగా ఇళ్లలో పెట్టుకోలేరు. బయట అంతా స్టాకు పెట్టారు. వర్షాకాలం వచ్చింది. రబీ అయిపోయింది, ఖరీఫ్‌కు వచ్చాం. ఇన్వెస్టుమెంటుకి డబ్బులు లేవు. అప్పుల వాళ్ల గొడవ వుంది. రైతాంగం పూర్తిగా చితికిపోయారు. నెల్లూరు సన్నాలు మీరు వేయించారు. ఆ పాపం ఏదైనా వుంటే గవర్న మెంటు పాపం తప్ప, మీ అసమర్థత తప్ప ఇంకొకటి కాదు. అలాంటపుడు రైతును పనిష్ చేయడం ఏమాత్రం న్యాయమో మీరు ఆలోచించండి. ఇప్పటికి గవర్నమెంటు ఎన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు? ఎంత పెట్టి కొన్నారు? ఏదో కొనమన్నాం. ఎగ్జంప్షన్ను ఇచ్చాం. ఎఫ్‌సిఐ కొంటారు అని. ఇపుడు లాస్టులో ఆన్సర్ చూస్తే ఐకెపి, ఎపిఎస్‌సిఎస్‌సి మళ్లీ కొనమన్నాం. వాళ్లు మిల్లింగ్ చేసిన తర్వాత ఎఫ్‌సిఐ నారమ్ము ఎగ్జంప్ట్ చేసి, వాళ్లు ప్రొక్యూర్ చేస్తారని అని అన్నారు. ఈ రోజు రైతు దగ్గర ధాన్యం కొనుగోలు చేస్తే రెండు నెలలకు కూడా డబ్బులు ఇవ్వడం లేదు. ఇది యదార్థం అవునా కాదా చెప్పండి. మీ జిల్లాకే వస్తాం. ఎన్ని రోజులనేది నిరూ పిస్తాం. కాబట్టి ఒక నిర్దిష్టమైన సమాచారం మేము అడుగుతున్నాం మంత్రి గారిని. ముఖ్యమంత్రి గారుంటే వారిని అడిగేవాళ్లం. ఆ రోజు కూడా కేంద్రం సుముఖత చూపించింది. నేను పోయినపుడు కూడా చెప్పారు. మీరు ఎఫ్‌సిఐని కన్విన్సు చేసి, ఎన్ని రోజులలో కొనిపిస్తారు, ఏ రేటు ఇప్పిస్తారు, దానికి ఏదైనా నిర్దిష్టమైన ఆన్సర్ ఏమైనా చెబుతారా మంత్రి గారు అని అడుగుతున్నాను. మంత్రి గారైతే సమాధానం ..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సమాధానం అనేది లేదండి. ప్రొటెస్టు. I had allowed you only to register the protest. You wanted to protest, that is why, I have given you an opportunity to speak. మీరే చెప్పారు, ప్రొటెస్టు చేస్తామని అంటేనే I have given an opportunity to speak.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : రెండు విషయాలు అధ్యక్షా. మీరే చెప్పి ఇలా చెయ్యండి అని చెప్పడం. మేము ఇక్కడ ఉండేది ప్రభుత్వం దగ్గర ప్రజల ఇబ్బందులను చెప్పి, సమస్య పరిష్కారం కోసం వత్తిడి తేవడానికి ఇక్కడున్నాం. ప్రతి ఒక్కదానికీ కూడా మీరు అన్నట్లు ప్రొటెస్టు చేసి వెళ్లిపోతే మీకు ఈజీ అయిపో తుంది. అది కాదు అధ్యక్షా. ఏ సమస్య ఏ రూపేణ ఎంత వరకూ తీసుకుపోవాలో తీసుకుపోవడానికి ప్రతిప క్షంగా మాకు స్వేచ్ఛ ఉంది. ప్రకాశం, గుంటూరు, నల్గొండలలో మేము తిరిగి ముఖ్యమంత్రి గారి పేషీకి వెళ్లి, ఢిల్లీకి వెళ్లి ఇన్ని చేశామంటే, కేవలం ఇదేదో 5 నిమిషాల్లో ప్రొటెస్టు చేసి వెళ్లిపోవడం కోసం కాదు. ఈ ప్రభుత్వం మొండికేస్తోంది అధ్యక్షా. ఏ మాత్రం కూడా సమాధానం చెప్పకుండా, ఇప్పుడు వారికి ధైర్యం – 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తే 25000 మెట్రిక్ టన్నులు కొని మీరే చెప్పారు, పంట వేయమని, ఈ రోజు అవి కొన్నామంటే, మేము మామూలుగా ప్రొటెస్టు చేసి వెళ్లిపోవాలా అధ్యక్షా. దీనికి కంటే ముఖ్యమేముంది చెప్పండి. పది లక్షల మంది రైతులు.

MR. DEPUTY SPEAKER: Chandrababu Naidu garu, you have to decide in which form you want to protest. I only gave you an advice. నేను మీకు కేవలం సలహా ఇచ్చాను. షార్ట్ డిస్కషన్ ఉంది మీకు తర్వాత.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : కాదండీ. ఈ హౌసులో మేము గట్టిగా పోరాడతాం. ఫైట్ చేస్తాం. అది కూడా మీరు పెట్టింది. రైతుల సమస్య ఏమిటి? రాబోయే ఖరీఫ్ సీజన్‌కు ఏం కావాలో విత్తనాలు, ఎరు వులు, ఋణాలు ఆ విషయం మాట్లాడుతున్నాం. ఇది అయిపోయిన సంవత్సరం. కనీసం దీనికి కూడా సమా

ధానం మీరు చెప్పించకపోతే ఎలా? మీరు కూడా రైతుల పక్షాన ఉండాలి. మంత్రి గారికి గట్టిగా చెప్పాలి. ప్రభుత్వానికి డైరెక్షను ఇవ్వాలి. రైతుల దగ్గర ధాన్యం కొనే పరిస్థితి మీరు తీసుకురావలసిన అవసరం ఉంది. అది కాకుండా మేమేదో ప్రొటెస్టు చేసి వెళ్లిపొమ్మనడం కరెక్టు కాదు అధ్యక్షా. 2003లో ఇదే మాదిరి తుఫాను వస్తే, ధాన్యం పూర్తిగా తడిసిపోతే ఎఫ్‌సిఐ, రాష్ట్ర ప్రభుత్వం కొన్ని వందల కోట్ల రూపాయల నష్టాన్ని భరించి ఆ రోజు ధాన్యం కొనిపించాం. ఆ విధంగా మేము ముందుకుపోయాం. ఈ రోజు కూడా ప్రభుత్వం అంటే మీనమేషాలు లెక్కపెట్టడం కాదు. అవసరం అయితే ముఖ్యమంత్రి గారు కూడా రావలసిన అవసరం ఉంది. దీనికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఇది చాలా బర్నింగ్ ప్రాబ్లెం. రైతులు చాలా ఇబ్బందిలో ఉన్నారు. కాబట్టి దయచేసి మంత్రి గారు ఒక నిర్దిష్టమైన ప్రణాళిక చెప్పాలని అడుగుతున్నాను అధ్యక్షా.

శ్రీ ధర్మాన ప్రసాదరావు (రెవిన్యూశాఖమంత్రి): అధ్యక్షా, మొన్న మీరు కూడా 6వ తేదీన జరిగిన బిఏసి మీటింగులో ఉన్నారు. ఆ రోజు అన్ని అపోజిషన్సు కలిపి చెప్పిన మాట ఏమిటంటే 7 రోజులకి, 7 ఇష్యూస్ తీసుకుందాం. 7 కంప్లీట్ చేయడానికి సహకరించండి అని అధికార పార్టీ వైపు అడిగినపుడు, ముఖ్యమంత్రి గారు చెప్పారు. మా సైడు నుంచి అభ్యంతరం ఏమీ లేదు. 7 అంశాలూ మీకు సంబంధించినవి తీసుకోండి. ఆన్సర్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని చెప్పారు. ఈవేళ క్వశ్చనవరులో స్పెసిఫిక్‌గా ధాన్యానికి సంబంధించినది వచ్చింది. మినిస్టరు గారు చాలా క్లియర్‌గా, కేటగారికల్‌గా ఆన్సర్ చేశారు. మీరు కూడా చాలా సమయం ఇచ్చి, అనేక ఉప ప్రశ్నలను ఎలవ్ చేశారు. అడ్జర్ను చేసి, టీ బ్రేక్ తర్వాత మళ్లీ కూడా కూర్చున్నాక ఒక ఆపర్చ్యూనిటీ అపోజిషన్ లీడర్ అడిగేరు కనక, వాళ్లు నిరశన తెలియజేయడానికి అవకాశం ఇస్తే, డిబేట్ మాదిరిగా చెబుతున్నారు. ఇది నిజంగా సభను అన్ని అంశాలూ చర్చించుకోడానికి పెట్టుకున్న పద్ధతేనా? ఎల్ఎక్యూలో మీరు ఇంత కంటే ఎక్కువ సమాచారం రాబట్టగలరా? దానికి సంబంధించి మీరు ఎలాగూ షార్టు డిస్‌కషనుకు ఎలవ్ చేస్తారు, అది రేపో ఎల్లుండో, తర్వాతి రోజో వస్తుంది, వచ్చినపుడు మాట్లాడటానికి అవకాశం ఉంటుంది. ఇది కరెక్టు కాదు అధ్యక్షా. ఎల్ఎక్యూకి సంబంధించి చాలా సమాచారం మంత్రి గారు ఇచ్చారు. వారేదైనా నిరశన తెలియజేస్తే తెలియజేయమనండి. కాకపోతే, సభ ఇలాగైతే మనం పెట్టుకున్న అంశాలను చర్చించే అవకాశం రాదు. దీని వల్ల అపోజిషన్‌కు మెయిన్ అంశాల మీద శ్రద్ధ లేదన్న సిగ్నల్సు బయటకు వెళ్లిపోతుంది తప్ప, ఇది సభ అందరికీ అవమానకరంగా వుంటుంది తప్ప, ఇది కరెక్టు కాదన్నది మా అభిప్రాయం. దీని మీద పూర్తిగా ఒక డెసిషన్ తీసుకుని ఫర్మ్‌గా నిలబడాలని మేము కోరుతున్నాము అధ్యక్షా.

MR. DEPUTY SPEAKER : Now, Satyananda Rao garu.

మ.12.00

శ్రీ బండారు సత్యానందరావు: ప్రభుత్వం నెల్లూరు మేలురకం బియ్యం సాగుచేయమని రైతులను ప్రోత్సహించింది. కనుక కొనుగోలు విషయంలో కూడా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. మచ్చలు వచ్చాయి, దానివల్ల ఎక్కువ మొత్తం కట్ అవుతుందంటున్నారు. 10% తగ్గినా కొనుగోలు చేస్తామని మంత్రిగారు చెప్పారు. 4 జిల్లాల్లో ఈ విధంగా కొనుగోలు చేశారు తప్ప మిగిలిన జిల్లాల్లో కొనుగోలు చేయలేదు. 10, 12 జిల్లాల్లో ఈ పంట పండించారు. డిస్ కలర్ అయినప్పటికీ సుమారు రూ.1030 రేటుకు ఈ రకాన్ని కొనుగోలు చేయాలి. రూ.600 నుండి రూ.700కు కూడా రైతులు అమ్ముకున్న దాఖలాలు మా జిల్లాలో ఉన్నాయి. ఇంకా

స్టాక్స్ ఉన్నాయి. ప్రభుత్వం ప్రకటించిన రేటుకు కొనుగోలు చేస్తున్నామని చెబుతున్నారు తప్ప ఎక్కడా ఆవిధంగా జరగటంలేదు. ఎఫ్.సి.ఐ.ద్వారాగాని లేక ఇతర స్టేట్ సంస్థలద్వారాగాని కొనుగోలు చేయవలసిన ప్రభుత్వం ప్రోత్సహించిన విధంగా ఎమ్.ఎస్.పి. ప్రకారం కొనుగోలు చేయించవలసిన బాధ్యతనుండి ప్రభుత్వం తప్పుకోవటం చాలా దారుణం. ఇది ప్రభుత్వ మొండి వైఖరికి నిదర్శనం. సుమారు 12 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయవలసిన అవసరం ఉన్నది. ప్రభుత్వం మొండి వైఖరి తీసుకుని రైతులగురించి ఏమాత్రం ఆలోచించకుండా చేస్తుంది. ఈ రకాన్ని పండించమని ప్రభుత్వమే ముందుగా రైతులను ఎంకరేజ్‌చేసి తీరా కొనుగోలులు వచ్చేసరికి వెనక్కుపోవటం, రైతులకు ఆదుకోవటానికి ముందుకు రాకపోవటాన్ని ప్రజారాజ్యం పార్టీ తరపున తీవ్రంగా నిరసిస్తున్నాము.

శ్రీ గుండ మల్లేష్: ఇది చాలా సున్నితమైన, ముఖ్యమైన సమస్య. మన రాష్ట్రంలో అన్ని రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు పలు దఫాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలవద్దకు వెళ్లి విజ్ఞాపనలుచేశాయి. మాది రైతుల ప్రభుత్వం, రైతుల పక్షమే ఉంటాము, రైతులకు అండగా ఉంటామని చెప్పిన ప్రభుత్వం రైతాంగ సమస్యలను పట్టించుకోవటంలేదు. మేలు రకమైన బియ్యానికి మద్దతు ధర ఇస్తారని భావించటం జరిగింది. ఎఫ్.సి.ఐ. ద్వారా కొనుగోలు చేస్తారని అనుకోవటం జరిగింది. రూ.1030 ధర ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినది. ప్రకటించినప్పటికీ ఆచరణలో అమలు కాలేదు. రైతులకు మద్దతు ధర ఇవ్వలేదు, కొనుగోలు చేయలేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో రూ.700, రూ.750లకు అమ్ముకునే పరిస్థితి రైతాంగానికి వచ్చింది. రైతాంగం పెట్టిన పెట్టుబడులే వెళ్లక ఇబ్బందులుపడే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహించటం న్యాయం కాదు. ప్రభుత్వం ఉదాత్తంగా ముందుకురావాలి, మద్దతు ధర ప్రకటించవలసిన అవసరం ఉన్నది. ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉన్నారు. ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మేము ప్రొటెస్ట్ చేసి, వాకౌట్‌చేసి మిమ్మల్ని అభాసుపాలు చేయాలనేది మా ఉద్దేశ్యం కానే కాదు. మద్దతు ధర అందిస్తామనే విషయం మీ విధాన ప్రకటనలో ఉండాలి. కనీసం ముఖ్యమంత్రిగారైన స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, రైతులయొక్క ఇబ్బందులు, మొన్న పండించిన ధాన్యానికి మద్దతు ధర రాని విషయం ఇక్కడ కూర్చున్న గౌరవసభ్యులందరకు తెలుసు. ఆ పార్టీ, ఈ పార్టీ అనేది ఏమీ లేదు. అన్ని పార్టీలకు ఓట్లు వేసిన రైతులు ఉన్నారు. నెల్లూరు సాంబ మసూరు అనే దానిని ప్రభుత్వమే ప్రోత్సహించింది. సన్న బియ్యం అవసరం, సన్న బియ్యానికి ఎక్కువ డిమాండ్ ఉంది కాబట్టి సన్న ధాన్యం పెట్టమని ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ప్రోత్సహించారు. పంట పండిన తరువాత ఈరోజు మద్దతు ధర నిర్ణయించింది ఎవరు? ఎ-గ్రేడుకు రూ.1030, బి-గ్రేడ్‌కు రూ.1000 మద్దతు ధరను ప్రభుత్వమే నిర్ణయించినది. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ప్రభుత్వం ఖరీదు చేయకపోతే ఎవరు ఖరీదు చేయాలి? ప్రభుత్వమే బాధ్యత తీసుకుని ప్రభుత్వ రంగ సంస్థలనుండి కొనుగోలు చేయించాలి. నేను గత సమావేశాల్లో జీరో అవర్‌లో మాట్లాడితే గౌరవ మంత్రిగారు, ఇంకో మంత్రిగారు కూడా మిర్యాలగూడా మార్కెట్‌యార్డ్‌కు వచ్చి పరిస్థితి అంతా చూసి వాస్తవానికి అన్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఆ తరువాత వారు కొన్ని జి.ఓ.లు తీశారు. అయితే వాటిని అమలుచేసిన దిక్కులేదు. ఆ పరిస్థితులలో నేను చెప్పి, చెప్పి చివరకు నాలుగు రోజులుపాటు ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నాను. తరువాత కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారు, జానారెడ్డిగారు వచ్చి ముఖ్యమంత్రిగారితో మాట్లాడతాము, మద్దతు ధర ఇప్పిస్తామని చెప్పిన తరువాత మేము ఆ కార్యక్రమాన్ని విరమించుకోవటం జరిగింది. నల్గొండ, గుంటూరు, నెల్లూరు, ఖమ్మం, ప్రకాశం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఎక్కువగా నెల్లూరు సాంబ మసూరి పంట వచ్చింది. రూ.750, రూ.800,

రూ.850 ధరలకే సుమారు 80% వరకు పంటను ట్రేడర్స్ రైతులవద్దనుండి కొనుగోలు చేయటం జరిగింది. ఐ.కె.పి. కేంద్రాలలో ఒక్క బస్తా కూడా కొనలేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో మాత్రం ఐ.కె.పి. కేంద్రాలలో నెల్లూరు సాంబ మసూరి ఖరీదు చేశారు. ఇది న్యాయమా? సివిల్ సప్లైస్ మంత్రిగారు మహబూబ్‌నగర్‌కు సంబంధించినవారు కాబట్టి ఆ ఒక్క జిల్లాలో ఐ.కె.పి. కేంద్రాలలో కొనుగోలు చేయటం ఏమిటి, మిగిలిన జిల్లాల్లో కొనుగోలుచేయకుండా పోవటం ఏమిటనేది అర్థకాని విషయం. ఈరోజు నల్ల మచ్చ అంటున్నారు. ధాన్యానికి నల్లమచ్చ కాదు సర్, మీ ప్రభుత్వానికే నల్లమచ్చ వచ్చింది. రైతులకు మద్దతు ధర ఇప్పించే విషయం ప్రభుత్వం శ్రద్ధ పెట్టకపోవటంవలన నల్లమచ్చ వచ్చిందేమైనా ఉంటే ప్రభుత్వానికే ఆ మచ్చ వచ్చింది తప్ప ధాన్యానికి మాత్రం రాలేదు. ఇప్పటికే రైతులకు చాలా అన్యాయం జరిగింది. ఇంకా కల్లాలలో ధాన్యం రాసులుగా పోసి చిన్నచిన్న మధ్య తరగతి రైతులు అక్కడే కాపురం ఉంటున్నారు. మరల ఇప్పుడు వ్యవసాయ సీజన్ మొదలైంది. వ్యవసాయ పెట్టుబడులకు వారివద్ద డబ్బులు లేవు. వారి పిల్లలకు చదువులు చెప్పించాలన్నా, పెళ్లిళ్లు చేసుకోవాలన్నా డబ్బులు లేవు. వారు ఎప్పుడు అమ్ముకోవాలి, ఎప్పుడు ఈ ఖర్చులన్నీ తీర్చుకోవాలి? రైతాంగానికి చాలా అన్యాయం జరిగింది. మీరు ఎక్కువ మంది ఉన్నారు కాబట్టి మా నోళ్లు మూయించవచ్చు. కాని రైతులయొక్క నోళ్లు మాత్రం మూయించలేరు. దానిని దృష్టిలో పెట్టుకోవాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు పెద్ద మనసుతో ప్రత్యేకంగా చొరవ తీసుకుని రైతులుపండించిన పంటకు మద్దతు ధర ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఇందులో రాష్ట్రప్రభుత్వ వైఫల్యం చాలా స్పష్టంగా కన్పిస్తోంది. ప్రభుత్వం, మంత్రిగారు ఎంతగా సమర్ధించుకుంటున్నప్పటికీ ఈరోజు రైతులకు గిట్టుబాటు ధర రావటంలేదు. నెల్లూరు మేలు రకం బియ్యానికి చాలా డిమాండ్ ఉన్నది. మన రాష్ట్రంలోనే కాదు ప్రక్క రాష్ట్రాలలో, ఇతర దేశాలలో మంచి డిమాండ్ ఉన్నప్పటికీ ఈనాడు రైతులు వాటిని అమ్మబోతే అడవి, కొనబోతే కొరివిలాగా తయారైనది. రైతుల చేతికి వచ్చిన పంటను అమ్ముకోవటానికి ప్రభుత్వం సహకరించటంలేదు. గిట్టుబాటు ధర ప్రకటించిన తరువాత మిల్లర్లు కొనలేకపోతే ప్రభుత్వం బాధ్యత తీసుకుని కొనిపించాలి. ఈనాడు రాష్ట్రప్రభుత్వం పూర్తిగా మిల్లర్లు, మధ్య దళారీల చేతిలో కీలుబొమ్మగా మారిపోయింది. నెల్లూరు సన్న బియ్యంగురించి అనేక రోజులుగా పత్రికల్లో వస్తోంది, చర్చ జరుగుతోంది. ప్రతిపక్ష పార్టీలు, రైతులు ఆందోళన వ్యక్తంచేస్తుంటే ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఏమైనా చేసుకోండని వ్యవహరిస్తోంది. రైతుల వద్దనుండి మధ్య దళారీలు ఎవరైతే కొన్నారో వారివద్దనుండి రైతులకు ఈరోజువరకు డబ్బు రాలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ బాధ్యత గుర్తెరగాలి. ఈ పంట ఉత్పత్తి పెంచటం కోసం ప్రభుత్వమే ప్రోత్సహించింది. దానికి డిమాండ్ లేదని కాదు, డిమాండ్ ఉన్నది. రైతులు కల్లాలవద్ద, మార్కెట్ యార్డ్‌లవద్ద వారి బియ్యం బస్తాలను పెట్టుకుని రోజుల తరబడి ఎదురుచూస్తున్నారు. ఒక్క మిర్యాలగూడలోనే సుమారు లక్ష టన్నుల బియ్యం మార్కెట్ యార్డ్‌లవద్ద పెట్టుకుని రైతులు రోజుల తరబడి, నెలల తరబడి ఎదురుచూస్తున్నారు. డిస్కషన్ జరుగుతుంది కాబట్టి సాయంకాలానికల్లా ఈ ప్రభుత్వం, రోశయ్యగారు తమకు ఏమైనా ఇస్తారేమోనని ఎదురుచూస్తున్నారు. కాని రోశయ్యగారి మనసు కరగలేదు, రైతులకు న్యాయం జరగలేదు. రైతులకు అన్యాయం జరిగింది, రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. ఈరకమైన పరిస్థితి పునరావృతం కాకుండా చూడవలసిన అవసరం ఉన్నది. ఖచ్చితంగా ఈ ప్రభుత్వం నెల్లూరు సన్న బియ్యానికి సంబంధించి ప్రకటించిన గిట్టుబాటు ధరకు, ఎ-గ్రేడుకు రూ.1030, బి-గ్రేడుకు రూ.1000 చొప్పున, కొనేవిధంగా స్పష్టమైన ఆదేశాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. కె. రోశయ్య: అధ్యక్షా, సభలో ఉన్నటువంటివారే కాదు, సభ బయట ఉన్నటువంటివారు కూడా, ఆరుగాలంపాటు కష్టపడి పంట పండించే రైతుకు న్యాయం జరగాలని కోరుకుంటారేగాని ఒకరు వద్దనిగాని, అంతమాత్రం వద్దని అక్కర్లేదనిగాని చెప్పేవారు ఎవ్వరూ లేరు. పెద్దలెవరో చెప్పారు, మేము రైతుల ప్రభుత్వమే అని మేము చెప్పుకున్నామన్నారు. అంత నొక్కి చెప్పక్కర్లేదు. మీరు అవునన్నా, కాదన్నా ఈ ప్రభుత్వం రైతు సమస్యలను అర్థంచేసుకుని, రైతుకు న్యాయం చేయటానికి ప్రయత్నంచేసే ప్రభుత్వం. మీ పార్టీ ఎవరి ప్రయోజనాలను కాపాడుతుందో దేశం మొత్తానికి తెలుసు, ప్రపంచం మొత్తానికి తెలుసు. మీరు మేము కూడా అని అనుకోవద్దు, మీ పద్ధతి మీది, మా పద్ధతి మాది.

శ్రీ కె. సాంబశివరావు(కొత్తగూడెం): మా పార్టీ దేశం కోసం నిలబడిన పార్టీ.

(అంతరాయం)

డా. కె. రోశయ్య: మీ పార్టీ ఎవరికోసం నిలబడిందో మీరు చెప్పక్కర్లేదు, నేను చెప్పక్కర్లేదు, లోకానికి అంతటికీ తెలుసు.

మ.12.10

అధ్యక్షా, నేను మనవి చేసేదేమిటంటే రైతులు ఇబ్బంది పడకూడదనేది అందరి ఉద్దేశం. ఈ సంవత్సరం పర్టికులర్‌గా నెల్లూరు సన్న ధాన్యాలు ఏవైతే ఉన్నాయో వాటికి ఒక ప్రత్యేకమైన సమస్య ఉత్పన్నమైంది. వాస్తవంగాప్రభుత్వం వద్ద ఉన్న అంచనాల ప్రకారం ఈ ధాన్యం ఉత్పత్తి అయ్యేది ప్రధానంగా నాలుగు జిల్లాలలో. అయితే అక్కడ పండించే పంటను అక్కడే కొని, అక్కడే అమ్ముతారని నేననుకోను. మార్కెట్ ట్రెండును బట్టి ఇతర జిల్లాల వారు కూడా ఖరీదు చేసే పరిస్థితి ఉన్నది. స్థూలంగా ఒకటి మనవి చేస్తున్నాను. ఎప్పుడూ ఉండేది కాదు కాని ఈ సంవత్సరం ఒక నల్లటి మచ్చ ఏర్పడింది. ఇందాక రంగారెడ్డి గారన్నారు. మచ్చ దాని మీద కాదు గవర్నమెంటు మీద అని. మాకు నల్లటి మచ్చలున్నాయి. నేను కాదనడం లేదు. మాకు నల్లటి మచ్చలుంటే మీకు ఎర్రటి ఇంతింత మచ్చలున్నాయి. తేడా అదే. అయితే ఈ నల్లటి మచ్చలున్న వాస్తవాన్ని దయచేసి మీరు అంగీకరించండి. ఎఫ్‌సిఐ స్టాండర్డ్స్ ప్రకారం ఇలాంటి బ్లాక్ స్పాట్ వస్తే అది మూడు శాతాని కన్నా మించితే వాళ్లు తీసుకోరు. ఆధాన్యాన్ని తీసుకోవాలంటూ రాష్ట్ర ప్రభుత్వమూ, మీరందరూ కృషి చేశారు. రైతు సంఘాలు కృషి చేశాయి. తీసుకోకపోతే రైతులూ వాపోయారు. దానిని రిలాక్స్ చేయాలని కేంద్రంలోని శరద్ పవార్ గారితో నేను పర్సనల్‌గా ఒకటి రెండు సార్లు మాట్లాడాను. ఇదివరలో చంద్రబాబు నాయుడు గారు కూడా మాట్లాడారట. అందరి భావనా ఒకటే. శరద్ పవార్ గారు మూడు శాతం నుండి నాలుగు శాతం వరకు రిలాక్స్ చేయడానికి అంగీకరించారు. దాని వల్ల చాలా స్టాక్ వెళ్లిపోయింది. వాస్తవంగా మనకున్న అంచనా మేరకు 12 లక్షల మెట్రిక్ టన్నుల ప్రొడక్షన్ ఉండేది. కేంద్రానికి నచ్చ చెప్పి నాలుగు శాతానికి రిలాక్స్ చేయించిన తరువాత 1.2 లక్షల టన్నులు ఎఫ్‌సిఐ వారు పర్చేజ్ చేశారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ గురించి మిత్రులు ఇందాక చెప్పారు. ఆ ధాన్యాన్ని ప్రొక్యూర్ చేయటానికి ఎఫ్‌సిఐ సుముఖత చూపకపోవటంతో ప్రతిష్టంభన ఏర్పడి, రైతులు ఇబ్బంది పడుతున్న పరిస్థితుల్లో మనకున్న మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ క్రింద 25 వేల మెట్రిక్ టన్నుల ప్యాడీని సివిల్ సప్లయ్స్ శాఖ ద్వారా పర్చేజ్ చేయటం జరిగింది. వాటి మద్ధతు ధరలకు సంబంధించి ప్రభుత్వంలో ఎవరున్నా, నాకు తెలిసినంతవరకు రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ధరలను నిర్ణయించే సందర్భంలో రైతులకు గిట్టుబాటయ్యే ధరలు రాకుండా వున్న సందర్భంలో మనం ఆందోళనలు చేస్తూనే వున్నాము. ఇది చాలా కాలంగా మనం చూస్తూనే వున్నాము.

2004-2005 నుంచి 2009-2010 వరకు నాకు గుర్తున్నంత వరకు మద్దతు ధర రూ. 540 వుండేది. ఈనాటికి అది రూ.1030 కి పెరిగింది. అంటే ఆల్‌మోస్ట్ వంద శాతం పెరిగింది. గత 6 సంవత్సరాల కాలంలో మద్దతు ధర కూడా డబుల్ అయ్యింది. మామూలుగా అంతకుముందు క్వింటాలుకు రెండు వందల రూపాయలు వున్నది కాస్తా రూ. 540 కి పెరగడానికి 15 సంవత్సరాల కాలం పట్టింది. కాబట్టి అంతకుముందు చంద్రబాబు నాయుడు గారు శ్రద్ధ తీసుకోలేదని కాదు. ఆనాడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో ధరలు పెంచే విధానం అలా వుండేది. 1962 లో ఎఫ్‌సిఐ ప్రారంభమైన దగ్గర నుంచి సంవత్సరానికి అతికష్టం మీద ప్యాడీ ధర ఒక రూపాయి పెంచిన సందర్భాలున్నాయి.అట్లాగే 0.84 పైసలు పెంచిన సందర్భాలున్నాయి. అలాంటిది క్రమక్ర మంగా క్వాంటమ్ జంప్ వస్తున్నది. గత 5 సంవత్సరాలలో ఆల్‌మోస్ట్ డబుల్ చేసుకోగలిగాము. ఎఫ్‌సిఐ కొంటూ వున్నా చాలదు అనుకున్నప్పుడు మనకున్న మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం ద్వారా చేసుకోగలుగుతున్నాం. ఎఫ్‌సిఐ స్టాండర్డ్ ప్రకారం ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ ఏదైతే వుందో అది నార్మల్‌గా తీసుకుంటారు. అందులో మాయి శ్చర్ స్టాండర్డ్ ఇలాంటివి కూడా చూస్తారు. ఎఫ్‌సిఐ నాలుగు జిల్లాల్లోని ధాన్యాన్ని కొనలేకపోతే పక్కవారు ఎవరు ఖరీదు చేసినా ఎవరిదగ్గర స్టాకుందో అని వెరిఫై చేసి రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్వెన్షన్ స్కీం క్రింద పర్చేజ్ చేస్తుంది. ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ అయితేనే ఆ ధర వస్తుంది. ఇన్‌ఫీరియర్ వెరైటీ అయితే ఆ ధర వచ్చేందుకు అవకా శముండదు. ఇవాళ ఈ నెల్లూరు సన్న ధన్యాలు మాత్రమే కాకుండా అన్ని రకాల ప్యాడీని కూడా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం క్రింద దాదాపు నాలుగున్నర లక్షల టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేయడం జరిగింది. గత సంవ త్సరం 12 లక్షల టన్నుల ప్యాడీని పర్చేజ్ చేసాము. ఈ మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం క్రింద చూస్తే గతంలో రెండు లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే వుండేది. మార్కెట్‌లో సముచితమైన ధర రావడం కోసం కేంద్ర ప్రభు త్వం పైన ఒత్తిడి తెచ్చి, ఎఫ్‌సిఐ ద్వారా ఖరీదు చేయించడం ఒక పద్ధతి. ఆ ప్రయత్నం అంతంతమాత్రంగా ఫలిస్తూ వుంటే మనం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీములోకి చొరబడి ఎక్కువగా తీసుకురావడం చేస్తున్నాము. అందరి అభిప్రాయాలను ప్రభుత్వం అభ్యంతర పెట్టడం లేదు. అందరం కలిసి రైతు క్షేమాన్ని, శ్రేయస్సును దృ ష్టిలో పెట్టుకుని గట్టిగా రైతుకు మద్దతు ధర ఇచ్చేందుకు ప్రయత్నం చేద్దామని మరొక్కసారి చెబుతున్నాను. ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ ప్యాడీని రూ. 1030 కి ఎఫ్‌సిఐ కొంటున్నది. అందులో నాలుగు శాతం మేరకు నల్ల మచ్చలుంటే, మూడు శాతానికి మించి వున్న ఆ ఒక్క శాతానికి కట్ చేసి ధర నిర్ణయిస్తారు. అలాగే వాళ్లు కొనక పోతే ఎక్కడ స్టాకున్నప్పటికీ సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ద్వారా సపోర్టు ప్రైస్ ఇచ్చి ఖరీదు చేయించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యుల నుండి సభకు అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నేను ప్రొటెస్ట్ చేస్తాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఇక అవకాశం లేదండీ. ఇందాకనే మీకు ప్రొటెస్ట్‌కు అవకాశం ఇచ్చాను. మళ్లీ ప్రొటెస్ట్ అంటే ఎట్లాగండీ చంద్రబాబు నాయుడు గారూ.. It is unfair. I have given you sufficient time on this. మీరు సీఎం గారిని ఆ విషయంపై చెప్పమంటేనే ఆయన చెప్పారు. ఆల్‌రెడీ మీరు protest చేశారు. మళ్లీ ప్రొటెస్ట్ అంటే సమంజసం కాదు. ప్లీజ్ దయచేసి కోఆపరేట్ చేయండి.

డా. కె. రోశయ్య : అధ్యక్షా, సభకు నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. మనం మొన్న నదీ జలాల మీద మాట్లాడాలనుకున్నాము. మొదటి రోజు మొదలుపెట్టాము. రెండవ రోజు అది సాగలేదు. ఈ రోజు మూడవ

రోజు. సార్, నేను ఏం చెప్పాలనుకున్నానంటే ఏదైనా ఒక ఇష్యూని టేకప్ చేసి, దాన్ని కంప్లీట్ చేయలేకపోతే అల్టిమేట్‌గా మళ్లీ వాళ్లేమంటారంటే – మేము ప్రజా సమస్యలను ప్రస్తావించడానికి ఆస్కారం లేకుండా పోయింది, దీనికి గవర్నమెంట్ బాధ్యులు అంటారు. అది న్యాయం కాదు. ఎప్పుడైనాసరే, ఏ ఇష్యూ గురించైనా ఒక లెవల్ వరకు డిస్కస్ చేయవచ్చు. దానికి గవర్నమెంట్ నుంచి ఎటువంటి అభ్యంతరం లేదు. కాబట్టి, ప్రొసీజర్‌ని అనుసరించి మీరు బిజినెస్ టేకప్ చేయండి.

మ.12.20

(ఈ దశలో తమ నాయకునికి మాట్లాడడానికి మైకు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ సభ్యులు గౌరవ ఉపసభాపతిని కోరారు.)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ప్రొటెస్ట్ చేస్తాం, it is my right.

MR.DEPUTY SPEAKER: The business of the House should go on. There are other Members who want to raise the issue. Chandrababu Naidu Garu, I have given you that right earlier. After the House re-assembled, when you wanted to protest, I have given you opportunity.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: (మైకు లేదు) డిప్యూటీ స్పీకర్‌గారూ, ఇది మీకు మర్యాద కాదండీ. సియం గారు మాట్లాడిన తర్వాత నేను మాట్లాడుతానని చెప్పాను, it is my right. I want to protest.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు వెల్‌లోకి రావడానికి ప్రయత్నించారు.)

MR.DEPUTY SPEAKER: I have already given you an opportunity.

శ్రీ పయ్యావుల కేశవ్ (ఉరవకొండ): మీరు చెప్పింది వినడానికేనా మేము అసెంబ్లీకి వచ్చింది? ప్రొటెస్ట్ చేయడానికి కూడా అవకాశం ఇవ్వరా?

MR.DEPUTY SPEAKER: All the leaders of various opposition parties have already protested. How do I run the House? It is already 12.20 p.m. I have given you an opportunity to protest.

SRI NARA CHANDRABABU NAIDU: It is my right. What are you talking?

MR.DEPUTY SPEAKER: How can the House function like this? Everybody has protested. Again you want to protest? How can the House function like this? We have to follow some procedures. After the House re-assembled again you have demanded to protest. I have given opportunity to the Leader of the Opposition to protest.

డా.కె. రోశయ్య: అధ్యక్షా, సభను నడుపుకోవడం కోసం సహకరించవలసిందిగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మీరు పట్టిన కుందేలుకు మూడే కాళ్లంటే కష్టం . ఒక పద్ధతి ఉంటుంది. సభాపతి ఇచ్చిన ఆదేశాలు నాకూ, మీకూ శిరోధార్యం . ఈ సభలో సక్రమంగా వ్యవహరించి ప్రజాసమస్యలను పరిష్కరించడానికి చర్చ చేద్దాం అని మీరు కూడా చెబుతున్నారు, కానీ అది ఆచరణలో లేదు. ఇది పద్ధతి కాదు. మీరు సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించడం మంచి పద్ధతి కాదు. ఏ సమస్య అయినా ఇక్కడ కుస్తీ పట్టి తేల్చుకునేది కాదు. చర్చ చేద్దాం, చర్చకు సమాధానం చెబుతుంది ప్రభుత్వం . ఒక లెవెల్ వరకు చెబుతుంది. మేము ఏది కోరితే అది చెప్పాలని మీరు కోరితే ఆ రకమైన సమాధానం మీకు రాదు. ఏ ప్రభుత్వం కూడా చెప్పలేదు. కానీ బాధ్యత గల ప్రభుత్వంగా నేను మీ అందరి కోరిక మేరకే గాకుండా, ప్రజలందరి కోరికగా, రైతులకు ఇబ్బంది ఉంది కాబట్టి స్పందించి చెప్పవలసింది చెప్పాను. నేను ensure చేశాను, fair average quality మార్కెటులో అమ్ముడుపోకపోతే దాన్ని రూ.1030 లకు ఖరీదు చేయించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. ఇంతకంటె ఏమి కావాలి అధ్యక్షా? గనుక కార్యక్రమం నడిపించండి. సభా కార్యక్రమం నడవడం వారికి ఇష్టం లేకపోతే ఇక మీరే నిర్ణయం తీసుకోండి.

శ్రీ పయ్యావుల కేశవ్ : చంద్రబాబు నాయుడుగారికి మైకు ఇవ్వండి సార్. ప్రధాన ప్రతిపక్ష నాయకుడికి కూడా మైకు ఇవ్వరా? మేము ప్రొటెస్ట్ చేస్తాం, మైకు ఇవ్వండి సార్.

MR. DEPUTY SPEAKER: I have already given an opportunity to your Leader. ప్రొటెస్ట్ చేస్తామంటే మైకు ఇచ్చాను. మళ్లీ ప్రొటెస్ట్ చేస్తామంటే ఎలా? ముఖ్యమైన అంశం కాబట్టి స్పందించాల్సి వుందంటే మైకు ఇచ్చాను, ప్రతిపక్ష పార్టీల వారందరూ ప్రొటెస్ట్ చేశారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తర్వాత మరొకసారి ప్రొటెస్ట్ చేస్తామంటే that is not possible. It is against the Rules of Procedure of this House. I cannot allow that. Please go back and sit down. Let us go on to the other business of the House. మీరు లిస్టవుట్ చేసిన ఇంపార్టెంట్ ఇష్యూస్ మీదే డిస్కస్ చేస్తున్నాం. We will take up Short Discussion on Almatti and Babli Projects immediately. I request the Members to please go back and sit down.

(నెల్లూరు సన్నాలు అక్కర్లేని ప్రభుత్వం నశించాలి ... అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు సభలో పెద్దపెట్టున పదేపదే నినాదాలు చేశారు. )

MR. DEPUTY SPEAKER: The House is adjourned for ten minutes.

(The House then adjourned at 12.25 p.m.)

మ.12.50

(The House met at 12.57 p.m. with the Hon'ble Deputy Speaker in the Chair)

MR.DEPUTY SPEAKER: We will take up the condolence motions.

# సంతాప ప్రతిపాదనలు

1.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యురాలు శ్రీమతి కమ్మిలి మంగతాయారమ్మగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది.

శ్రీమతి కమ్మిలి మంగతాయారమ్మ 1972-78 కాలంలో కృష్ణా జిల్లా కైకలూరు శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2010వ సంవత్సరం జూన్ 14వ తేదిన మరణించారు.

2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు శ్రీ సరిపల్లి రంగరాజుగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది.

శ్రీ సరిపల్లి రంగరాజుగారు 2004-2009 కాలంలో విశాఖపట్నం-2 శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2010వ సంవత్సరం జూన్ 29వ తేదిన మరణించారు.

3.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు శ్రీ వెలుగోటి వి.వి.ఆర్కే.యాచేంద్ర గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది.

శ్రీ వెలుగోటి వి.వి.ఆర్కే.యాచేంద్ర గారు 1976లో శాసనమండలి సభ్యులుగా సేవలందించారు. 1994-99 కాలంలో నెల్లూరు జిల్లా వెంకటగిరి శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2010వ సంవత్సరం జూన్ 29వ తేదిన మరణించారు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ , రెండు నిమిషములపాటు మౌనం పాటిద్దాం .

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది.)

మ.1.00

MR. DEPUTY SPEAKER: Let us move on to Short discussion. The postponed Zero Hour will be taken up day after to-morrow. We will begin with M.I.M. Mr. Akbaruddin Owaisi from M.I.M.

## లఘుచర్చ (కొనసాగింపు)

## రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బ తీసే విధంగా ఇతర రాష్ట్రాలలో కృష్ణా, గోదావరి నదులపై జరుగుతున్న అక్రమ నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణపై లఘుచర్చ

SRI AKBARUDDIN OWAISI(CHANDRAYANGUTTA):- Hon'ble Deputy Speaker, Sir. Before I speak on the subject, I would like to lodge my strong protest against the casual manner in which the A.P.Government seems to be treating the crucial issues.

I may point out that the note circulated or the Statement given by the Major and Minor Irrigation Sri Ponnala Lakshmaiah for the short discussion in the House yesterday; is exactly the same statement which was given in this House three yeas and four months back. Is this the seriousness of the Government? I was just going through the papers trying to make myself knowledgeable on the subject and preparing myself. What I have seen in my personal library on the subject was the note which was found exactly the same ,except one or two paragraphs changed. I seriously believe what my learned friend Mr.Dayakar was mentioning yesterday in his speech. When the briefing was done to the lawyers, A.Es, A.Ds were present. No senior official accompanied them for briefing the lawyer. Is this the seriousness of the Government? Is this the seriousness for the issue? It is very sad state of affairs. That too, a statement which was circulated 3 years 4 months back is an exact one. I am sorry to say that it is really a shame on the part of the Government .

One more thing, in three years and four months, was no action taken? Nothing happened in between? Nothing has been mentioned in the note which was circulated. When I was going through the note circulated now and earlier, I did not find anything about the action the Government has taken and that itself shows that they are admitting and I would like to come on record and say that all the unjust goes to the region of Telangana. This Babli and Alamatty projects are the last nail in the cocoon of Telangana, I would say. Such an injustice has been caused to the region of Telangana, now this is the last. The people of Telangana are going to starve for water also., not only for irrigation but also for drinking and thermal. According to the statement, not only Telangana, the .Nizam Sagar would dry out , Sriram Sagar would dry out, and now the Government talks about the bringing of Godavari waters to Hyderabad City . How are you going to get the waters to the city? Chevella-Pranahita Projects, Babli stopping the waters . First Sriram Sagar has to be filled, then Dummugudem then the waters will come Godavari, Chevella-Pranahita Singoor and Manjeera will dryout. What are you doing about it? The City of Hyderabad will rely upon the two reservoirs—Himayat Sagar and Osman Sagar. Or we have to pray and say…

SRI PONNALA LAKSHMAIAH ( MINISTER FOR MAJOR AND MINOR IRRIGATION):-- Sir, This is a case of Inter-water dispute. 1) The Krishna Tribunal is in session and it seized of all the matters. The arguments of the state are before the Tribunal. The basic para meters on which the complaint is made, the arguments are over, normally they do not change What we have given in the statement is an updated one and I would appreciate my learned friend who looked into this kind of information. As far as Babli is concerned, the steps that the State Government is taking right from 2005 till to-day, the Supreme Court's Interim Orders and the contempt on that again in 2009 and the present status is also updated. I do not see whether the report is being the same or not. It is an updated one and the facts are given The basic para meters and the basic contention do not change with the time. That is what all I would like to appeal.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు(ఖమ్మం) : అధ్యక్షా, గత మూడు సంవత్సరాలలో జరిగిన నష్టాన్ని ట్రిబునల్ ముందు మనకు జరిగిన అన్యాయాన్ని, ప్రభుత్వం చూపించిన అలసత్వాన్ని దృష్టిలో పెట్టుకొనే దీని మీద చర్చిస్తున్నాము. ఈ మూడు సంవత్సరాలలో జరిగిన ఇష్యూస్‌ని కమీషన్ దృష్టిలో పెట్టుకొని మీకు చెప్పలేదంటే that is not correct. కమీషన్ ముందు మన ప్రభుత్వ వాదనలో పస లేదనే కామెంట్స్ చేశారు కాబట్టి ఏ రకంగా చేశారు, ఆ పరిస్థితి ఎందుకు వచ్చింది, అధికారులు ఆ రకంగా ఎందుకు చేశారు, న్యాయ వ్యవస్థలో ఎందుకు జరిగిందనే విషయాన్ని తెలుసుకొని, దానిని రెక్టిఫై చెయ్యడం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారి సమక్షంలో ...

మిస్టర్ డిప్యూటి స్పీకర్: ఒవైసీ గారు అన్న మాట మీద మంత్రి గారు క్లారిఫికేషన్ ఇచ్చారు, regarding the same Statement placed before the House.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : గత మూడు సంవత్సరాలలో ఏమీ జరగలేదని ఆ నోట్ ద్వారా స్పష్టం అవుతుంది.

SRI AKBARUDDIN OWAISI:--Mr. Deputy Speaker Sir I totally disagree with what the Hon'ble Minister has just spoken. Even the statement is updated. If this note has been updated , I would like to ask the Government and the Minister, giving one example, there are many examples which I can give, I can give 20 to 50 examples as to the development which has happened during the last 3 years and 4 months that has not been mentioned in the note. I am giving one example, I would request the Chief Minister to make a note of it. For instance, in June, 2010, the new Krishna Water Dispute Tribunal has rejected the plea of A.P.Government for resurvey of Almatty Dam by the Survey of India. The Tribunal has given a clean chit to Karnataka by stating that the height of the dam was as per the agreement among the riparian state. I do not know why this crucial development does not find a mention in the note circulated by the Minister now. That is why,I say that the Government is not serious on this issue. It is a very important issue. We are losing our waters. That state is going to stop the waters year by year. In Almatty also, for the last 15 years we are depending on them, begging Karnataka to release waters. Or we have to lift our hands and pray God, " O God, please give us floods " Then only we have the waters in our state. If there are no floods, there is no water in our State. The Telangana region will be more affected. Andhra Pradesh Government is spending crores of rupees on the irrigation projects, what is the fate of 17 projects of Telangana? When there is no water, when you have invested huge money, whose money is that? It is the money of the tax payer of the State. When the water is not there, why are you investing huge money on these projects? Who is going to be benefited? God only knows who is going to be benefited. Everybody knows who is benefited. I do not want to go into the details of this.

I would request the Hon'ble Chief Minister to pull up the officials of the Irrigation Department who have prepared the incomplete note. When we are discussing on a serious issue, we expect also a serious note to be provided to all the Legislators sitting in the House.

మ.1.10

Sir, why had we failed to protect our water interests? I think mainly due to our casual approach. Sir, in fact, this issue is being discussed from 1969 onwards. From the year 1969, successive Governments are failing, and going on failing and failing, whereas Karnataka and Maharastra State Governments are going on and on with new construction of dams.

Sir, this subject, i.e., the construction of illegal projects by the neighbouring States is being slated virtually in every session of this House. From the year 1994 onwards, for 16 years this discussion is going on without delivering any result. This is happening despite the fact that the neighbouring States are bent upon flouting the rules and violating the Supreme Court orders and Union Government's direction. They are proceeding with illegal construction of dams on the rivers of Krishna and Godavari, raising their water storage capacities. Thus our riparian rights have been blatantly violated.

Sir, who is responsible for this sorry state of affairs? Sir, I think both the Congress and Telugu Desam Goverments have to equally share the blame for this. Instead of blaming each other for the sorry state of affairs, now it is high time that both of them came together and fought for securing our State's rightful share of waters.

Sir, the adverse impact of the failure of the successive State Governments has now been felt by our farmers as well as the general public in the recent years. The raising of dam levels as well as construction of illegal dams in both Karnataka and Maharastra States on Krishna and Godavari rivers has already started creating serious repercussions in our State. Sir, it is also ironical that the main political parties raise hue and cry on this important issue only when there are general elections or by-elections or the State experiences severe water shortage during lean seasons.

Sir, the Telugu Desam Government failed to stop violation of Alamatti Project and the Congress Government failed to stop the Babli Project. Sir, the AP Government had failed to protect its interests while presenting its case before the newly constituted Krishna Water Tribunal headed by Sri Justice Brijesh Kumar. Sir, even violating the interim injunction order of Supreme Court, the Maharastra Government went ahead with the construction of Babli Project. Not only that, the Maharastra Government did not stop there. It has proceeded with the construction of 13 other projects on river Godavari, much to the distress of our State. All are in different stages of completion, some are finished 70% and some 30% and the construction is going on in full swing.

Sir, recently, I paid a visit to Babli Project Area. We all know that Sri Ram Sagar Project was built up with a water storage capacity of 110 tmc and with the formation of silt during all these years, the storage capacity has come down to 87

tmc. Sir, the Babli project was constructed in such a manner that during lean seasons it will suck away the water stored at Sri Ram Sagar. Sir, whenever the water levels increase in Babli the gates will be raised and whenever the inflows get decreased, the gates will automatically get lowered, thus taking away the water stored in Sri Ram Sagar. Sir, what is this? This project within the project. What is happening and why are you failing to stop these things? Sir, above all, what is this Government doing? Sir, we have the Congress Government here in our State and in Centre we have Congress led UPA Government. In Maharastra also there is a Government headed by Congress Party. Then why is this Babli Project being constructed flouting all the rules and regulations and also blatantly violating the riparian rights of our State? Brushing aside our State's justifiable contention, the height of the Almatti Dam has been raised to an unacceptable extent. Sir, we have utterly failed to protect our justifiable interests and Karnataka and Maharastra States are proceeding with their illegal constructions. Sir, the Hon'ble Minister's statement does not agree on that count. He justified State Government's stand very well. But there is no mention about the recent Tribunal Judgment in his statement. He was unable to explain as to why our learned counsel and the legal experts have failed to prove the fact before the Tribunal. It is lack of sincerity and lack of commitment, I say. In fact, the Government has taken the issue for granted and it is no surprising that the results are going to be like that.

Sir, after seeing all these things, I was compelled to say one thing. In fact, I am sorry to say that but I am forced to. Right now, I feel like that there is no Government in this State. I feel that do we really have a Government here? If we have a Government, then what does it mean? Why are all these things happening? Where are we going?

جناب اکبرالدین اویسی: اسپیکر صاحب! ایسا دکھائی دے رہا ہے کہ بس حکومت ہے، صرف نام کی ہے۔ چلا کون رہا ہے؟ تو بس اللہ چلا رہا ہے۔ حکومت جیسا چل رہی ہے، چل رہی ہے، جیسا جا رہی ہے، جا رہی ہے۔

Sir, the Almatti issue really came to lime-light during the period when Late Sri P. Janardhana Reddy was the CLP Leader and Sri N. Chandrababu Naidu was the Chief Minister. It was Sri P. Janardhan Reddy who brought this issue to the fore that the construction of Almatti Dam was in violation of Bachawat Tribunal Award. But the fact was that the Telugu Desam Government was unable to act on this, in the manner required. Sir, when the Telugu Desam Party Government was here, UF Government was there at Centre. We all know that Telugu Desam Party played a very key and important role during that time supporting the UF Government headed by Sri Deve Gowda, ruling at the Centre. But Telugu Desam Party failed to stop the violation being perpetrated by Karnataka Government. Sir, the result is that AP is at the mercy of Karnataka during the past 15 years to get its due share of water. The reason is that Karnataka raised the height of Almatti Dam violating all norms to create a high storage capacity. Sir, in the recent years, inflows to Nagarjuna Sagar Dam have been decreased considerably, with the result, both the farmers and the ordinary people are facing severe water shortage problems. Our share of water became less; we are dependent more and more on

monsoon and flood waters coming from Almatti. Now, we are at the mercy of Karnataka.

Sir, the fact is that both the Telugu Desam and Congress Party Governments have utterly failed to protect the State's water interests. Now, both the farmers and ordinary people are suffering for want of their due share of water. Sir, last year, a thermal power station was shut down, only because of shortage of water. Karnataka State Government did not stop with the construction of Almatti Dam. Now, it has ventured upon constructing several barrages in the Krishna River Basin. Numerous barrages are coming on rivers Bheema, Tunga Bhadra etc. These are illegal constructions, in excess of the water allocations. Our State Government was unable to represent the facts properly before the newly constituted Krishna Water Tribunal, with the result; the Government has failed to protect the State's water interests.

It is obvious that a number of barrages and dams are being constructed on the rivers of Krishna and Godavari, by the Karnataka and Maharastra State Governments. This is certainly going to make our State desert. Yes, if we do not take care, in future, our State will certainly become a desert. Sir, Telangana area will become a desert. Here, we have a Major and Medium Irrigation Minister representing from Telangana Region but it was an irony that he was unable to protect the interests of this region.

మ.1.20

Once again I say that. This is like the last name in the cocoon of Telangana. How long Telangana is going to suffer? How many people of Telangana are going to suffer? If suffering is increased injustice is caused repeatedly. This is only a demand because if injustice is not caused and justice is done then the demand for separate Statehood would not have arisen at all. Andhra Pradesh has been knocking at the doors of the successive Union Governments headed by United Front, National Democratic Alliance and the United Progressive Alliance and the respective Prime Ministers Sarvasri Deve Gowda, I.K. Gujral, Attal Behari Vajpayee and Dr. P. Manmohan Singh. The State has also taken Ithe issue to the State High Court and the Supreme Court without success. Why are we not succeeding? Where are we failing is the question. Why are we not succeeding? What are the reasons for not succeeding? It has to be looked into. I hope the Minister will give answer for this. Why are we not succeeding?

جناب اکبرالدین اویسی: اسپیکر صاحب! ہم کیوں ہارتے جارہے ہیں بار بار؟ کیوں ناکام ہوتے ہیں ہم بار بار؟ ہمارے اندر کہاں پر کمی ہے؟ ہماری غلطیاں کہاں پر ہیں؟ ہم کہاں پر چوک جاتے ہیں، جس کی وجہ سے مہاراشٹرا اور کرناٹک ہمارے پانی کو لے لیتے ہیں؟

The Central Water Commission is unable to come to the rescue of the State by restraining the neighbouring two States from over-exploiting the river waters beyond their rightful share. Mr. Pawar is there for the State of Maharastra. Mr. Moily is there for the State of Karnataka. But, who is there for us at the Centre? The Government has to give reply to this. Who is there for you? I would say that we are here for you. Please take us together into confidence and let us all go together, fight and get waters for us. The situation is becoming alarming not only because the dams and barrages constructed in violation of Tribunal Awards and Court Orders by the neighbouring States

affecting the inflows into the existing dams in our State but also because the new irrigation projects being constructed across the State would not have any water at all. The Jala Yagnam runs the risk turning the various irrigation projects that are being construcgted in the State into monuments due to non-availabiolity of water. They are going to become mere monuments. The State Glovernment has taqken up 86 irrigation projects under Jala Yagnam with a total outlay of Rs.1,79,891 crores and already, an amount of Rs. 53,206 crores has been spent from the years 2004-05 to 2009-10. This amount of tax payers' money would go in collosal waste if Karnataka and Maharastra are not stopped immediately from the utilization of Krishna and Godavari waters for their dams and barrages unauthorizedly and illegally consrtructed by them.

Sir, there are many details, which I want to speak about but there is shortage of time. I am, therefore, just going briefly. Our Party, the MIM, therefore, urges the Chief Minister to lead an All Party Delegation to the Prime Minister, Dr. P. Manmohan Singh and the UPA Chair-Person, Smt. Sonia Gandhi to urge them to prevail upon the two States of Karnataka and Maharastra not to adversely affect the Andhra Pradesh Riparian rights. For this, we all have to go together. I once again say. Let us not dig the old graves. Let us see what we have to do in future. For that we all have to go together. As far as my Party, the MIM is concerned I would like to tell the State Governmenbt and the Chief Minister Sri Rosaiah Saheb that whatever co-operation is needed and required we are there with you. We are there with the Government. We are there for this issue and we want the issue to be solved. But, at the same time, I would like to tell one thing. We have met the Prime Minister, Dr. P. Manmohan Singh once before also and we have tried in vain. Now, we have to explore new ways and means as to how we can stop the over-exploitation of river waters by Karnataka and Maharastra. We have an experienced Leader of Opposition here also who can help us and who can guide us. We have all experienced leaders here. I requesat the Government tio please take the opposition into confidence. Do not take the criticism of the opposition as mere criticism.

جناب اسپیکر صاحب! آپ تنقید کو محض تنقید کے طور پر مت لیجئے، بلکہ اسے تعمیر و اصلاح کے طور پر لیجئے۔

Take the criticism as constructive criticism, which is being offered to the Government. Take our opinion. Take us into confidence. Let us all go and sit there till we succeed to stop the States of Maharastra and Karanataka from constructing the on-going projects illegally. Let us all decide that we are going there and would not return till we stop them. No matter – whatever ways or legal ways or any other ways staging dharnas and sitting for hunger strikes – whatsoever it is, because it is very, very important folr the State of Andhra Pradesh. It is very, very important matter.

I would like also to congratulate the Leader of Opposition for demanding in the last BAC meeting to take up this issue as the first issue. It is very important issue. At the same time, I would say that we all have to come together to take immediate steps for filing fresh cases in the Apex Court against the neighbouring two States by engaging experienced and learned lawyers to highlight our State's grievances effectively.

MR.DEPUTY SPEAKER: Please conclude.

SRI AKBARUDDIN OWAISI: Sir, I am concluding. I say this because the opposition parties feel that our experts have not argued well. They have evidence with which they have prov ed. I can also prove that all our legal experts have failed. Therefore, we need to hire new legal experts. You can take the names from the opposition parties who suggest the best lawyers for these cases. Take them into confidence so that we can fight the cases successfully. My party also demands to urge the Central Water Commission to depute separate experts' team to Maharastra and

Karanataka for on- the-spot study at the ground level vis-a-vis Andhra Pradesh grievances also. My party demands to utilize the services of prominent irrigation experts including the retired ones to assist the legal team for putting across the State case effectively before the new Krishna Waters Disputes Tribunal. My party also demands to request the Union Government to constitute new Godavari Waters Disputes Tribunal also. If it is okay I would say that before going to meet the Prime Minister and the UPA Chair-Person let an All Paty Delegation of Floor Leaders go and visit Babli and let us see there. It is very good. Seeing is very good. Let us all go together and let the Chief Minister lead the Delegation to see what actually is happening there. Then we will go and meet the Prime Minister and the UPA Chair-Person. The Chief Minister should seek the intervention of the Union Government to take the experts to Allmatti dam land Babli and other barrages in the neighbouring two States to assess the extent of violation by them.

I thank you very much for giving me this opportunity. I once again say that we are all one. We want to fight as one. The Government should take the opposition into confidence. I have strong belief that our case is very strong and we will succeed if not today at least tomorrow. I hope and trust that we are going to win this case soon and we are going to get our rightful share of river waters to our State of Andrha Pradesh early.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు కూడా ఉన్నారు. బాబ్లీ, ఆలమట్టి ప్రాజెక్టుల మీద ఒక రోజులో మనం చర్చ పూర్తిచేద్దామనుకున్నాం. ఇప్పటికి ఇది మూడో రోజు. అందుకనే నెల్లూరు సన్న బియ్యానికి సంబంధించిన విషయం వచ్చినా మేము ఈ సబ్జెక్ట్ పూర్తి చేయాలనే ఉద్దేశంతోనే ఉన్నాం. ఇప్పటికే మ.01.30 గం.లు అయింది కాబట్టి ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకే సభను వాయిదా వేయకుండా ఈ సబ్జెక్ట్ పూర్తి చేస్తే బాగుంటుంది. నేను ముఖ్యమంత్రి గారిని కూడా రిక్వెస్ట్ చేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: I have been repeatedly saying that we need to regulate the time if the business of the House needs to run.

శ్రీ జి.కిషన్‌రెడ్డి : అధ్యక్షా, ఇదే శాసన సభలో సెప్టెంబరు 1వ తేదీ నాడు గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ బాబ్లీకి సంబంధించిన ప్రాజెక్టు విషయంలో గానీ, కృష్ణా నదికి సంబంధించిన ప్రాజెక్టుల విషయంలో చర్చ జరిగింది. ఆ రోజు మంత్రి గారు 20 పేజీల నోట్ ఇచ్చారు. కానీ మేటర్ ఏమీ మారలేదు. అక్కడక్కడ పదాలు మార్చారు. ఈ పది నెలల కాలంలో 3 పేజీలు కలిపి మరలా అదేనోటును ఇప్పుడు రిపీట్ చేశారు. సేమ్ నోటు నా దగ్గర ఉంది. సేమ్ అక్షరాలు, పదాలు, అర్థాలతో నోట్ నా దగ్గర ఉంది. అంటే ఈ 10 నెలల్లో కేవలం మూడు పేజీలు యాడ్ అయ్యాయి. ఎందుకంటే ఆరోజు శాసన సభలో......

(శ్రీ దానం నాగేందర్‌చే సభకు అంతరాయం)

నేను మాట్లాడుతుంటే మీరు రన్నింగ్ కామెంటరీ ఎందుకు చేస్తున్నారు? ముఖ్యమంత్రి గారు మీరైనా చెప్పండి. మీరు మమ్మల్ని అంటారు కదా?

MR.DEPUTY SPEAKER: Kishan Reddy garu, I will control him. You don't have to remind the Hon'ble Chief Minister. I will control him.

శ్రీ జి.కిషన్‌రెడ్డి : ఆనాటి గౌరవ ముఖ్యమంత్రి గారు సెప్టెంబరు, 1 వతేదీన తీర్మానం చేశారు. సుప్రీం కోర్టు తీర్పును మహారాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నది మీరు ఇంటర్‌వెన్షన్ అయి మాకు న్యాయం చేయండని ఆరోజు ముఖ్యమంత్రి గారు తీర్మానం చేస్తే 2009 వ సంవత్సరం సెప్టెంబరు, 1వ తేదీన ఏకగ్రీవంగా

అన్ని పార్టీలు ఇదే శాసనసభలో తీర్మానం ఆమోదించారు. దానికి ఇంత వరకూ అతీ గతీ లేదు. ఆల్మట్టికి సంబంధించి గానీ, బాబ్లీకి సంబంధించి గానీ ఇదే శాసనసభలో గత 15 సంవత్సరాలుగా కర్ణాటకకు సంబంధించి, గత 5 సంవత్సరాలుగా బాబ్లీకి సంబంధించి చర్చ జరుగుతున్నది. తీర్మానాలు కూడా చేశాము. కానీ ఫలితాలు మాత్రం ఏమీ రావడం లేదు. ఈరోజు చేతులు కాలాక ఆకులు పట్టుకున్న విధంగా మన ప్రభుత్వ వ్యవహారం కనిపిస్తున్నది.

మ.1.30

అధ్యక్షా, ఈ రోజు బాబ్లీకి సంబంధించి అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించిన జీవన్మరణ సమస్య ఈ గోదావరి నీటికి సంబంధించింది. ఈ రోజు మనం ఫెడరల్ వ్యవస్థలో వున్నప్పుడు, ఒక రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నప్పుడు సుప్రీంకోర్టు తీర్పును కూడా ఆ రాష్ట్రం పట్టించుకోనప్పుడు, హక్కులను కాలరాస్తున్నప్పుడు ఎవరు పట్టించుకోవాలి? మనమేం చేయాలి? మన రాష్ట్ర ప్రభుత్వం ఏం చేసిందనేది ఈ రోజున నేను ప్రశ్నిస్తున్నాను. సుప్రీంకోర్టు మనకు అనుకూలంగా తీర్పిచ్చింది. రాజకీయంగా ఈ రోజు మనల్ని ఎన్నుకున్నటువంటి ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత మనపైన వున్నది. కానీ, ఈ రోజు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా ఆ మహారాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటే ఇది పూర్తిగా మన వైఫల్యమే. పాపం లక్ష్మయ్య గారిని... పాపం ఆయనేం చేస్తారు అధ్యక్షా? ఆయన అసహాయుడు, ఆయన చేతుల్లో ఏం లేదు. సుప్రీంకోర్టు తీర్పిచ్చింది. అయినా అక్కడి ప్రభుత్వం పట్టించుకోకపోతే పొన్నాల లక్ష్మయ్య గారు ఏం చేస్తారు? ఆయన్ని అని లాభమేముంది? ముఖ్యమంత్రి గారేం చేస్తారు? అయినా ఈ రాష్ట్రంలో మీరు ఎన్నికలకు ముందు సోనియాగాంధీ గారిని చూసి ఓట్లేయండని అడిగారు. చాలాసార్లు మీరు, మా సోనియాగాంధీని చూసి జనం మాకు ఓట్లేశారని చెప్పారు.

ఈ సందర్భంగా నేను ఈ అసెంబ్లీ ద్వారా, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ రోజు ప్రధానమంత్రిగా గాని, లేకపోతే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా గాని ఈ రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత వారిపై వున్నదా, లేదా చెప్పాల్సిందిగా మేము కోరుతున్నాము. ఎందుకంటే, సోనియా గాంధీ గారి పేరు మీద మనం ఓట్లేశాము, ఈ రాష్ట్ర ప్రజలు 33 మంది సభ్యులను ఎంపీలుగా గెలిపించారు. కాంగ్రెస్ పార్టీని ఈ రోజు అధికారంలో ఇక్కడ కూర్చోబెట్టారు. మరి ఈ రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత మీకుందా, లేదా అనేది ఈ రోజు చెప్పాల్సిన అవసరముంది. సుప్రీంకోర్టు తీర్పును కూడా కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేక పోతుందంటే ఫెడరల్ వ్యవస్థలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాల్సిన అవసరముంది. ఆ విషయాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేసిందా అని అడుగుతున్నాను. ఈ రోజు మధ్యంతర ఉత్తర్వులను ఖాతరు చేయడం లేదు. ఇక్కడ మహారాష్ట్రను మనకు ఫేవర్ చేయమని అడగడం లేదు. మన హక్కులను కాలరాస్తున్నది మహారాష్ట్ర ప్రభుత్వం. సుప్రీంకోర్టు మనకు అనుకూలంగా తీర్పిచ్చినప్పుడు, మధ్యంతర ఉత్తర్వులిచ్చినప్పుడు వాటిని అమలుచేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి వుందా, లేదా అని అడుగుతున్నాను.

ఈ రోజు నేను ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. మీరు ప్రధానమంత్రి గారిని అడిగారా? ప్రధానమంత్రి గారు ఏం చేశారు? ప్రధానమంత్రి చెప్పినా కూడా మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోకపోతే ఈ రోజు అన్ని పార్టీలను తీసుకుని రాష్ట్రపతి గారి దగ్గరకు వెళ్లాలి. రాష్ట్రపతి దగ్గరకు వెళితే న్యాయం చేయాల్సిన బాధ్యత

భారత రాష్ట్రపతిగా, రాజ్యాంగ అధినేతగా భారత రాష్ట్రపతి మీద వుందనే విషయాన్ని గుర్తించి మనం ఏ రోజన్నా వెళ్లి అడిగామా? మనం తీర్మానం చేసి సంవత్సరమైంది. తీర్మానం కాపీ కూడా మనం కేంద్రానికి పంపించాము. ఆ కాపీ ఎక్కడికి పోయింది? చెత్తబుట్టలో వేశారా? ఈ అసెంబ్లీ నుంచి అన్ని పార్టీలు తీర్మానం చేసి పంపితే కేంద్ర ప్రభుత్వం ఏం స్పందించింది, ఏం చేసింది? బాబ్లీ కడుతున్నప్పుడు మనం తీర్మానం చేశాము.

అధ్యక్షా, ఇక్కడ ఫోటో వుంది.(దినపత్రికను చూపిస్తూ) 15 గేట్లు పెట్టారు. పూర్తి స్థాయిలో గేట్లే కాదు, విద్యుత్ సబ్ స్టేషన్ కూడా ఏర్పాటు చేశారు. గేట్లు దిగడానికి కావాల్సిన విద్యుద్దీకరణ చేశారు. అన్ని రకాల పంపులకు సంబంధించిన విద్యుద్దీకరణ చేశారు. ఈ రోజు పూర్తి స్థాయిలో ప్రాజెక్టు రెడీగా వుంది. ఏ రోజైనా నీళ్లు రాకుండా ఆపడానికి ప్రాజెక్టు సిద్ధంగా వుంది. కాబట్టి, ఇప్పటికైనా పూర్తి స్థాయిలో ఆలోచన చేయాలి.

నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కర్ణాటకకు, తమిళనాడుకు మధ్య జలవివాదం వస్తే కర్ణాటకలో తమిళవాళ్లను పట్టుకుని ఆస్తులను ధ్వంసం చేశారు. తమిళనాడులో కర్ణాటక వాళ్లను పట్టుకుని ఆస్తులను ధ్వంసం చేశారు. అంత ఉద్రిక్త వాతావరణం వున్నప్పుడు కూడా అప్పుడు ప్రధానిగా వున్నటువంటి అటల్ బిహారీ వాజ్‌పాయ్ గారు, ఇద్దరు ముఖ్యమంత్రులనూ కూర్చోబెట్టి ఆ రోజు సమస్యను పరిష్కరించిన విషయాన్ని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి నేను గుర్తు చేస్తున్నాను. మరి మీరేం చేశారు? ఈ సమస్య పరిష్కారం కోసం మీరు చొరవ తీసుకోవాల్సింది పోయి, చొరవ తీసుకున్నా కూడా ఏం చేయలేకపోయారు. చివరకు మనమందరం సుప్రీంకోర్టుకు వెళ్లాము. సుప్రీంకోర్టు కూడా మనకు అనుకూలంగా తీర్పిస్తే, ఆ తీర్పును కూడా అమలుచేయించుకోలేని అసమర్థ ప్రభుత్వం ఈ రోజు మన రాష్ట్రంలో వుందని ఆరోపిస్తున్నాను. అసమర్థ ప్రభుత్వమిది. ఎందుకంటే, ఒకసారి సుప్రీంకోర్టు తీర్పిస్తే కూడా దాన్ని అమలు చేయించుకోలేని పరిస్థితుల్లో ఈ ప్రభుత్వముంటే, మీ పార్టీకి ఓటేసిన పాపానికి మీరు ఆంధ్రప్రదేశ్ ప్రజల మీద భస్మాసుర హస్తం పెడుతున్నారు. ఇది న్యాయమా అనేది ఈ రోజున ఆలోచన చేయాల్సిన అవసరముంది.

అధ్యక్షా, బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం మనకు కర్ణాటకకు సంబంధించిన మిగులు జలాలు వాడుకునే అధికారమున్నది. ఆ అధికారాన్నిప్పుడు బ్రిజేష్ కుమార్ కమిటీ ఇచ్చే తీర్పు సందర్భంగా, ఆ మిగులు జలాలు పూర్తిగా మన నుంచి తీసివేసి కర్ణాటకకు ఇచ్చే అవకాశం కన్పిస్తున్నది. కాబట్టి, నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ నేపథ్యంలో ఈ రోజు రాష్ట్రంలో వున్నటువంటి అనేకమైన ప్రాజెక్టులు అధ్యక్షా.. తెలుగు గంగ ప్రాజెక్టు అనుమానాస్పదంగా వుంది. ఎస్ఎల్‌బీసీ గాని, ఎస్ఆర్‌బీసీ గాని, భీమా, పులిచింతల, వెలుగొండ, హంద్రీనీవా, గాలేరు–నగరి, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ వంటి వెనుకబడిన ప్రాంతాలలో వున్నటువంటి ఈ 11 నీటి పారుదల ప్రాజెక్టులు మిగులు జలాల ఆధారంగా మనం కట్టుకున్నాము. ఈ రోజు ఆల్మట్టి కారణంగా, బ్రిజేష్ కమిటీ తీర్పులో ఆ మిగులు జలాలు మనకు రాకుండా చేసినట్లైతే, కర్ణాటకకు మిగులు జలాలను అడ్డుకునే అధికారం కల్పించినట్లైతే ఈ 11 నీటిపారుదల ప్రాజెక్టులేవైతే వున్నాయో, వాటి భవిష్యత్తు ఏమౌతుంది? అక్కడున్నటువంటి ప్రజల భవిష్యత్తు ఏమౌతుందనేది ఈ రోజు మనం ఆలోచన చేయాల్సిన అవసరమున్నది.

కాబట్టి, ఖచ్చితంగా ఏదైతే గతంలో బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం మనకు అధికారముందో, ఆ అధికారాన్ని పూర్తిగా బ్రిజేష్ కుమార్ కమిటీలో కూడా మనకు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. దానికి కావాల్సినటువంటి సరైనటువంటి వాదన వినిపించాలి. మాకు వచ్చిన ఇన్ఫర్మేషన్ ప్రకారం

ఆ వాదన వినిపించలేకపొయ్యారు. మాకు పూర్తి జలాలు మేము అడగమనే విధంగా, ఏవైతే ప్రాజెక్టులు ఇప్పటికే కట్టామో, ఏవైతే ప్రాజెక్టులు కడుతున్నామో ఆ ప్రాజెక్టులకు మిగులు జలాలు మేము అడగమని చెప్పి ఈ ప్రభుత్వం రాసిచ్చింది. ఇది వాస్తవమా, కాదా చెప్పాల్సిందిగా కోరుతున్నాను. ఆ రకంగా బ్రిజేష్ కమిటీకి రాసివ్వడంతో ఏమంటున్నారు? సుప్రీంకోర్టులో ఏమన్నా స్టే వస్తుందేమోనన్న అనుమానంతో మేము ఈ మిగులు జలాలు అడగమని రాసిచ్చారు. వీళ్లకి ఆ అధికారం ఎవరిచ్చారు అధ్యక్షా? ఒక దిక్కు నువ్వు ప్రజాధనం పెట్టి ప్రాజెక్టులు కడుతూ, ఆ ప్రాజెక్టులకు సంబంధించిన మిగులు జలాలు మేము అడగమనిచెప్పి రాసిచ్చే అధికారం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎవరిచ్చారు? ఇది ప్రజల జీవితాలతో చెలగాటమాడటం కాదా అని అడుగుతున్నాను. ఈ రకంగా రాసిచ్చే అధికారం ఎవరిచ్చారు మీకు? సుప్రీంకోర్టులో స్టే వస్తుందేమోనన్న అనుమానంతో మీరు రాసిచ్చారు. కానీ, మీరు ఏ రకంగానైతే పోరాటం చెయ్యాలో, ఏ రకంగానైతే కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలో ఆ విధంగా మీరు తీసుకురాలేకపోయారు. కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి, రాష్ట్రానికి న్యాయం చేయడంలో, రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడటంలో మీరు వైఫల్యం చెందారు.

అధ్యక్షా, ఈ రోజు చాలా విషయాలు... ఆల్మట్టి ఎత్తు విషయంలో, బ్రిజేష్ కుమార్ కమిటీకి సంబంధించినటువంటి ట్రిబ్యునల్ తీర్పును వెలువరించడంలో మన హక్కులను పరిరక్షించేందుకు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, రైతులు, మేధావులు అందరం కలిసికట్టుగా పోరాటం చెయ్యాలి. ఆ పోరాటానికి ప్రభుత్వం ఇంతవరకు ఏదన్నా ఇనిషియేషన్ తీసుకుందా అని నేను అడుగుతున్నాను. గత సంవత్సరం శాసనసభలో మనం చేసినటువంటి తీర్మానం కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. మనకు న్యాయం చేయడం కోసమైనా పట్టించుకోలేదు. ఆ తరువాత మహారాష్ట్ర అదేపనిగా గేట్లు పెట్టింది. క ర్ణాటకలోని ఆల్మట్టికి సంబంధించి కూడా అదేవిధిగా కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను. గత తీర్మానం చేసి ఇప్పటికి పది నెలలు అయ్యింది. పది నెలలుగా, యధేచ్ఛగా గేట్లుపెట్టి పూర్తి స్థాయిలో ప్రాజెక్టు పూర్తైపోయింది. ఈ బాబ్లీ దగ్గర చేయాల్సిందేమీ లేదు, అన్ని రకాల పని పూర్తైపోయింది. మరి సంవత్సర కాలంపాటు మీరేం చేశారని అడుగుతున్నాను. రైతు సంఘాలతో మీటింగ్‌లు పెట్టారా, ఆ తరువాత ఆల్‌పార్టీ మీటింగ్‌లు పెట్టారా, ఆ తరువాత ప్రజలను చైతన్యం చేశారా, అవసరమైతే మీరు రాష్ట్రపతి దగ్గరకు వెళ్లారా, ప్రధానమంత్రి దగ్గరకి వెళ్లారా, అని నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం పుండు ఒక దగ్గరుంటే, మందు ఒక దగ్గర వేస్తుంది. ఏ పుండుకు ఏం మందు కావాలో ఆ మందు పెట్టడంలో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందింది. మీకు చిత్తశుద్ధి వుంటే, ఈ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌పార్టీకి ఓట్లు వేసినందుకు మీరు ఖచ్చితంగా సోనియా గాంధీ గారితో మాట్లాడి, మహారాష్ట్ర ప్రభుత్వానికి ఒక్కటే ఒక్క ఫోన్ చేయిస్తే, బాబ్లీ కట్టడం ఆపండని చెప్పి సోనియా గాంధీ గారు మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ఒక్క ఫోన్ చేస్తే ప్రాజెక్టు ఆగిపోతుంది.

మ. 1.40

అధ్యక్షా, మీకు రాష్ట్ర ప్రజల మీద పట్టింపు లేదు. కాబట్టే, మీరు ఇంత వరకు చర్యలు తీసుకోవడం లేదు. లేకపోతే అప్పుడు కూడా వినకపోతే ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలందరినీ సంఘటితం చేసి భారత రాష్ట్రపతి వద్దకు విజ్ఞాపన పత్రం తీసుకొని మనందరం వెళదాం. ఏ రాష్ట్రానికి కూడా అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీల మీద ఉంది. మన రాష్ట్రానికి అన్యాయం చేస్తూ, మహారాష్ట్ర

ప్రభుత్వం అక్రమంగా 15 ప్రాజెక్ట్లను కడుతున్నది. బాబ్లీ ప్రాజెక్ట్ను సుప్రీం కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా కడుతున్నది. ఈ రోజు తెలంగాణ జిల్లాల్లోని ఆరు జిల్లాల జీవన్మరణ సమస్య, సాగునీటి సమస్య, త్రాగునీటి సమస్య, బ్రతుకు తెరవు సమస్యగా ఉంది. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఇక్కడి మట్టి తీసి అక్కడ వేస్తున్నాము, అక్కడి మట్టి తీసి ఇక్కడ వేస్తున్నాము. అది ఏమీ ఉపయోగం కాదు. మీరు నీరిచ్చి, జాతీయ ఉపాధి హామీ పథకం అమలు చేస్తే అక్కడ అనేక రకాలైన ఉపయోగాలు ఉన్నాయి. తెలంగాణ జిల్లాలోని ఆరు జిల్లాల జీవన్మరణ సమస్య అయినటువంటి శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ గాని మిగతా ప్రాజెక్ట్ల విషయంలో గాని మనందరికీ తెలుసు.

MR. DEPUTY SPEAKER: You need to conclude. The time allowed is over.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, అలీసాగర్ ప్రాజెక్ట్కు 200 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాం. ఎక్కడా కూడా ఉపయోగం లేదు. ఈ రోజు మనం వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ప్రాజెక్ట్లు కడుతున్నాం. పోలవరం ప్రాజెక్ట్ కడుతున్నాము. ప్రాణహిత-చెవేళ్ల ప్రాజెక్ట్ కట్టాలని అనుకుంటున్నాము. ఈ ప్రాజెక్ట్లన్నింటినీ కూడా కట్టాలనుకుంటే, ఈ రోజు మహారాష్ట్రలోని బాబ్లీ నుంచి నీరు రాకపోతే, వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్ట్లు కడతామని చెప్పి ప్రజలకు ఆశ చూపి, ప్రజలతో ఓట్లు వేయించుకొని ఈ రోజు అవి కట్టనట్లైతే అది ఒక రకమైన చర్చ అవుతుంది. కాని, ఇప్పటికైనా రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా ఖచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక సమగ్రమైన కార్యాచరణ ప్రణాళిక ఈ రోజు శాసన సభలో ప్రకటించాలి. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కాపాడవల్సిన బాధ్యత ఈ రోజు మీ పైన ఉన్నది. మీరు ఏ కార్యక్రమాలు తీసుకున్నా అన్ని ప్రతిపక్ష పార్టీలు మీ వెంట ఉండి మీకు సహాయసహకారాలు అందిస్తాం. అవసరమైతే మీకంటే ముందు ఉంటాము. కాబట్టి ఆ రకంగా చర్యలు తీసుకోవల్సిన బాధ్యత మీ పైన ఉన్నది. సోనియా గాంధీ గారు జోక్యం చేసుకోవల్సిన అవసరం ఉన్నది. సోనియా గాంధీ గారు జోక్యం చేసుకోలేకపోతే ఆంధ్రప్రదేశ్ ప్రజలు క్షమించరని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అధ్యక్షా, ఇప్పుడు మిత్రులు కిషన్ రెడ్డి గారు చాలా ఆవేశంగా మాట్లాడారు. నేను సబ్జెక్ట్లోకి పోను కాని, సోనియా గాంధీ గారిచే మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ఒక్క ఫోన్ చేయిస్తే చాలు అట్లా బాబ్లీ ప్రాజెక్ట్ ఆపివేస్తారనే మాట పదే పదే చెప్పారు. నిన్న, మొన్న ప్రతిపక్ష నాయకులు 10 నిమిషాలు సార్, ముఖ్యమంత్రి గారు ఇది అనుకుంటే 10 నిమిషాల్లో అయిపోతుందని వారు కూడా అన్నారు. నేను అనేదొకటే సార్, సోనియా గాంధీ గారితో మేము చెప్పిస్తామా లేదా అనేది అది ప్రక్కన పెట్టేదాం. కాని, బిజెపి పార్టీలో ఇతను చాలా పాపులర్ లీడర్. ఇతను ఈ దేశానికి BJYM అధ్యక్షులుగా ఉన్నారు. ఇప్పుడు ఈ రాష్ట్రానికి బిజెపి అధ్యక్షులుగా ఉన్నారు. నేను అతనికి ఒక రెక్వెస్ట్ చేస్తున్నాను. మహారాష్ట్రలోని బిజెపి ప్రెసిడెంట్కు మీరు ఫోన్ చేసి ఒక స్టేట్మెంట్ ఇప్పించండి.

(ఇంటరప్షన్స్)

సార్, నేను ఒక అప్పీల్ చేస్తున్నాను. నేనేదో ఆర్గ్యుమెంట్ కోసం కాదు. మాకు కూడా చేతులు బలోపేతం అవుతాయి. దయచేసి కిషన్ రెడ్డి గారు ఈ రోజే మీరు మహారాష్ట్ర భారతీయ జనతా పార్టీ ప్రెసిడెంట్కు ఫోన్ చేసి బాబ్లీ ప్రాజెక్ట్ మాకు అవసరం లేదు, బాబ్లీ ప్రాజెక్ట్ను అన్యాయంగా కడుతున్నారు. అక్కడ రైతులందరు కూడా చాలా ఇబ్బందిపడి పోతున్నారు, మా భారతీయ జనతా వాళ్లు ఆంధ్రలో చాలా ఆందోళన చెందుతున్నారు అనేది ఒకటి. ఆల్మట్టి ప్రాజెక్ట్ విషయంలో కూడా అన్యాయం జరిగింది అనేది రెండవది.

కాబట్టి, లేదు మేము ఇప్పటికైనా గేట్లు తగ్గించుకుంటాం, మేము పెంచిన ఎత్తు తప్పు అయిందని చెప్పిస్తే, యడ్యూరప్ప గారికి ఇతను ఫోన్ చేస్తేనే వెంటనే ఆర్డర్ వేసేస్తాడు. దయచేసి ఆ రెండు చేయించమని చెప్పండి, అప్పుడు మా రెండు చేతులు బలోపేతం అవుతాయి. అప్పుడు మీ నిజాయితీ ఏమిటనేది తెలుస్తుంది. వూరికే డైలాగులు కాదు కిషన్ రెడ్డి కొంచెం మాట్లాడే ముందు వెనకా ముందూ చూసి మాట్లాడండి. Subject కి confine అవ్వండి. సోనియా గాంధీ గారిని ఇక్కడ ఎందుకు తీసుకరావాలి?

MR. DEPUTY SPEAKER: I have already advised the Member.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అధ్యక్షా, ఒక వేళ మా ప్రభుత్వం ఏమి చేస్తున్నది, ముఖ్యమంత్రి, మంత్రులు ఏమి చేస్తున్నారు అని అనండి. అంత వరకే గాని అనవసరంగా సోనియా గాంధీ గారిని ఇక్కడ లాగడం సరైనది కాదు.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, నేను ఏమనంటున్నానంటే ఎన్నికలకు ముందు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇంటింటికి సోనియా గాంధీ గారి ఫోటో పంపి, మీరు ఓటు వేయండి, సోనియా గాంధీ గారికి మద్దతు తెలియజేయండని అన్నారు. కాబట్టి వారి బాధ్యత ఉందని గుర్తు చేస్తున్నాము.

MR. DEPUTY SPEAKER: Please leave it at that.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో నేను ముఖ్యమంత్రిని అయితే, మా పార్టీ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా మహారాష్ట్ర తో, కర్ణాటకతో మాట్లాడుతాను. అప్పుడు అవకాశం ఇవ్వాల్సిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అధ్యక్షా, ఒక్క నిమిషం మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

MR. DEPUTY SPEAKER: We leave it at that. రంగారెడ్డి గారు మాట్లాడండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ఇప్పుడు మన రాష్ట్ర ప్రయోజనాలను.....

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః చిన్న అప్పీల్ సార్.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః చంద్రబాబు నాయుడు గారు మాట్లాడండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, రఘువీరా రెడ్డి గారు మాట్లాడినా దాన్ని తప్పు పడుతున్నాను. ఎందుకంటే ఈ రోజు ఇక్కడ నేషనల్ పార్టీస్ ఉన్నాయి, రీజినల్ పార్టీస్ ఉన్నాయి. మీకు నేషనల్ పార్టీ క్రింద వేరే రాష్ట్రాల్లో పార్టీలు ఉన్నాయి. అదేమాదిరిగా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉంది. ఇప్పుడు మీరు మాట్లాడిన మాటలు ఎట్లా ఉన్నాయంటే అనుకోకుండా మీరు ఒప్పుకున్నట్లు అవుతుంది. అంటే మీరు కర్ణాటక రాష్ట్రానికి, మహారాష్ట్ర రాష్ట్రానికి గాని చెప్పలేరు. కాబట్టి మేము కూడా కర్ణాటక రాష్ట్రానికి, మహారాష్ట్ర రాష్ట్రానికి గాని చెప్పలేము, ఢిల్లీకి కూడా మేము చెప్పలేము అనే విధంగా మీరు మాట్లాడుతున్నారు. ఇది చాలా దారుణం. ఇది చాలా బాధాకరం. దయచేసి issueను dilute చేయవద్దు. ఈ రాష్ట్రములో

సీరియస్ ఇష్యూ గురించి ఆయన చెప్పాడు. మనందరం కలిసి ఆ రాష్ట్రంలో కూడా అన్ని రాజకీయ పార్టీలు కలసి ఒకటి అవుతున్నారు. మాకు అయితే ఆ సమస్య లేదు. ఎందుకంటే మాది ఒక రీజినల్ పార్టీ కాబట్టి, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడంలో అందరికంటే మేము ముందు ఉంటాము. మేము రాజీపడే సమస్యే లేదు. మీకు అలాంటి సమస్యలు ఉన్నాయి. అందుకనే ఈ సమస్య వస్తుంది.

MR. DEPUTY SPEAKER: That was made in a lighter vein. You leave it.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నేనేమీ మాట్లాడటం లేదు. నేను రోశయ్య గారికి విజ్ఞప్తి చేసేదేమిటంటే spirit is important. రాష్ట్ర ప్రయోజనాలను మీ పార్టీ ప్రయోజనాలకు తాకట్టుపట్టే పరిస్థితి వస్తే మాత్రం రాష్ట్ర ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మిమ్మల్ని విశ్వసించరు, నమ్మరు. నమ్మడమే కాదు, చాలా దారుణంగా ఉంటుంది. నేను మిమ్మల్ని అడిగేదేమిటంటే మీరు ఏదో కావాలని అవి ఇవి చూపించి దయచేసి సమస్యను dilute చేయవద్దండీ. సమస్యా చాలా తీవ్రమైనది. జీవన్మరణ సమస్య. రైతాంగం చాలా ఆందోళనలో ఉన్నారు. ఇప్పటికే అనుభవించారు. రెండు,మూడు సీజనులలో మనం నీళ్లు లేకుండా ఇబ్బంది పడ్డాం. మీరు, మేము అందరం కలిసి కేంద్రం పైన ఒత్తిడి తేవల్సిన అవసరం ఉంది. కేంద్రంలో మీ ప్రభుత్వం ఉంది కాబట్టి, మీ పైన ఎక్కువ బాధ్యత ఉంది. ఆ విధంగా మీరు చేయాలి తప్ప, ఏదో ఒక విధంగా విమర్శించి dilute చేయాలనుకోవడం మంచిది కాదు. రఘువీరా రెడ్డి గారు దయచేసి అలాంటి ఆలోచన ఇవ్వద్దు అని మరొకసారి కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అధ్యక్షా, నేను పెద్దలు ప్రతిపక్ష నాయకులు చేసిన సూచనను టోటల్‌గా ఏకీభవిస్తున్నాను. ఇది dilute కావద్దు. అందుకనే నేను కిషన్ రెడ్డి గారికి చెప్పాను. ఆ విధమైనటువంటి తమాషా, తమాషా మాటలు మాట్లాడి, ఇంకా ఇదో మాటలు మాట్లాడి ఆ విధంగా dilute చేయవద్దండీ కిషన్ రెడ్డి గారు అని అన్నాను. అతను మళ్లీ నేను ముఖ్యమంత్రి అయితే ఉట్టికి ఎక్కలేని అమ్మ స్వర్గానికి ఎక్కుతుందా? ఏమి కిషన్ రెడ్డి.

MR. DEPUTY SPEAKER: Leave it at that.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అధ్యక్షా, ఇంకొకటి నేను ప్రతిపక్షనాయకుణ్నికి రెక్వెస్ట్ చేసేదేమిటంటే we are serious on the subject. దీనిలో వెనుక్కుపోయ్యే సమస్యే లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారికి పదే పదే చెప్పాము. మొన్న క్యాబినేట్‌లో కూడా దీని గురించి దాదాపు గంటన్నర సేపు సీరియస్‌గా కూడా మాట్లాడటం జరిగింది. సంబంధిత మంత్రి గారు కూడా మాకందరకు వివరించి చెప్పడం జరిగింది. ఒక చుక్క నీరు కూడా ఈ రాష్ట్రానికి వచ్చేటటువంటి దాంట్లో రాజీపడే సమస్యే లేదు. అధికారములో ఉన్నామా, లేదా అనేది కాదనేటటువంటిది ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు చెవిప్పారు. నేను వారిని రెక్వెస్ట్ చేసేదేమటంటే ఎందుకంటే వాళ్లు మేము ఇక్కడ ఉన్నాము, అక్కడ ఉన్నాము మాకు ఏమి వద్దులే. రాష్ట్ర ప్రజలకు సంబంధించి అవి అన్ని అడ్డం రావు. నేను ఒకటి అడుగుతాను. మీరు అల్మట్టి జరిగేటప్పుడు ఆ రోజు తెలుగు దేశం కార్యకర్తలతో ఎం.ఆర్.ఓ., ఆఫీసుల ముదు ధర్నాలు చేయించారు.

మ. 1.50

అంతకు మించి మీరు చేసింది ఏముంది? ధర్నా చేయించారు. ఈ రోజు మేం డైల్యూట్ చేయడానికి తయారుగాలేము. మీ చేతగాని తనాన్ని ఆ రోజు ఆ విధంగా ప్రదర్శించారు. Today we are serious on this issue. మేం కాదు ఇష్యూను డైల్యూట్ చేస్తున్నది. ( ఈ దశలో తెలుగు దేశం సభ్యులు శ్రీ దయాకర రావు గారు స్పీకర్ పోడియంలోకి వచ్చి అంతరాయం కలిగించారు.) మీరు డైల్యూట్ చేస్తున్నారు. ఏం ఎందుకు లాగుతున్నారు. ఇష్యూలలో వెల్‌లోకి వచ్చి యిలా చేయడం ..... వాటీజ్ ది సీరియస్‌నెస్ ..... వారికి రాజకీయమైన లబ్ధి, పొలిటికల్ మైలేజ్ తీసుకోవాలని తప్ప మరొకటి కాదు. వాళ్లకు సీరియస్‌నెస్ లేదు అధ్యక్షా.

( తెలుగు దేశం పార్టీ సభ్యులు శ్రీ ఇ. దయాకర రావు స్పీకరు గారి పోడియంలోకి వచ్చి తమ అభ్యంతరాన్ని తెలుప సాగారు. )

MR.DEPUTY SPEAKER: See, the House should come to order, Dayakar Rao Garu, please go back to your seats. ( బి.జె.పి సభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి తమ సీటులో నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు. ) This kind of behaviour is not acceptable. Please go back to your seats Ranga Reddy Garu. కిషన్ రెడ్డి గారూ...... please sit down. I am naming you. కూర్చోండి మీరు. You have said one thing and he said two things. It cannot go on like that.

(Sri E.Dayakar Rao and Sri Ranga Reddy, resumed their seats.)

శ్రీ జూలకంటి రంగా రెడ్డి : అధ్యక్షా, నిన్న గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడిన తర్వాత మన గౌరవ ముఖ్యమంత్రి గారు ' మీకు ముఖ్యమంత్రి పదవి యిస్తాను, ఒక వారం రోజులపాటు మీరు యిక్కడ కూర్చుని పరిష్కారం చేయండని ' చెప్పి చంద్రబాబు నాయుడి గారితో అన్నారు. రాజ్యాంగపరంగా అలా ఏమైనా అధికారం వుంటే, 9 సంవత్సరాలు వారు ముఖ్యమంత్రిగా వున్నారు కాబట్టి వారికేమీ అవసరం లేదు యిప్పుడు. అటువంటి అవకాశం ఏదైనా వుంటే ఈ మధ్యలో కూర్చున్న పార్టీల వారికి యివ్వండి. ఆ వారం రోజులూ ఏదో చూస్తాం.

రెండవది , నేను చిన్న వాడిని అయినా, యిలా చెబుతున్నందుకు మీరు వేరే రకంగా భావించ వద్దు. మీకు గౌరవ ముఖ్యమంత్రిగా రాజశేఖర రెడ్డి గారి కంటే యింకా ఎక్కువ గొప్ప పేరు రావాలంటే, మంచి అవకాశం యిది. మీరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోండి. దీనికి డబ్బులు కూడా ఖర్చు కావు. ఆ బాధకూడా లేదు. కాబట్టి మీరు చొరవ తీసుకుని , ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటమే నా బాధ్యత, నా మొదటి కర్తవ్యం అని భావించాలి. ఈ రోజు కృష్ణా , గోదావరి నీరు కోటి ఎకరాల భూములకు అందుతున్నాయి. ఇప్పటి పరిస్థితే వుంటే ఈ కోటి ఎకరాల భూములూ ఎండిపోతాయి.

ఇంకొకటి జలయజ్ఞం పేరుతో కొత్త ప్రాజెక్టులు కట్టాలని అనుకుంటున్నారు. రూ. లక్ష కోట్లు ఖర్చు పెట్టాలని అనుకున్నారు. రూ. 50 వేల కోట్లు ఖర్చు పెట్టారు. అయితే, యిప్పుడు సాగులో వున్న ఈ కోటి ఎకరాల భూమి ఎండిపోయే పరిస్థితి వుంది. పోయిన సమావేశాలలోనే మీరు అవసరం అయితే, ప్రతిపక్షాలను తీసుకుని ఢిల్లీకి వెళ్లి ప్రై మినిస్టరు గారి వద్ద , సోనియా గాంధీ గారి దగ్గరైనా కూర్చునైనా సరే, వారి మీద ఒత్తిడి

తీసుకువచ్చి, ఈ అక్రమ ప్రాజెక్టుల నిర్మాణం జరుగకుండా ఆపే బాధ్యత నాది అన్నారు. అలా చేస్తామని మీరు ఒప్పుకున్నారు. తీర్మానాలు కూడా చేశాం. ఇప్పుడు ఆ తీర్మానాలన్నీ బుట్టదాఖలు అయిపోయాయి. మీరు ఆ రకమైనటువంటి ప్రయత్నం చేయలేదు. కనీసం యిప్పటికైనా చేయవలసిన అవసరం వుంది. బాబ్లీ అయిపోయింది. ఆల్మట్టి విషయానికి వస్తే కనీసం యింకొక నెల రోజుల టైం వుంది. కృష్ణా నదికి సంబంధించి కనీసం యింకొక నెల రోజుల టైం మనకు వుంది. సరైనటువంటి వాదన చేస్తే దానినైనా మనం కాపాడుకోవడానికి అవకాశం వుంది.

సార్, యిప్పుడు మంత్రి గారు యిచ్చినటువంటి స్టేట్మెంట్లోనే, ఆ నోట్లోనే బచావత్ యిచ్చిన ఒప్పందాలను, తీర్పును కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వం రెండూ కూడా విభేదించి, దానికి భిన్నంగా అక్రమంగా ప్రాజెక్టుల నిర్మాణం జరుపుతున్నాయని స్పష్టంగా వుంది. కొన్ని సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమం అన్నది జరుగుతున్నది.

గోదావరి మీద 13 ప్రాజెక్టులు, కృష్ణా మీద చిన్నవయితే ఏమి, పెద్దవయితే ఏమి సుమారుగా ఒక 50 ప్రాజెక్టుల నిర్మాణం అక్కడ జరుగుతున్నది. 1975 వ సంవత్సరంలో జస్టిస్ బచావత్ ట్రిబ్యునల్ ప్రకారంగా 3 రాష్ట్రాలకూ కృష్ణా జలాలకు సంబంధించి విభజన జరిగింది. గోదావరి జలాలకు సబంధించి 1975-80 మధ్య కాలంలో నదీ సంబంధ రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందాల ప్రకారంగా మనం నీళ్లను వాడుకుంటున్నాము. కేంద్ర ప్రభుత్వం సలహా మేరకు వారు నిర్ణయించిన మేరకు, వారి ఆధ్వర్యంలోనే యివన్నీ ఏర్పాటు కావడం జరిగింది. కాని దానిని డీవియేట్ అయి కర్ణాటక, మహారాష్ట్రల వారు తమ ఇష్టం వచ్చినట్లుగా అక్రమంగా ఆ ప్రాజెక్టులను నిర్మాణం చేసుకుంటున్నారు. వారు అలా చేసుకుంటూ పోతూ వుంటే మనం ఏంచేస్తున్నామండీ?

మంత్రి గారు ఏం చెబుతున్నారంటే, ' అక్రమ నిర్మాణాలను నిలిపి వేయాలని ప్రభుత్వం సాధ్యమైన అన్ని అవకాశాలనూ అన్వేషిస్తుంది' అంటే ఏంటండీ? అన్నీ సాధ్యమైన పనులన్నీ మీరు చేశారాండీ? అఖిల పక్షాలను తీసుకుని ఢిల్లీకి పోయి ప్రయత్నిస్తే మీరు వారిని కలవలేకపోయారు. మన రాష్ట్రం ప్రభుత్వం నుంచి సరైనటువంటి నిపుణులైన న్యాయవాదులను పెట్టి సరైన పద్ధతిలో వాదించలేకపోయారు. మీరు ఈ విషయంలో ఫెయిల్ అయ్యారు. మీ కాంగ్రెసు ప్రభుత్వం తరఫున గెలిచిన వాళ్లు 33 మంది ఎంపిలు వున్నారు. వాళ్లందరూ కలిసి అక్కడ గట్టిగా ఒత్తిడి చేయలేకపోయారు. చట్టపరమైన, న్యాయపరమైన ఒత్తిడి తీసుకు రావడంలోనూ మీరు ఫెయిలయ్యారు. రాజకీయమైన ఒత్తిడి తీసుకు రావడంలోనూ మీరు ఫెయిల్ అయ్యారు. ఇది వాస్తవం.

మనమేమో యిక్కడ జలయజ్ఞం అని అనుకుంటూ వుంటే, ఆ రాష్ట్రాల వారేమో అక్కడ ప్రాజెక్టుల యజ్ఞం అంటూ ప్రాజెక్టులు కట్టుకుంటూ పోతున్నారు. ఈ రకంగా మన రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరుగుతున్నది. ఈ విషయంలో రాష్ట్ర ప్రజలు మనను క్షమించరు. సమాజం ఈ విధానాన్ని ఒప్పుకోదు అనే విషయాన్ని మనం గుర్తించాల్సిన అవసరం ఎంంతైనా వుంది. ఇదే పరిస్థితి కొనసాగితే మనను ఓదార్చే వారు కూడా మిగలరు.

ఇప్పుడు ఆ కార్యక్రమం, ఈ కార్యక్రమం అంటూ పెట్టుకుని తిరుగుతున్నారు కాని, అటువంటి కార్యక్రమాలూ, మన షోకులూ పోతాయి, మన కార్యక్రమాలూ, మన సంపద అంతా పోతుంది. అందరం పోయేటువంటి పరిస్థితి ఈ రోజు వుంది.

సార్, ప్రధానంగా మనకు యిప్పటికే చాలా నష్టం జరిగింది. కాబట్టి, మనం దీనికి ప్రాధాన్యతను యిచ్చి తీరాలి. ఈ రోజు మన రాష్ట్రంలో కట్టేటువంటి ప్రాజెక్టులకు నీళ్లు రావాలన్నా, వున్న ప్రాజెక్టులకు నీళ్లు అందాలన్నా, త్రాగు నీరు, సాగునీరు రావాలన్నా పూర్తిగా మనం ఈ రెండు నదుల మీదనే ఆధారపడి వున్నాం సార్. మన రాష్ట్ర భవిష్యత్తు మొత్తం ఈ రెండు నదుల మీదనే ఆధారపడి వుంది .

మన రాష్ట్రం అంటే ఈ దేశంలో, ప్రపంచంలో ఒక గుర్తింపు వుంది. అలాంటి గుర్తింపు దీనివల్ల యిక లేకుండా పోతుంది. ఇక ఇక్కడి ప్రజలు ఆకలి చావులకు , ఆత్మహత్యలకు గురి కావలసి వస్తుంది. రాష్ట్ర ప్రజలు వలసలకు పోవలసివచ్చే ప్రమాదం కూడా మనకు వస్తుంది. అందువల్ల, మీరెంత, మేమెంత అని, మీరేం చేశారు, వారేం చేశారని కాకుండా , వాటన్నింటినీ పక్కకు పెట్టండి. మనందరి , మన రాష్ట్ర ప్రజల యొక్క ప్రయోజనం యిది. దీనిని మనం ప్రధానంగా గుర్తించవలసిన అవసరం చాలా వుంది. దీనికి కావలసిన కార్యక్రమాన్ని యిప్పటికైనా గుర్తించాలి. అందుకోసం గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రధానంగా చొరవ తీసుకుని, మొదటి ప్రాధాన్యతను యివ్వాలి. అందరినీ కలుపుకొని కేంద్రం మీద ఈ నాడు ఒక బలమైన ఒత్తిడి తీసుకు వచ్చి ఈ అక్రమ కట్టడాలను ఆపవలసిన అవసరం ఎంతైనా వుంది.

అలాగే, మనకు న్యాయంగా రావలసినటువంటి నీటిని రాబట్టే విధంగా ప్రయత్నం కూడా చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. వారం రోజులు అక్క.డ కేంద్రంలో కూర్చోండి. రాష్ట్రం ఎక్కడికీ పోదు. మేం అందరం కలసి ఈ రాష్ట్రాన్ని కాపాడుకుంటాం. వారం రోజులు మీరు అక్కడనే టవల్ వేసుకుని కూర్చోండి. కావాలంటే మేం అందరం మీ వెంట కూడా వస్తాం.

ఢిల్లీ నాయకత్వం వద్దకు పోయి చెప్పుకోవడానికి మీకు భయం ఏమైనా వుంటే , మమ్మల్నందరినీ తీసుకెళ్లండి. మేం భయపడకుండా చెబుతాం. మా ముఖ్యమంత్రి గారు పాపం చాలా బాధపడుతున్నారు. ఇది చాలా ముఖ్యమైన సమస్య, రాష్ట్ర ప్రజల సమస్య అని మీ నాయకులు అక్కడ చెప్పడానికి భయపడితే, మేమందరం వచ్చి గట్టిగా ప్రధాన మంత్రి గారికి, సోనియమ్మ గారికి , అందరికీ చెప్పడానికి సిద్ధంగా వున్నాం. ఆరకమైన ప్రయత్నం మీరు చేయాలి. దీనికి నాయకత్వం, సారథ్యం మీరు వహించాలి. అప్పుడు మాత్రమే ప్రజలు మిమ్ములను, మమ్ములను క్షమిస్తారు తప్ప మరొకటి కాదన్న విషయాన్ని ప్రధానంగా మనం మన దృ ష్టిలో వుంచుకోవాలి.

నిజానికి బచావత్ ట్రిబ్యునల్ యిచ్చిన తీర్పులోనే మనకు అన్యాయం జరిగింది సార్. ఆ అన్యాయం ఏమిటంటే,అక్కడ ఆ రాష్ట్రాల ప్రాజెక్టులన్నీ నిండిన తర్వాతనే , అవి నిండి పొంగి పొరలితేనే మనకు నీరు రావాలి. ఈ విధంగా ఆ నాడే మనకు అన్యాయం జరిగింది. ఇప్పుడు అలా కాకుండా , ఎంత వర్షం అయితే వస్తుందో, ఎంత వరదయితే వస్తుందో దానిని దామాషా పద్ధతిలో మనకు రావలసిన నీటిని కిందికి పంపించవలసిన అవసరం ఎంతైనా వుంది. కాని ప్రస్తుతం అలా జరగడం లేదు. వాళ్ల డ్యామ్స్ అన్నీ నిండిన తర్వాత, అవి పొంగి పొరలేప్పుడు మాత్రమే మనకు నీరు వస్తున్నాయి. తక్కువ వర్షాలు వచ్చినప్పుడు ,

వరదలు తక్కువగా వచ్చినప్పుడు మనకు ఒక్క చుక్క నీరు కూడా మనకు వదలబడటంలేదు. మనకు నీరు రావడం లేదు. ఆ విధంగా మనకు అన్యాయం జరిగింది. కాబట్టి ఆ రకంగా మనం ఆ అన్యాయాన్ని కూడా సరిచేసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

అధ్యక్షా, ఇక్కడ మన ప్రాజెక్టులకు సంబంధించి , బయట రాష్ట్రాలలో ఏమి జరుగుతోంది అనే విషయాలను గురించి ఎప్పటికప్పుడు ఈ నీటి నిపుణులు , వారి ఇంటెలిజెన్సు వారు ఏం చేస్తున్నారు?

మ.2.00

వారి ఇష్టం వచ్చినట్లు ప్రాజెక్టులు కడుతుంటే నిద్ర పోతున్నారా? మన ఇంటెలిజన్స్ వారేమి చేస్తున్నారు. ఎప్పటికప్పుడు సమాచారం ఎందుకు ఇవ్వడం లేదు. ఇటువంటి తీవ్రమైన లోపాలు ఉన్నాయి. మన ప్రాజెక్టులను కాపాడుకోడానికి, మన రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోడానికి మనం సీరియస్‌గా ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది. ఈ రోజు ప్రభుత్వ బాధ్యత తక్కువ అంటున్నారు. ఈ రోజు మనం ఎక్కడ ఉన్నాము. మనం పాకిస్థాన్, చైనాలతోనా పంచాయితీ పెట్టుకొనేది? ఇది దేశాల మధ్య పంచాయితీ కాదు కదా. ఇది అంతర్ రాష్ట్రాల పంచాయితీ. భారతదేశ రాజ్యాంగ పరిధిలో, కేంద్ర ప్రభుత్వ పరిధిలో పరిష్కరించుకోవాల్సిన సమస్యలు ఇవి. కేంద్రంలో, రాష్ట్రంలో, మహారాష్ట్రలో కూడా కాంగ్రేస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది. 'బచావత్' ట్రిబ్యూనల్ గానీ, అంతరాష్ట్ర నీటి ఒప్పందాలు కానీ, ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోనే జరుగుతున్నాయి. రాజ్యాంగ పరిధిలో మనం పరిష్కరించుకోడానికి ఇంత కాలం ఎందుకు పడుతోంది?

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : ముగించండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : సుప్రీం కోర్టు వరకు వెళ్లాల్సిన అవసరం కూడా లేదు. రాజకీయపరమైన వత్తిడి బలంగా తీసుకువచ్చినట్లైతే కోర్టు వరకు కూడా వెళ్లాల్సిన అవసరం కూడా రాదు. వారు మనకు రావాల్సిన నీటిని రాకుండా ఆపుతున్నారు. మాకు అన్యాయం జరుగుతోంది. గతంలో చేసుకొన్న ఒప్పందాలను ఉల్లంఘించి మహారాష్ట్రా, కర్ణాటక ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. మీరు జోక్యం చేసుకొని వాటికి వెంటనే అడ్డుకట్ట వేస్తారా, లేదా, అని మనం అక్కడికి వెళ్లి కూర్చొంటే, సమస్య 24 గంటల్లో పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుంది. ఆ రకమైన వత్తిడి తీసుకురావడంలో మనం ఫెయిల్ అయ్యాము. సరైన వాదనను ట్రిబ్యూనల్ ముందు మనం వినిపించడంలో ఫెయిల్ అయ్యాము. దాని ఫలితంగానే ఈరోజు మనకు ఈ నష్టం జగింది, జరుగుతోంది. దయచేసి మీకు నమస్కారం పెడతాను. మీరు పెద్దమనస్సుతో వారు చెప్పేది ఏమిటి, వీరు చెప్పేది ఏమిటి అని అనుకోకండి. పెద్దాయన, పెద్ద మనస్సుతో మన రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. మన రాష్ట్ర భవిష్యత్ అంతా ఈ నదులపైనే ఆధారపడి ఉంది. మీరు ఏ మాత్రం సమయాన్ని వృధా చేయకుండా, చొరవ తీసుకొని అన్ని పార్టీలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై బలమైన వత్తిడి తీసుకు వచ్చి, అక్రమంగా కడుతున్నటువంటి ప్రాజెక్టులను ఆపితే 'రాజశేఖరరెడ్డి'గారి కంటే కూడా మీకు ఎక్కువ పేరు వస్తుంది. ఆ పేరు తెచ్చుకోండి.. రాష్ట్ర ప్రజలందరూ సంతోషిస్తారు. మేమంతా కూడా అభినందిస్తాం. ఆ రకంగా మీరు వ్యవహరించాలని, ఈ సమస్యకు పరిష్కారం తెస్తారని కోరుకొంటున్నాను.

డా. కె. రోశయ్య : అధ్యక్షా, మంచి సలహాలు చెప్పారు. వారు కన్‌స్ట్రక్టీవ్‌గా చెప్పిన సూచనలను నేను మనస్సులో పెట్టుకొని వ్యవహరిస్తాను. ఒక మాటను కరెక్ట్ చేయదలచుకొన్నాను. నేను సోనియా గాంధీ గారి దగ్గరకు తీసుకువెళతానని ఎప్పుడైనా చెప్పానా? ప్రధాన మంత్రి గారి దగ్గరకు తీసుకు వెళ్లడానికి ప్రయత్నం చేద్దాం అన్నాను.

శ్రీ జాలకంటి రంగారెడ్డి : ఆమె ప్రక్కనే ఉంటారు కాబట్టి తీసుకువెళతారని అనుకొన్నాం. (మైక్ లేకుండా)

డా. కె. రోశయ్య : మీరనుకొంటే ఎట్లాగండి? మీ లాంటి బాధ్యత కల్గిన వారు నా పేరు పెట్టి, ముఖ్యమంత్రిగారు, సోనియా గాంధీ గారి దగ్గరకు తీసుకువెళతారని ఆన్ రికార్డ్ చెప్పడం న్యాయమేనా? అది కరెక్ట్ కాదు. కరెక్ట్‌చేసుకోండి. నేనెప్పుడూ ఆ మాట చెప్పలేదు. ప్రధాన మంత్రి దగ్గరకు వెళ్లి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడతానని, మీ అందరి సహకారం తీసుకొని ఇన్ వన్ టోన్ గట్టిగా అడుగుదాం. దానికి అభ్యంతరం ఏమీ లేదు. ఆ మాటకు కట్టుబడి ఉన్నాను. శాసనసభ సమావేశాలు ముగియగానే ప్రధానమంత్రి గారి అప్పాయింట్‌మెంట్ తీసుకొని వెళ్లి కలిసి మాట్లాడదాం. కావాల్సినటువంటి ప్రయత్నం చేయడంలో ప్రభుత్వం ఎప్పుడూ వెనకడుగు వేయదు.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, నేను వేరే ఉద్దేశ్యంతో అనలేదు. సోనియాగాంధీ గారు యు.పి.ఏ. ఛైర్‌పర్సన్. దేశ రాజకీయాల్లో ప్రధానమైన పాత్ర నిర్వహిస్తున్నారు. వారు అక్కడే ఉంటారు కాబట్టి వారితో కూడా చెపితే ఉపయోగం ఉంటుందని చెప్పాము. వేరే ఉద్ధేశ్యంతో చెప్పలేదు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: నిన్న కూడా ముఖ్యమంత్రి గారు ఒక మాట అన్నారు. ఏదో ఒక వారం మీరు ముఖ్యమంత్రిగా ఉండండి, నా ప్రక్కన కూర్చోండి., మీరు సలహాలు ఇవ్వండి. నేను నిర్ణయం చేస్తానన్న విధంగా సమస్య పరిష్కారం చేయమని నిన్న మీరు మాట్లాడారు.. సమస్యను ప్రాపర్‌గా అర్థం చేసుకొని, రైట్ పర్‌స్పెక్టీవ్‌లో నిన్నకూడా మీరు చెప్పలేకపోయారు. ఈ రోజు సోనియా గాంధీ మీకు పదవి ఇచ్చింది. అవునా, కాదా? సోనియాగాంధీ గారే మీకు పదవి ఇచ్చారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : చంద్రబాబునాయుడు గారు..

(అంతరాయం)

డా. కె. రోశయ్య : చంద్రబాబుగారూ, నీలాగా వ్యవహరించే సామర్థ్యం నాకు లేదు. నాకున్న సామర్థ్యం నాకు ఉంది. మీకున్న సామర్థ్యం మీకు ఉంది. సోనియా గాంధీ గారు పదవిచ్చారని నేను మీకు చెప్పానా? చెప్పండి. మీకు చెప్పానా? మీరు సబ్జక్టుని వదిలిపెట్టి, నిన్న జరిగినటువంటి మాట... 'మీరు నాకు ముఖ్యమంత్రిని ఇస్తామన్నారు. నేనేమి చెప్పానో ఒకసారి రికార్డు చూడండి. మీ వారెవరో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి గారు తలచుకొంటే, ఒకనిమిషంలోనో, పది నిమిషాల్లోనో అయిపోతుందంటే... 'చంద్రబాబునాయుడు గారు, పది నిమిషాలు, ఒక రోజులో కాదు, ఇది ఒక వారం రోజుల్లో ఇచ్చేద్దురు, నేను మీ ప్రక్కన కూర్చొంటాను. మీరు ఎట్లా చెపితే అట్లా చేస్తాను రండి' అని అన్నాను. అది అయిపోయింది. మరలా

ఈ రోజు దాన్ని మొదలు పెడితే ఈ సమస్య పరిష్కారానికా ఇది? మీరు ఇందాకటి నుండి చెపుతోంది ఏమౌతుంది? ఆలోచన ఏమౌతుంది. సమిష్టి ప్రయత్నం ఏమౌతుంది? ఆ రకంగా ఆలోచన చేయండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : ఓ.కే.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : చంద్రబాబునాయుడు గారు మీరు మధ్య మధ్యలో ఈ విధంగా ఇంట్రవీన్ అయితే ఎట్లా. The Leader of the Opposition is intervening so many times. How can we run the business? ఎట్లా అండీ.. మీరొకటి అన్నాక ముఖ్యమంత్రి గారు మళ్లీ సమాధానం చెప్పాలి. ఎట్లా? Again if I do not give the opportunity you say, this is how you are treating the Leader of the Opposition. But if the Leader of the Opposition intervenes so many times in the course of the day, how can we run the business?

శ్రీ నారా చంద్రబాబునాయుడు : ముఖ్యమంత్రిగారు, నేను కూడా దాదాపు 9 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేశాను. సోనియా గాంధీ గారు మిమ్మల్ని పెట్టారు. కాదని మీరంటున్నారు. కాదో, అవునో మీరే తేల్చుకోవాలి. 'మీరేదో నాకు పదవి ఇస్తే వారం లోపల నేనేదో దాని కోసం ఆశపడి దాని కోసం రావడం లేదు'. ప్రజలు ఎన్నుకొన్నప్పుడు రైట్‌ఫుల్‌గా వస్తాం. సోనియా గాంధీ గారు నామినేట్ చేస్తే మీరు వచ్చారు తప్ప... మేము ప్రజలు ఎప్పుడు కావాలంటే అప్పుడు పదవి వస్తుంది. దాని గురించి బాధపడింది కాదు. అది వదిలి పెట్టండి.

MR.DEPUTY SPEAKER: We will leave it at that. You are going on making allegations like this.

(INTERRUPTIONS)

శ్రీ నారా చంద్రబాబునాయుడు : వినండి. ఆ ఇష్యూ కాదు నేను మాట్లాడేది. ఈ రోజు యు.పి.ఏ. ఛైర్ పర్సన్‌గా సోనియా గాంధీ గారు ఉన్నారు. సబ్జక్ట్ చెప్పనీయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సబ్జక్ట్‌పై రాకుండా మీరు అట్లా అంటే ఎట్లా? Please sit down Chandrababu Naidu Garu. It is not correct. Please sit down. We will continue this tomorrow.

(INTERRUPTIONS CONTINUED)

## ప్రకటన

## 8.7.2010న జీరో అవర్‌లో సభాపతిపై శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు చేసిన వ్యాఖ్యలను రికార్డునుండి తొలగించడం గురించి

Yesterday, during zero hour, Sri Gali Muddukrishnama Naidu has raised an issue and made some observations against the office of the Hon'ble Speaker. This is definitely against the established conventions and practices. The issues relating to the office of the Hon'ble Speaker cannot be raised in the House and they are discussed in the chambers of the Hon'ble Speaker. Such of those words and expressions which are found objectionable are therefore expunged from the records of this House.

The House is adjourned to meet again at 9.00 a.m. on Monday.

(Then the House adjourned at 2.08 p.m. to meet again at 9.00 a.m. on Monday, the 12th July, 2010.)